RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 55 | ఎడిటర్ : బి. వెంకటేశం | బుధవారం, జూన్, 11, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-



## లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ ఎన్నిక ప్రక్రియను వెంటనే చేపట్టండి..

### – ప్రధానికి ఖర్గే లేఖ

**న్యూఢిల్లీ,జూన్, 10:** లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ ఎన్నిక ప్రక్రియను వెంటనే చేపట్టాలంటూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మంగళవారం ప్రధాని మోడీకి లేఖ రాశారు. ఆ పదవిని ఖాళీగా ఉంచడం రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘించడమేనని, ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో సరికాదని అన్నారు." ప్రధాని గారూ.. లోక్‌సభలో ఖాళీగా ఉన్న డిప్యూటీ స్పీకర్ పదవితో పాటు అత్యంత ఆందోళనకరమైన అంశాన్ని మీ దృష్టికి తీసుకువచ్చేందుకు ఈ లేఖ రాస్తున్నాను. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 93 ప్రకారం స్పీకర్ మరియు డిప్యూటీ స్పీకర్ ఇద్దరినీ ఎన్నుకోవడం తప్పనిసరి. రాజ్యాంగం ప్రకారం.. స్పీకర్ తర్వాత డిప్యూటీ స్పీకర్ లోక్‌సభకు రెండవ అత్యున్నత ప్రిసైడింగ్ అధికారి" అని ఖర్గే పేర్కొన్నారు. సాంప్రదాయం ప్రకారం.. డిప్యూటీ స్పీకర్ కొత్తగా ఏర్పడిన లోక్‌సభ రె ండవ లేదా మూడవ స మావేశంలో ఎన్నుకోబడతారనిపేర్కొన్నారు. ఈ ఎన్నికల విధానం స్పీకర్ విధానాన్ని ప్రతిబింబిస్తుంది. ఏకైక వ్యత్యాసమేమి టంటే.. లోక్‌సభలో విధాన నియమావళి మరియు ప్రవర్తనా నిబంధనలలో నియమం 8(1) ప్రకారం ..డిప్యూటీ స్పీకర్ ఎన్నిక తేదీని స్పీకర్ నిర్ణయిస్తారు. మొదటి లోక్‌సభ నుండి 16వ లోక్‌సభ వరకు ప్రతి సభలో డిప్యూటీ స్పీకర్ ఉన్నారని లేఖ లో గుర్తుచేశారు.

# ఢిల్లీలోనే సీఎం రేవంత్

## ఉత్తమ్‌కు కాంగ్రెస్ అధిష్టానం పిలుపు..!




**హైదరాబాద్, జూన్,10,తెలంగాణ పత్రిక:** తెలంగాణలో కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు అంశం ఉత్కంఠ రేపుతోంది. మొన్నముగ్గురు మంత్రులు ప్రమాణ స్వీకారం చేయగా వారికి శాఖల కేటాయింపు అంశంలో ఎలాంటి క్లారిటీ రాలేదు. ఇదే విషయంలో అధిష్టానం పెద్దలతో చర్చలు జరిపేందుకు రెండు రోజులుగా ఢిల్లీలోనే సీఎం రేవంత్ రెడ్డి మకాం వేశారు. ఈ నేపథ్యంలో అనూహ్యంగా సీనియర్ మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డికి ఢిల్లీ నుంచి పిలుపు రావడం హాట్ టాపిక్ గా మారింది. దీంతో ఆయన హుటాహుటీన ఢిల్లీకి పయనం అయ్యారు. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు, టీపీసీసీ కార్యవర్గ కూర్పు వంటి అంశాల నేపథ్యంలో ఉత్తమ్ కుమార్ కు ఏఐసీసీ పెద్దల నుంచి పిలుపు రావడం రాష్ట్ర కాంగ్రెస్ లో ఆసక్తిని రేపుతోంది.

సీఎం ఢిల్లీలో ఉండగానే పీసీసీ కార్యవర్గాన్ని అధిష్టానం ప్రకటించింది. అయితే ఉన్నపలంగా ఉత్తమ్ కుమార్ రెడ్డికి పార్టీ పెద్దల నుంచి పిలుపు రావడం వెనుక కొత్త మంత్రులకు శాఖలను కేటాయింపు అంశంపైనే చర్చిస్తారా లేక ప్రస్తుత మంత్రుల శాఖల్లో మార్పులపై చర్చించేందుకు పిలిచారా అనేది తెలియాల్సి ఉంది. ఇవేవి కాకుండా పార్టీ పరంగా ఏదైనా కీలక మార్పు ఉండబోతున్నదా అనేది సస్పెన్స్ గా మారింది. మొత్తంగా తెలంగాణ కాంగ్రెస్ లో తాజా పరిణామాలు ఉత్కంఠ రేపుతున్నాయి. ఇటీవల తెలంగాణలో జరిగిన మంత్రివర్గ విస్తరణ నేపథ్యంలో, కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు, కొందరు మంత్రుల శాఖలలో మార్పులపై చర్చ జరిగింది. సీనియర్ మంత్రులు వివిధ శాఖలను నిర్వహిస్తున్న నేపథ్యంలో, కొన్ని శాఖలను ఇతరులకు బదిలీ చేసే అంశంపై కూడా సంప్రదింపులు జరిగాయి.
నిన్న టీపీసీసీ కార్యవర్గ నియామకాలు చేపట్టగా.. పదవులు దక్కని వారికి న్యాయం చేసేందుకు వివిధ రాష్ట్ర రంగ సంస్థలకు చైర్మన్ పదవులను కట్టబెట్టే దిశగా చర్చలు జరిగాయి.
తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ, బీసీ కుల గణనకు సంబంధించి జనంలో ప్రాచుర్యం కల్పించేందుకు రాష్ట్రంలో భారీ బహిరంగ సభలు ఏర్పాటు చేసి, ఈ సభలకు రాహుల్ గాంధీ, ఖర్గే వంటి సీనియర్ నాయకులను ఆహ్వానించే ప్రతిపాదనలు జరిగాయని సమాచారం.మెదక్‌లో ఎస్సీ వర్గీకరణ సభ, సూర్యాపేటలో బీసీ కుల గణన సభలను నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది.




## కేంద్ర ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం..!!

**న్యూఢిల్లీ, జూన్,10, తెలంగాణ పత్రిక స్టేట్ బ్యూరో**

దేశంలో ప్రతిపక్షాల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం తీసుకుంది. దేశంలోని పలు రాష్ట్రాల్లో రిగ్గింగ్ జరిగిందంటూ లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు,కాంగ్రెస్ ప్రధాన నేత రాహుల్ గాంధీ ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘంమీద తీవ్ర ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే.రాహుల్ గాంధీతో పాటు ఇండియా కుటవిలోని అన్ని పార్టీలు ఈసీమీద ఈ ఆరోపణలు చేస్తున్నాయి.అయితే తొలుత ఈ ఆరోపణలను ఖండించిన ఎన్నికల సంఘం ప్రస్తుతం ఓ సంచలన నిర్ణయం తీసుకుంది.మహారాష్ట్ర సహా పలు రాష్ట్రాల్లో జరిగిన పోలింగ్ లోని ఓటరు రోలింగ్‌నెంబర్లను విడుదల చేయనున్నట్టు ప్రకటించింది.కాగా ఈ నిర్ణయాన్ని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్వాగతించారు.

## కర్ణాటక కాంగ్రెస్‌లో భారీ మార్పులు..?



బెంగళూరు,జూన్, 10: కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ కర్ణాటక కాంగ్రెస్ నేతలపై తీవ్ర అసంతృప్తిగా ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. దీంతో కర్ణాటక లో ముఖ్యమైన నేతల బాధ్యతలు, పార్టీ కేడర్‌లో భారీ మార్పులు ఖాయమనే ప్రచారం జరుగుతోంది. పార్టీ వర్గాల సమాచారం మేరకు డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, హెూంమంత్రి జి. పరమేశ్వరన్ కీలక బాధ్యతలు కోల్పోయే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రాహుల్ గాంధీ సూచన మేరకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రణదీప్ సుర్జేవాలా, కేసీ వేణుగోపాల్ తదితర అగ్రనేతలు కేబినెట్ మార్పులపై త్వరలోనే కీలక సమావేశం నిర్వహించనున్నట్లు సమాచారం.



## కార్గో షిప్‌లో కొనసాగుతున్న పేలుళ్లు, మంటలు

**న్యూఢిల్లీ,జూన్,10:** కేరళ తీరంలో కార్గో షిప్ లో రెండో రోజు కూడా మంటలు, పేలుళ్లు కొనసాగుతూనే ఉన్నాయి. సింగపూర్ నుంచి వచ్చిన కంటైనర్ నౌక లో మంటలు ఊహించని విధంగా మంటలు చెలరేగాయి. అయితే ఈ సమాచారం అందుకున్న రెస్క్యూ సిబ్బంది మంటలను అదుపు చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. అయినప్పటికి కంటైనర్లలో ఉన్న వివిధ కెమికల్ పదార్థాల కారణంగా పేలుళ్లు కొనసాగుతున్నాయి. దీంతో నాలుగు రెస్క్యూ బోట్లు మంటలను అదుపు చేసే ప్రయత్నం చేసినప్పటికీ.. మంటలు అదుపులోకి రావడం లేదు. కాగా మిడ్-షిప్ ప్రాంతం-వసతి బ్లాక్‌కు ముందున్న కంటైనర్ బే నుంచి మంటలు చెలరేగుతున్నట్లు భారత కోస్ట్ గార్డ్ అధికారులు మంగళవారం తెలిపారు. కాగా ఈ ఘటనపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

## భారతదేశ జనాభా 146 కోట్లు..

**న్యూఢిల్లీ,జూన్, 10:** 2025 నాటికి భారతదేశ జనాభా 1.46 బిలియ న్లకు (146 కోట్లు)కు చేరుకుందని ఐక్యరాజ్యసమితి (యూఎన్) జనాభా నివేదిక పేర్కొంది. అయితే, దేశంలో సంతానోత్పత్తి రేటు రీప్లేస్‌మెంట్ రేటు కన్నా తగ్గుతోందని వెల్లడించింది. యొక్క 2025 స్టేట్ ఆఫ్ వరల్డ్ పాపులేషన్నివేదిక, ది రియల్ ఫెర్టిలిటీ క్రైసిస్, సంతానోత్పత్తి తగ్గడం వల్ల కలిగే భయాందోళనల నుంచి పునరుత్పత్తి లక్ష్యాలను పరిష్కరించడం వైపు మారాలని పిలుపునిచ్చింది. లక్షలాది మంది ప్రజలు తమ నిజమైన సంతానోత్పత్తి లక్ష్యాలను సాధించలేక పోతున్నారని నివేదిక పేర్కొంది.తక్కువ జనాభా లేదా అధిక జనాభా నిజమైన సంక్షోభం కాదని, సంతానోత్పత్తి తగ్గడమే నిజమైన సంక్షోభ మని యూఎన్ రిపోర్టు చెప్పింది. జనాభా కూర్పు, సంతానోత్పత్తి, ఆయుర్దాయం వంటి కీలక మార్పుల ను కూడా నివేదిక వెల్లడించింది. ఇది ప్రధాన జనాభా మార్పును సూచిస్తోంది.

## హైకోర్టులో హరీశ్‌రావుకు ఊరట..

# ఎన్నికల పిటిషన్ కొట్టివేత

**హైదరాబాద్,జూన్,10,తెలంగాణ పత్రిక:** తెలంగాణ హైకోర్టులో మాజీమంత్రి హరీశ్ రావుకు ఊరట లభిచంఇంది. ఆయనపై వేసిన ఎన్నికల పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. ఎన్నికల అఫిడవిట్ లో హరీశ్‌రావు సరైన వివరాలు ఇవ్వలేదని గతంలో చక్రధర్ గౌడ్ వేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. తెలంగాణ హైకోర్టులో మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఊరట లభిచంఇం ది. ఆయనపై వేసిన ఎన్నికల పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. ఎన్నికల అఫిడవిట్‌లో హరీశ్‌రావు సరైన వివరాలు ఇవ్వలేదని గతంలో చక్రధర్ గౌడ్ వేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేటలో బీఆర్ఎస్ నుంచి హరీశ్‌రావు, కాంగ్రెస్ నుంచి హరికృష్ణ, బీఎస్పీ నుంచి చక్రధర్ గౌడ్ పోటీ చేశారు. అయితే ఈ ఎన్నికల్లో గెలిచిన హరీశ్‌రావు అఫిడవిట్‌లో పూర్తి సమాచారం వెల్లడించకుండా రహస్యంగా ఉంచారని చక్రధర్ గౌడ్ పిటిషన్ దాఖలు చేశారు.



## మూడు నెలల్లో ఢిల్లీని నాశనం చేశారు..

### - బీజేపీపై అర్వింద్ కేజ్రీవాల్ విమర్శలు



**న్యూఢిల్లీ,జూన్, 10:** బీజేపీ సర్కారు అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ఢిల్లీని నాశనం చేసిందని ఆమ్ఆద్మీ పార్టీ కన్వీనర్, ఢిల్లీ మాజీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్ విమర్శించారు. బీజేపీ సర్కారు అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ఢిల్లీని నాశనం చేసిందని ఆమ్ఆద్మీ పార్టీ కన్వీనర్, ఢిలీమాజీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్ విమర్శించారు. ఈ మేరకు ఆయన తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు.

## బస్ భవన్ వద్ద..

# కవిత ధర్నా - అరెస్ట్



**హైదరాబాద్,జూన్,10,తెలంగాణ పత్రిక:** పెంచిన బస్ పాస్ చార్జీలను తగ్గించాలని బస్ భవన్ వద్ద ఆందోళన చేస్తున్న ఎమ్మెల్సీ కవితను పోలీసులు అరెస్ట్ చేశారు. బసపాస్ ఛార్జీలను తగ్గించాలని బస్ భవన్ గేటు ముందు రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేసిన కవితతో పాటు జాగృతి కార్యకర్తలను పోలీసులు వాహనాల్లో తరలించారు. ఎమ్మెల్సీ కవితను కంచన్ బాగ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ప్రస్తుతం బస్ భవన్ వద్ద పోలీసు బలగాలు భారీగా మోహరించాయి. బస్ పాస్ ఛార్జీలను పెంచినట్లు ఆర్టీసీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. విద్యార్థుల బస్ పాస్‌ఛార్జీలను గత మూడేళ్లుగా పెంచలేదని, పెరిగిన ఖర్చుల కారణంగా ఇప్పుడు అన్ని రకాల పాస్‌ల ఛార్జీలను పెంచుతున్నట్లు పేర్కొంది.

## ఉగ్రవాదం ప్రపంచ సమస్యే...

# ద్వైపాక్షికం కాదు..: జైశంకర్



**న్యూఢిల్లీ,జూన్, 10:** ఉగ్రవాదాన్ని ప్రపంచ సమస్యగా పరిగణించాలని, కేవలం రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక అంశంగా చూడకూడదని భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేశారు. ఐరోపా దేశాల పర్యటనలో భాగంగా బెల్జియం, లక్సంబర్గ్‌లలో భారత సంతతి ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. చారిత్రకంగా చూస్తే, ప్రపంచవ్యాప్తంగా జరిగిన అనేక ఉగ్రవాద దాడుల మూలాలు పాకిస్థాన్‌తో ముడిపడి ఉన్నాయని ఆయన ఆరోపించారు. బెల్జియంలో జరిగిన కార్యక్రమంలో ఆ దేశ విదేశాంగ మంత్రి మాక్సిమ్ ప్రెవోట్ కూడా జైశంకర్‌తో పాటు పాల్గొన్నారు. ఈ సందర్భంగా, భారతదేశ పురోగతి, దేశ సంపదను కాపాడేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను జైశంకర్ వివరించారు. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం జరిగిన పరిణామాలపై మాట్లాడుతూ, "ఉగ్రవాదం అనేది ఫలానా దేశానిది, మీది కాదు, నాది కాదు అని అనుకోవద్దు. ఇది ఒక ప్రపంచ సమస్య" అని ఆయన అన్నారు.




## ఆస్ట్రియా స్కూల్లో కాల్పులు...

## 10 మంది మృతి

గ్రాజ్ :ఆస్ట్రియాలోని రెండో అతిపెద్ద నగరమైన గ్రాజ్‌లో మంగళవారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఇక్కడి బోర్గ్ డ్రెయిర్‌షుట్జెన్‌గాస్సే పాఠశాల లో ఓ విద్యార్థి జరిపిన కాల్పుల్లో పలువురు మరణించగా, మరికొం దరు గాయపడ్డారు. అనంతరం నిందితుడైన విద్యార్థి పాఠశాల టాయిలెట్‌లో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది.

# ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెర వేరుస్తుంది

## ఇందిరమ్మ కమిటీ సభ్యులు



నార్సింగి జూన్ 10 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో సొంతింటి కల సాకారం తో పేదల ఆత్మగౌరవం పెంపు లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలు పంచాయతీ కార్యాలయంలో స్థానిక ఎంపీడీవో ఆనంద్,ఈఓ నాగభూషణం,ఇందిరమ్మ కమిటీ సభ్యుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సహకారంతో పట్టణ కేంద్రం లో 95 మంది లబ్ధిదారులకు ఇల్లు మంజూరు అయ్యాయని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని,అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యతా క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను లబ్దిదారులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. లబ్ధిదారులకు విడతల వారీగా రూ 5 లక్షలు చెల్లిస్తారని,ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నెర వేరుస్తుందని అన్నారు. ఇల్లు మంజూరు కానీ వారు అధైర్య పడవద్దనిమలి జాబితాలో మంజూరు అవుతాయని, దశల వారీగా ప్రతి అర్హునికి ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఇల్లు మంజూరైన సందర్భంగా లబ్ధి దారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.సి.సి. సేవా దళ్ రాష్ట్ర కార్యదర్శి ఈరప్ప యాదగిరి యాదవ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు అంచనూరి రాజేష్, కాంగ్రెస్ నాయకులు జహీర్, నర్సింలు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా కట్ల రంగారావు



తెలంగాణ పత్రిక:ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ /వైరా జూన్ 10: టిపిసిసి ప్రధాన కార్యదర్శి గా వైరా పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు కట్ల రంగారావు నియమితులయ్యారు కాంగ్రెస్ అధిష్టానం టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల వైరాలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు ఘనంగా సంబరాలు నిర్వహించారు అలాగే సన్మానించి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు అనంతరం వైరా లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు టపాసులు పేల్చారు అలాగే కట్ల రంగారావు విద్యార్థి దశ నుండి ప్రస్తుత పీసీసీ ప్రధాన కార్యదర్శి వరకు 35 సంవత్సరాల పాటు ఎన్నో పదవులు నిర్వహించి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. గత బిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో ఉద్యమాలు నిర్వహించి వైరా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉండి పార్టీ అభ్యున్నతి కోసం కృషిచేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో తన వంతు ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వైరా మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పనితీ సైదులుతనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని కట్ల పేర్కొన్నారు.

## మండలాన్ని అన్ని విధాలుగా

# అభివృద్ధి చేస్తా. -ప్రభుత్వ విప్ బీర్ల

గుండాల, తెలంగాణ పత్రిక: ఆలేరు నియోజకవర్గంలోని గుండాల మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందు ఉంచుతానని ఆలేరు శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి / షాదీ ముబారక్, ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను తహశీల్దార్ కార్యాలయంలో ఎంపీడీఓ డి.దేవేందర్ రావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులను, పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదోడి సొంతింటి కళ నెరవేరాలని లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని మంజూరి పత్రం తీసుకున్న తర్వాత త్వరితగతిన గృహ నిర్మాణ పనులను చేపట్టాలని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని దశలవారీగా బిల్లు మంజూరు చేస్తుందని ఏ ఒక్కరూ అధైర్యపడవద్దని అర్హులైన ఒక్కరికి పార్టీలకు తారతమ్యం లేకుండా అమలు చేస్తారని 90 రోజుల్లో నిర్మాణాన్ని పూర్తి చేయాలని పూర్తి చేసిన వెంటనే లబ్ధిదారుల ఖాతాలో డబ్బు జమ అవుతుందని, 146 కోట్లతో దేవాదుల ద్వారా ఆలేరు నియోజకవర్గం లోని ప్రతి చెరువును నింపేందుకు కృషి చేస్తానని ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అందం. సంజీవరెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు ద్వాప కృష్ణారెడ్డి, ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్ , మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు, పిఎసిఎస్ చైర్మన్ లింగాల బిక్షం, తహశీల్దార్ ఎస్ హరికృష్ణ, ఆర్ ఐ అన సూర్య, ఎం పి ఓ ఎండి సలీం, పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రధాని మోడీకి పోస్ట్ కార్డులు పంపిణీ

## బీపీ మండల్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని వినతి




మందమర్రి టౌన్ జూన్ 10 (తెలంగాణ పత్రిక) మంచిర్యాల పట్టణంలోని రైల్వే స్టేషన్ దగ్గరలో ఉన్న పోస్ట్ ఆఫీస్ లో బీపీ మండల కమిషన్ సిఫారసులు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రధాన మోడీకి పోస్ట్ కార్డులు పంపిస్తు నాయకులు మాట్లాడుతూ 1978లో అప్పటి జనాభా ప్రభుత్వం బీసీలకు న్యాయం చేకూర్చాలని ఉద్దేశంతో బీపీ మండల కమిషన్ ఏర్పాటు చేయడం జరిగింది 1978లో కమిషన్ వేస్తే 1980 లో 40 అంశాలతో కూడిన నివేదిక ఇవ్వడం జరిగింది అని వేదిక ఇచ్చి 40 సంవత్సరాలు దాటుతున్న ఒక్క అంశం మినహా విగత సిఫారసులు ఒకటి అమలు చేసిన దాఖలాలు లేకపోవడం అంటే ఇది బీసీలపై వివక్షగా భావిస్తున్నాం ఇప్పటికైనా మండల కమిషన్ సిపి సిఫారసుల పై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించి పరిష్కరించి బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ములశ్రీనివాస్ రాష్ట్ర నాయకులు గజ్జెల్లి వెంకటయ్య జిల్లా కార్యదర్శి శాఖ పూరి భీమ్ సెన్ చేలిమల అంజన్న వేముల అశోక్ కీర్తి బిక్షపతి అంకం సతీష్ చేనవేణి శంకర్ గగ్గూరి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

## 11 ఏళ్ల ప్రజా పాలనలో..

# ప్రపంచం మెచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ..

### బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి..

వీణవంక ప్రతినిధి, జూన్ 10( తెలంగాణ పత్రిక).వీణవంక మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బత్తిని నరేష్ ఆధ్వర్యంలో... బూత్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ఆపై స్థాయి నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.... నరేంద్ర మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా 11 సంవత్సరాల పాలనా విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. 370 ఆర్టికల్స్ రద్దు, అయోధ్య రామ మందిర నిర్మాణం, ట్రిపుల్ తలాక్ బిల్లు, వంటి సాహసోపితమైన నిర్ణయాలను నరేంద్ర మోడీ చేపట్టి విజయం సాధించారని గుర్తు చేశారు. పహల్గాం గాడికి వ్యతిరేకంగా పాకిస్తాన్ ముష్కరులను హతమార్చిన తీరును యావత్ ప్రపంచమే మెచ్చుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి , జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గొడుగు వినోద్ కుమార్ , ప్రోగ్రాం కన్వీనర్లు,ముత్యాల రవీందర్ , దాసరి భాస్కర్ , నాయకులు పెద్ది మల్లారెడ్డి , మారుముల్ల కొమురయ్య , శ్రీనివాస్, లింగారెడ్డి, కొండల్ రెడ్డి, ఎల్లా గౌడ్ తదితరులు పాల్గొన్నారు...



## ఘనంగా ఎన్సిపి పార్టీ

# ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సత్తుపల్లి, జూన్ 10 (తెలంగాణ పత్రిక):భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పార్టీ కార్యాలయంలో ఎన్సిపి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్చార్జి మద్దిశెట్టి సామెలు ఆధ్వర్యంలో మంగళవారం ఎన్సిపి పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు దిగ్విజయంగా జరిగాయి. ఇదే స్ఫూర్తితో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా కూడా పార్టీ శ్రేణులు ఈ ఆవిర్భావ దినోత్సవాన్నిఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మద్దిశెట్టి సామేలు ఎన్సిపి పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఇది కేవలం ఒక దినోత్సవం కాదు, మన పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు, ప్రజాసేవ పట్ల నిబద్ధతను మరోసారి గుర్తుచేసుకునే సందర్భం అన్నారు. గత 26 సంవత్సరాలుగా ఎన్సిపి పార్టీ దేశాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తూ వస్తోందన్నారు. ముఖ్యంగా రైతులు, కార్మికులు, యువత, మహిళలు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం మనం అనేక పోరాటాలు చేశాం, విజయాలు సాధించాం అని గుర్తు చేశారు. మన జాతీయ అధ్యక్షులు అజిత్‌దాదా నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతోందన్నారు. అలాగే యూత్ జాతీయ అధ్యక్షులు ధీరజ్ శర్మ మార్గదర్శకత్వంలో యువతరం పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నారు అన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పార్టీని ప్రజలకు మరింత చేరువ చేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలగాని శ్రీనివాసరావు, రాజులపాటి ఐలయ్య, పొనక రాందాస్, ఈసం నాగలక్ష్మి, కోడెం సీతాకుమారి, కుదురుపాక నిర్మల, బానోత్ జ్యోతి, ఓరుగంటి రమేశ్, సూరే సీతారాములు, ఊకే వెంకన్న, పుట్టబంతి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



# కొనసాగుతున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాలు




గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 10 ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం యొక్క అనుబంధ కళాశాల అయినబాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల, జిల్లెల్ల శాస్త్రవేత్తల మరియు కృషి విజ్ఞాన కేంద్రం, జమ్మికుంట శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో మంగళవారం నాడు గంభీరావుపేట మండలం, గోరంటాల గ్రామ గ్రామపంచాయతీ కార్యాల యం నందు శాస్త్రవేత్తలు వ్యవసాయాధికారులు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ అనే కార్యక్రమాలను నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ జి.ప్రియదర్శిని, వ్యవసాయ శాస్త్రవేత్త మాట్లాడుతూ సుస్థిర వ్యవసాయంలో భాగంగా మట్టి పరీక్ష ఆధారంగా ఎరువుల వాడకం, యూరియా వాడకాన్ని ఎలా తగ్గించుకోవచ్చు,సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించడం, పచ్చి రొట్ట , పశువుల ఎరువు వాడకం, బిందు సేద్యం, రషీదులను ఎలా భద్రపరుకోవాలి, సాగు నీటిని ఆదా చేయడం, పంట మార్పిడి పాటించడం, చెట్లను పెంచడం తద్వారా పర్యావరణాన్ని కాపాడడం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సంపన్న రైతు దేశానికి గర్వ కారణం అనే ఉద్దేశ్యం తో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ అనే కార్యక్రమంను కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి రైతులకు నేరుగా శాస్త్రవేత్తలు అవగాహన కల్పించడం జరిగింది దీనిలో భాగంగా మంగళవారంనాడు కృషి విజ్ఞాన కేంద్రం, జమ్మికుంట, వ్యవసాయ కళాశాల, జిల్లెల్ల శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గోరంటాల గ్రామం లో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు పంటల సాగులో ఎదురవుతున్న సమస్యలను, నూతన సాంకేతిక పరిజ్ఞానం గూర్చి అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమం పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేశారు బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల,వ్యవసాయ శాస్త్రవేత్తలు, డాక్టర్ జి.ప్రియదర్శిని, డాక్టర్ ఎం.సంధ్యారాణి భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి, కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట నుండి జె. విజయ్, ఏ. ప్రశాంతి, మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్, వ్యవసాయ విస్తరణాధికారులు సాయితేజ, ముకుందం, వ్యవసాయ కోర్సును అభ్యసిస్తున్న విద్యార్థులు సుభాష్, నవ్య, రైతులు, మహిళలు పాల్గొన్నారు

## ఘనంగా వీణవంక లో కవ్వంపల్లి

# సత్యనారాయణ జన్మదిన వేడుకలు..



వీణవంక ప్రతినిధి, జూన్ 10( తెలంగాణ పత్రిక). వీణవంక మండల కేంద్రంలో డీసీసీ అధ్యక్షులు, మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వం పల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. జన్మదిన వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఎండీ సాహెబ్ హుస్సేన్ మాట్లాడుతూ... జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గా ఎమ్మెల్యేగా ఎన్నికై నిత్యం ప్రజల మధ్య ఉంటూ సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ పెద్దలకు నచ్చిన నాయకులు గా ఉన్న కవ్వం పల్లి రాబోయే రోజులలో మరిన్ని పదవులు చేపట్టి కరీంనగర్ జిల్లాకు సేవ చేయాలని వారన్నారు. ఎమ్మెల్యే గా తన మేధస్సును ఉపయోగించి అపారమైన సేవ చేస్తున్న డాక్టర్ సాబ్ ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని ఆ భగవంతుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉంచాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, నాయకులు, ధర్మకర్త జున్నుతుల మధుకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ కర్ర తిరుపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చింతల హరీష్ రెడ్డి,నాయకులు ఈదునూరి పైడి కుమార్,కట్కూరి ఉపేందర్ రెడ్డి, జున్నుతుల మల్లారెడ్డి,అందె కుమార్,గ్రామ శాఖ అధ్యక్షులు ఒరేం శ్రీనివాస్, గోట్టె రాజయ్య, ఉయ్యాల నాగరాజు, కంకణాల జగదీశ్వర్ రెడ్డి,బండి మహేష్, కొలిపాక మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బోథ్ వ్యవసాయ మార్కెట్ యార్డులో

# మరిన్ని సౌకర్యాల కల్పనకు కృషి

### మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి

బోథ్, జూన్ 10,తెలంగాణ పత్రిక:బోథ్ మండల కేంద్రం లోని వ్యవసాయ మార్కెట్లో మంగళవారం మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి అధ్యక్షతన కమిటీ సాధారణ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు వచ్చే రబి సీజన్ వరకు బోథ్ వ్యవసాయ మార్కెట్ యార్డులో మరిన్ని అధునాతనమైన సౌకర్యాలు కల్పిస్తామని, మార్కెట్ యార్డు అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి మార్కెట్ యార్డ్ అభివృద్ధికి సంబంధించి పలు ప్రతిపాదనలు పంపించామని, కొన్నింటికి త్వరలోనే టెండర్లు పిలవడం జరుగుతుందని, మౌలిక సదుపాయాల కల్పన కోసం, గోదాముల అభివృద్ధి కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం నిర్ణయించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వసంతరావు ఆడే, పాలకవర్గ సభ్యులు, మార్కెట్ కమిటీ కార్యదర్శి విట్టల్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారులి



## మున్నూరు కాపు ముద్దుబిడ్డ

# ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 10:తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి బీసీ సామాజిక వర్గంలో అతిపెద్ద సామాజిక వర్గం మున్నూరు కాపు అలాంటి సామాజిక వర్గం నుండి ఎన్నికైనటువంటి ఏకైక వేములవాడ శాసనసభ్యులు మున్నూరు కాపు ముద్దుబిడ్డ ఆది శ్రీనివాస్ తనకి మంత్రి పదవి ఇవ్వకపోవడం చాలా బాధాకరం అంటూ గంభీరావుపేట మండల మున్నూరు కాపు సంఘాల ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశంనిర్వహించారు ఈ సమావేశంలో మున్నూరు కాపు కుల బాంధవులు మాట్లాడుతూ మున్నూరు కాపు సామాజిక వర్గంలో గెలుపొందిన శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కి మంత్రి పదవి ఇవ్వకపోవడం చాలా బాధాకరమైన విషయమని ఇంత పెద్ద సామాజిక వర్గాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించడం సరైన విధానం కాదని తక్షణమే ఆది శ్రీనివాస్ కి మంత్రి పదవి ఇవ్వాలని లేనియెడల మున్నూరు కాపు కుల బంధువులు ఏకమై మున్నూరు కాపుల సత్తా ఏంటో రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తామని సందర్భంగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘాల నాయకులు సిరిపురం రవి, బోయన్న గారి శ్రీనివాస్, గంట అశోక్, గంట శ్రీనివాస్, పెద్దిరాజు, పల్లె శ్రీనివాస్, సిరిపురం అంజయ్య, పల్లె బాలయ్య, గంధ్యాడపు రమేష్, శ్రీనివాస్, పెనింగారి రాజు, బయన్న గారి రాజు, శ్రావణ్, రాజం, అదువయ్య, బాలయ్య, వేశాల రామచంద్రం, రమేష్, గంట అజయ్, పొన్నాల తిరుపతి, మహేష్ తదితరులు పాల్గొన్నారు



# సంపాదకీయం

## సాగరాన్ని కాపాడుకుందాం

మిత్రులారా! ఈ రోజు ప్రపంచమంతా ఏకమై ప్రపంచ సాగర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటుంది. ఇది కేవలం పండగ కాదు. మన సాగరాలను, వాటిలోని జీవరాశిని కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యతను గుర్తుచేసే ఓ మహత్తర సందర్భం. నిజానికి, ఈ రోజుల్లో ఇది గతంలో ఎన్నడూ లేనంత అత్యవసరం. ఈ సంవత్సరం ఈ దినోత్సవానికి ఎంచుకున్న నినాదం, "అద్భుతం: మనకు ఆధారాన్నిచ్చే సాగరాన్ని నిలబెట్టుకుందాం". ఇది మనకూ, సాగర ప్రపంచానికీ ఉన్న అపారమైన బంధాన్ని, దాని జీవశక్తిని వెంటనే పునరుద్ధరించాల్సిన ఆవశ్యకతను అద్భుతంగా తెలియజేస్తోంది. మన భూమి ఉపరితలంపై ఏకంగా 70 శాతం ఆవరించి ఉన్న సాగరాలు కేవలం నీటి రాశులు మాత్రమే కాదు. అవి ఈ భూమికి ప్రాణం, సమస్త జీవరాశి మనుగడకు అత్యంత కీలకమైన పనులు చేస్తాయి. మనం పీల్చే ఆక్సిజన్‌లో కనీసం సగానికి పైగా సాగరాలే ఉత్పత్తి చేస్తాయి. కోట్లాది మందికి అన్నం పెట్టి, ప్రపంచంలోని 80 శాతం జీవ వైవిధ్యాన్ని తమ ఒడిలో చేర్చుకుని, సాగరం మన మనుగడకు ప్రధాన ఆధారం. ఆర్థికంగా కూడా ఇది చాలా కీలకం. 2030 నాటికి సుమారు 4 కోట్ల మంది సాగర ఆధారిత పరిశ్రమల్లో బతుకుతెరువు పొందవచ్చని అంచనా. అయినప్పటికీ, ఈ అమూల్యమైన ప్రకృతి సంపద ఇప్పుడు ఊహించని ప్రమాదాలను ఎదుర్కొంటోంది. దశాబ్దాల తరబడి మనిషి చేసిన కార్యకలాపాలు మన సాగరాలను పతనం అంచుకు నెట్టేశాయి. దీనివల్ల సాగర పర్యావరణ వ్యవస్థలకు, తద్వారా మానవ జాతికి తీవ్ర పరిణామాలు తప్పడం లేదు. ప్రపంచ సాగర దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం సాగర సౌందర్యాన్ని ఆస్వాదించడం ఒక్కటే కాదు, మనిషి వల్ల కలిగే నష్టాలను ప్రజలకు తెలియజేయడం, సాగర సంరక్షణ కోసం ప్రపంచవ్యాప్తంగా ఒక ఉద్యమాన్ని తేవడం, సాగరాల స్థిరమైన నిర్వహణ కోసం ప్రపంచాన్ని ఏకం చేయడం. సాగర జీవనం, జీవ వైవిధ్యానికి తగులుతున్న అతి పెద్ద దెబ్బల్లో ఒకటి అతి చేపల వేట. చేపలను వాటి పునరుత్పత్తి సామర్థ్యం కంటే వేగంగా, ఎక్కువగా పట్టినప్పుడు ఇది జరుగుతుంది, ఫలితంగా వాటి సంఖ్య అడుగంటిపోతుంది. గణాంకాలు మనల్ని కలవర పెడుతున్నాయి. 2024 నాటికి, ఐక్యరాజ్యసమితి ఆహార, వ్యవసాయ సంస్థ పర్యవేక్షిస్తున్న 500 చేపల నిల్వల్లో 37 శాతం పైగా వేటాడుతున్నారని అంచనా- ఇది 1970తో పోలిస్తే మూడు రెట్లు ఎక్కువ! అతిగా చేపల వేట వల్ల కలిగే పరిణామాలు చాలా భయంకరమైనవి. కుప్పకూలుతున్న చేపల సంఖ్య సాగర జీవ వైవిధ్యాన్ని నాశనం చేస్తుంది. పర్యావరణ వ్యవస్థల సున్నితమైన సమతుల్యతను చిందరవందర చేస్తుంది. సముద్రపు ఆహారంపై ఆధారపడే లక్షలాది మంది ప్రజల జీవనోపాధిని, ఆకలిని ప్రమాదంలో పడేస్తుంది. 1992లో కెనడాలోని గ్రాండ్ బ్యాంక్స్ కాడ్ ఫిషరీ మొత్తం నాశనం కావడం, దానివల్ల 35,000 మంది మత్స్యకారులు నిరుద్యోగులు కావడం, ఒక గుణపాఠం లాంటిది. 2024 ప్రపంచ ఆక్వా కల్చర్ స్థితి (సోఫియా) నివేదిక ఈ సంక్షోభాన్ని మరింత స్పష్టం చేసింది. చేపల నిల్వల్లో మూడింట ఒక వంతుకు పైగా (37.7 శాతం) స్థిరమైన పరిమితులను మించి వేటాడుతున్నారు. చేపలను ఉద్దేశపూర్వకంగా పట్టడంతో పాటు, అనుకోకుండా చేపలు చిక్కడం పరిస్థితిని మరింత తీవ్రం చేస్తాయి. చేపల వేట సమయంలో అనుకోకుండా వలలో పడే సముద్ర జాతులకు కూడా దీనివల్ల ప్రమాదం ఏర్పడుతుంది. ఈ విచక్షణారహిత పద్ధతి తాబేళ్లు, డాల్ఫిన్లు వంటి అంతరించిపోతున్న జాతుల ప్రాణాలకు ముప్పు తెస్తుంది. ఇది ఇతర జాతులు ఆహారంగా ఆధారపడే చేపలను తొలగించడం ద్వారా ఆహార గొలుసును కూడా దెబ్బతీస్తుంది. చిన్న చేపల సంఖ్యను నాశనం చేస్తుంది. అవి పునరుత్పత్తి వయస్సుకు చేరకుండా అడ్డుకుంటుంది. గత 50 సంవత్సరాలలో చేపల వేట వల్ల సాగర జీవవైవిధ్యం కోల్పోవడం మన సాగరాలపై అత్యంత తీవ్రమైన ప్రభావాన్ని చూపింది. వాతావరణ మార్పు ప్రభావం మన సాగరాలపై వేగంగా పడుతోంది. ఇది పైన చెప్పుకున్న సమస్యలను మరింతగా పెంచుతున్నది. మన భూమి వాతావరణాన్ని నియంత్రించడంలో సాగరం కీలక పాత్ర పోషిస్తుంది. భూమి వాతావరణంలో పేరుకుపోయిన వేడిలో 93 శాతం, శిలాజ ఇంధనాల నుండి విడుదలయ్యే కార్బన్ డయాక్సైడ్‌లో నాలుగింట ఒక వంతును అది గ్రహిస్తుంది. అయితే దీనివల్ల సాగర ఉష్ణోగ్రతలు 2100 నాటికి 1-4 డిగ్రీలు పెరుగుతాయని అంచనా. గత 30 సంవత్సరాలలో సాగర వేడిగాలులు 50 శాతం పైగా పెరిగాయి. ఈ మార్పులు సాగర ఆమ్లీకరణ, ఆక్సిజన్ స్థాయిలలో మార్పులు, సాగర ప్రవాహాల మార్పులకు దారితీస్తాయి. ఇవన్నీ సాగర జీవనంపై తీవ్ర ప్రభావం చూపుతాయి. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, ఆమ్లీకరణ%%సాగర ఆవాసాలు, జాతుల నష్టానికి దారితీస్తాయి. మారుతున్న ప్రవాహాలు చేపల సంఖ్య పంపిణీని మారుస్తున్నాయి. మొత్తం పర్యావరణ వ్యవస్థల రూపురేఖలను మార్చేస్తున్నాయి. మన సాగరాలను నిలబెట్టుకోవాలంటే, మనం ఈ వాతావరణ ప్రేరిత మార్పులకు అనుగుణంగా మన చేపల వేట పద్ధతులను మార్చుకోవాలి. సాగరాల్లో అపారమైన జీవ వైవిధ్యం వుంటుంది. ప్రపంచంలోని 80 శాతం జాతులకు నిలయం సాగరాలే. ఇది కేవలం ఒక సంఖ్య కాదు. ఇది సాగర పర్యావరణ వ్యవస్థల స్థితిస్థాపకత, అనుకూలతకు ప్రాణం. విభిన్నమైన పర్యావరణ వ్యవస్థ పర్యావరణ మార్పులను తట్టుకోవడానికి సిద్ధంగా ఉంటుంది. తద్వారా కార్బన్ నిల్వ, నీటి శుభ్రత వంటి ముఖ్యమైన సహజ ప్రక్రియలు నిరంతరాయంగా పనిచేసేలా చూస్తుంది. కొన్ని జాతులకు సారూప్య పర్యావరణ పాత్రలు ఉండవచ్చు. ఒక జాతి క్షీణించినట్లయితే మరొకటి ఆ స్థానాన్ని భర్తీ చేయగలదు. అయితే, లార్జ్ టూత్ సాఫిష్ వంటి కొన్ని జాతులు ప్రత్యేకమైనవి. వాటిని కోల్పోవడమంటే లక్షలాది సంవత్సరాల పరిణామాన్ని కోల్పోవడమే. వాస్తవం ఏమిటంటే, మనం సాగరం నుండి అది తిరిగి పునరుత్పత్తి చేయగలిగే దానికంటే ఎక్కువ తీసుకుంటున్నాం. 90 శాతం పెద్ద చేపల సంఖ్య తగ్గిపోయి, 50 శాతం పగడపు దిబ్బలు నాశనం కావడంతో, ఈ అసమతుల్యత స్పష్టంగా కనిపిస్తోంది. ఈ ప్రపంచ సాగర దినోత్సవం, సాగరంతో మనకు ఉన్న లోతైన అనుబంధాన్ని శక్తివంతంగా గుర్తుచేస్తుంది. ఇది వ్యక్తులు, సంఘాలు, ప్రభుత్వాల స్ఫూర్తితో కార్యాచరణకు ఒక పిలుపునిస్తుంది. మనం స్థిరమైన చేపల వేట పద్ధతులను అవలంబించాలి. అక్రమ చేపల వేటను అరికట్టాలి. వాతావరణ మార్పులను తగ్గించాలి. సంరక్షణ ప్రయత్నాలలో చురుకుగా పాల్గొనాలి. సాగరంతో ఒక కొత్త సమతుల్యతను సృష్టించడానికి కలిసి పని చేద్దాం. తద్వారా దాని సంపదను హరించకుండా%%దాని జీవశక్తిని పునరుద్ధరించగలుగుతాం. అప్పుడే మనందరికీ ఆధారాన్నిచ్చే ఈ జీవరాశిని కాపాడుకోగలం.

# కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం




ఇల్లంతకుంట జూన్ 10 తెలంగాణ పత్రిక :ఇల్లంతకుంట మండలంలోని మధ్యమానేరు ప్రాజెక్టుపై మంగళవారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లె నరసింహారెడ్డి ఆధ్వర్యంలో రైతులతో కలిసి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం, వేణు , పల్లె నర్సింహారెడ్డి మాట్లాడుతూకాలేశ్వరం ప్రాజెక్టు పైన కుట్రలు కుతంత్రాలు చేస్తూ కేసీఆర్ పైన అసత్య ఆరోపణలు చేస్తూ తెలంగాణ రైతాంగాన్ని తప్పుదోవ పట్టిస్తూ కాలేశ్వరం పేరిట కమిషన్ ఏర్పాటు చేసి కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడం నిరసిస్తూ కేసీఆర్ కటౌట్ కు శ్రీ రాజరాజేశ్వర జలాశయం వద్ద రైతాంగంతో కలిసి పాలాభిషేకం చేయడం జరిగింది అన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే కేసీఆర్ కు నోటీసులు ఇచ్చారా అని ప్రశ్నించారు.సమైఖ్య రాష్ట్రంలో సాగు నీళ్లు లేక భూములను పడావు పెట్టి బ్రతుకు దెరువు కోసం ముంబాయి,భీవండి, గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన రైతులు..తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై కేసీఆర్ సీఎం అయ్యాక కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మాణం చేసి లక్షలాది ఎకరాల భీడుభూములకు సాగునీరు ఇచ్చి వలసలు వాపస్ చేసిన దేవుడు కేసీఆర్ అని అన్నారు. కెసిఆర్ పై కక్షగట్టి కెసిఆర్ ప్రతిష్టను దిగజార్చాలని కుటిల నీతితో కుటిల బుద్ధితో రేవంత్ రెడ్డి కమీషన్ల పేరిట నోటీసులు పంపిస్తూ అమితానందం, రాక్షసానందం పొందుతున్నాడు అని అన్నారు. తెలంగాణ కోసం ఒక్క కేసీఆర్ తప్ప ఇంకో నాయకుడు పనిచేసే వాడు లేడని తెలంగాణ ప్రజల విశ్వాసం కేసీఆర్ అని తప్పక రానున్న ఎన్నికల్లో ప్రజలు తప్పకుండా బుద్ధి చెప్తారని అన్నారు ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి, రొండ్ల తిరుపతి రెడ్డి , మాజీ సర్పంచులు ఉడతల వెంకన్న, కెవిఎన్ రెడ్డి, సిద్ధం శ్రీనివాస్, కమటము రాములు, మధు, ముస్కు మల్లయ్య, తుటి పరశు రాములు, మాజీ ఎంపీటీసీలు గొట్టిపర్తి పరశురాములు గౌడ్, సావనపల్లి అనిల్ కుమార్, పట్నం శ్రీనివాస్, మరియు గ్రామ శాఖ అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో జర్నలిస్టుల నిరసన సెగలు



సంగారెడ్డి జూన్ 10(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి:సంగారెడ్డిలో సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టుకు నిరసనగా సంగారెడ్డిలోని జిల్లా పరిషత్ కార్యాలయం ముందు జర్నలిస్టులు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పరిషత్ లో ఉన్నటువంటి గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం ఎస్పీ కార్యాలయం వరకు రాలిగా వెళ్లి కార్యాలయంలో వినతి పత్రాన్ని అందించారు. ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టు ఎందుకు చేశారు అనే కోణంలో పరిశీలించి అరెస్టు చేయాలి కానీ ఎవరిని పడితే వారిని అరెస్టు చేయడం సరికాదని సంగారెడ్డి జిల్లా జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో నిరసన సెగలు తెలపడం జరిగినది. ఉన్నది ఉన్నట్టు రాసే పత్రికలకు రాజకీయ నాయకులు చేస్తున్నటువంటి కుట్రలని ఇలాంటి అప్పుడు రాజకీయ నాయకులే వార్తలు రాసుకోవాలి ఇక రిపోర్టర్లు ఎందుకని జర్నలిస్టులు ఎందుకని మీడియాలు ఎందుకని ప్రజా సంఘాల వారు నిరసన కార్యక్రమంలో తెలిపారు. ప్రతి విషయంలోనూ రాజకీయ నాయకులు మా యొక్క జర్నలిస్టుల జోలికి రావద్దని తెలపడం జరిగినది. ఇలాంటి అప్పుడు ప్రతి జర్నలిస్టులకు ఆలోచన చేసి సొంత ఇల్లు లేని వారికి ఇల్లు ఇప్పించాలి కానీ ఇలా కేసులు పెట్టడం ఏమిటని వారు డిమాండ్ చేశారు.

# వృత్తి హక్కులు నాయి బ్రాహ్మణులకే కేటాయించాలి

**- ప్రత్యేక జీవో జారీ చేయాలి-మంత్రి పొన్నం ప్రభాకర్ కు నాయి బ్రాహ్మణుల సంఘం వినతి**



తెలంగాణ పత్రిక: ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జూన్ 10 : అనాదిగా నాయి బ్రాహ్మణులు(మంగలి) కులవృత్తినే నమ్ముకుని సమాజానికి మేలుకరంగా పనిచేస్తూ కుటుంబ పోషణతో జీవనం కొనసాగిస్తున్నామని, కొన్ని కార్పొరేట్ శక్తులు మా కులవృత్తులను కొల్లగొట్టి మా జీవనోపాధిని దెబ్బతీయాలని చూస్తున్నాయని, నాయి బ్రాహ్మణ కులవృత్తి(మంగలి) నాయి బ్రాహ్మణులకే చెందునట్లుగా ప్రత్యేకమైన జీవో జారీచేసి న్యాయం చేయాలని ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం బీసీ సంక్షేమశాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ మాట్లాడుతూ.. నాయి బ్రాహ్మణులు (మంగలి) తరతరులుగా కులవృత్తి చేస్తూ జీవనం సాగిస్తున్నామన్నారు. దేవాలయంలో దేవుడి మేల్కొలుపు, సన్నాయి మేళముతో, పెళ్లి శుభకార్యాల్లో మైలపోలు, పుట్టువెంట్రుకలు, కర్మలు, కేశఖండన ఇలా ప్రతి ఒక్కరికి శుద్ధి, శుభ్రదతతో హెయిర్ కటింగ్, షేవింగ్స్ తో అందంగా తయారు చేస్తున్నామన్నారు. ఈ జీవన ప్రయాణంలో ఎన్ని కష్టాలు, అవమానాలొచ్చిన అదేవృత్తిని నమ్ముకొని, కొన్ని వేల కుటుంబాలు జీవనం సాగిస్తున్నామన్నారు. పిల్లల చదువులు, కుటుంబ పోషణ కష్టమౌతున్న ఈ తరుణంలో ప్రభుత్వాలు కులవృత్తులు కాపాడుతాం అంటూనే మరో వైపు ఇతర కులస్తులకు మా మంగళ కులవృత్తి ఐనా సెలూన్ షాప్స్ పెట్టుకొనుటకు ట్రేడ్ లైసెన్స్ ఇవ్వడం వలన పెద్ద షాపులు ఏర్పాటు చేసి మా జీవనోపాధిని కొల్లగొడుతున్నారు. వెంటనే కార్పొరేట్ షాప్స్ తొలగించి మాకు న్యాయం చేయాలన్నారు. నాయి బ్రాహ్మణులు పెట్టుబడులు పెట్టుకోలేక చాలా దుర్భరమైన జీవితం కొనసాగిస్తున్నారన్నారు. షాపుల కిరాయిలు కట్టుకోలేక, కుటుంబ పోషణ చేయలేక మాకు చావే శరణ్యం అనే స్థితి లో ఉన్నామన్నారు. ప్రభుత్వాలు, అధికారులు, చదువుకున్న విద్యావంతులు, మేధావులు సకల జనులకు మా మంగళ కులవృత్తితో మీకు సేవ చేస్తూ జీవిస్తున్నాం. మా కులవృత్తిని మాకే చెందే విదంగా పేటెంట్ హక్కు కల్పించి వేల కుటుంబాలను కాపాడాలని కోరారు. నాయి బ్రాహ్మణులు వృత్తి హక్కులు కలిగే విధంగా జీఓ జారీ చేయాలని, కార్పొరేట్ సెలూన్ షాప్స్ తొలిగించాలని, షెడ్యూలు కులాల జాబితాలో చేర్చాలని, ఖమ్మంలో నాయి బ్రాహ్మణ ఆత్మ గౌరవ భవనం కొరకు స్థలం కేటాయించాలని నగర అధ్యక్షులు యలమందల జగదీష్ కోరారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ, సభ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొండయ్య గారి కుంట

# భూములను రెగ్యులరైజ్ చెయ్యండి

**రెవెన్యూ అధికారిని కోరిన... అశోక్ సాదుల**



శివంపేట /తెలంగాణ పత్రిక 10:ఈరోజు శివ్వంపేట మండలంలోని ఉసిరికపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన - ప్రగతి బాట రెవెన్యూ సదస్సులు భూ భారతి చట్టం రైతుల చుట్టం కార్యక్రమంలో భాగంగా ఉసిరికపల్లి గ్రామంలో కొండయ్య గారి కుంట భూములను రైతులకు రెగ్యులరైజ్ చేసి పట్టాలు ఇవ్వాలని బీజేపీ యువ నాయకులు అశోక్ సాదుల గారి ఆధ్వర్యంలో గ్రామ రైతులతో కలిసి మండల ఉప తహసిల్దార్ మహమ్మద్ షఫీయోద్దీన్ కి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. అనంతరం అశోక్ సాదుల మాట్లాడుతూ ఉసిరికపల్లి గ్రామంలో సర్వే నంబర్ 276 కొండయ్య గారి కుంట భూములను గత 30 సంవత్సరాలుగా గ్రామానికి చెందిన 34 మంది రైతులు ఆ భూమిని సాగు చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. కావున ప్రభుత్వం ఈ రైతుల యందు దయతలచి ఈ సర్వే నంబర్ 276 కొండయ్య గారి కుంట భూములను రెగ్యులరైజ్ చేసి ఈ భూములలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇప్పించగలరని కోరుకోవడం జరిగింది. దీని ద్వారా రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు వస్తే ప్రభుత్వం, బ్యాంకుల ద్వారా వచ్చే రుణాలను, సంక్షేమ పథకాలను పొందవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుష్మ , గ్రామ రైతులు నల్ల బాలయ్య, సాదుల భాస్కర్, పోతరాజు బాలేష్, నిరుడి బాలేష్, మల్లేష్, సహదేవ్, రమేష్, సాదుల లింగం, కుందనపల్లి సహదేవ్, లచ్చయ్య, దుర్గయ్య, లక్ష్మణ్, శివరాములు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు:రాయికోడ్ ఎస్సై నారాయణ




తెలంగాణ పత్రిక జూన్ 10 రాయికోడ్ రాయికోడ్ మండల కేంద్రంలోని సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు. సామాజిక మాధ్యమాల ద్వారా విద్వేషపూరిత వ్యాఖ్యలు రెచ్చగొట్టే పోస్టులు పెట్టకూడదు. ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. రాజకీయ, కుల, మత, ప్రాంతీయ వివాదాలకు తావు ఇచ్చేలా వ్యవహరించకూడదు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా పోస్టులు, వీడియోలు, ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసినట్లయితే చర్యలు తీసుకుంటాం. వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఇతరులకు హాని కలిగించవద్దు. ఏదైనా వర్గాన్ని కించపరచడం, తెలియని సమాచారాన్ని పోస్ట్ చేయడం, షేర్ చేయడం నేరంగా పరిగణింపబడుతుంది. ఒక గ్రూపులో ఇలాంటి పోస్టు షేర్ అయితే ఆ గ్రూపు అడ్మిన్ బాధ్యుడిగా పరిగణింపబడుతాడు. ఇలాంటి చర్యలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి 24/7 పర్యవేక్షణ ఉంటుంది. అనుచిత పోస్టులు ఫార్వర్డ్ చేస్తే కేసులు నమోదు చేస్తాం. సామాజిక మాధ్యమాలు సమాజానికి మంచిని చేకూర్చే విధంగా ఉపయోగించుకోవాలి. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు. అని హెచ్చరించిన రాయికోడ్ ఎస్సై నారాయణ

# టిపిసిసి జనరల్ సెక్రటరీకి శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు



కల్లూరు, జూన్ 10 (తెలంగాణ పత్రిక)బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్న మన సత్తుపల్లి నియోజకవర్గం ఆడబిడ్డ సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు, మన ప్రియతమ నాయకురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, ప్రజా శ్రామికుడు, భావితరాల ఆశాదీపం, అభివృద్ధి ప్రదాత, పేదోళ్ల ఆపద్బాంధవుడు, మనసున్న మహారాజు, జననేత రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ కి టిపిసిసి జనరల్ సెక్రటరీగా ఎన్నికైనందుకు ప్రముఖ సీనియర్ జర్నలిస్టులు చెవుల నరేష్, వేము మోహన్ బాబు, కోట పుల్లయ్య, ఎమ్మెల్యేకు హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు

# భూ భారతి తోనే భూ సమస్యల పరిష్కారం




హుజురాబాద్ జూన్ 10 (తెలంగాణ పత్రిక): రైతుల భూ సమస్యల పరిష్కారం కొరకే భూభారతి సదస్సులు నిర్వహించడం జరుగుతుంది. ఈ అవకాశాన్ని భూ సమస్యలు ఉన్న ప్రజలందరూ వినియోగించుకోవాలని తాసిల్దార్ వెంకట్ రెడ్డి తెలిపారు. అందులో భాగంగా మంగళవారం రోజు 10.06.2025 న జమ్మికుంట మండలం వావిలాల గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మొత్తం 221 దరఖాస్తులు వివిధ భూ సమస్యలపై రావడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి రెవెన్యూ డివిజన్ అధికారి పరిశీలించడం జరిగింది.తహశీల్దార్ నల్ల వెంకట రెడ్డి నాయబ్, తహశీల్దార్ శ్రీనివాస్ ,గిర్దావర్లు సత్యనారాయణ,శంకర్, ఎంపీఎస్ఓ, సర్వేయర్ ఇతర రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కూసుమంచి బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు



తెలంగాణ పత్రిక )జూన్ 10: కూసుమంచి మండలం జ్జుజారలావపేట గ్రామ వేల్పుల సైదులు- సైదమ్మ కుమారుడు మహేష్ - అఖిల లను అక్షింతలు వేసి ఆశీర్వదించిన కూసుమంచి మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య అసిఫ్ పాషా మాజీ డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్ మాజీ సర్పంచ్ భానోత్ కిషన్ నాయక్, జిల్లా నాయకులు మల్లిడి వెంకన్న , బీసీ సెల్ నూకల మల్లయ్య,దాసరి వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షులు బక్కతట్ల ఉప్పయ్య, నాగండ్ల అప్పారావు బానోత్ శ్రీను,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం



మందమర్రి టౌన్ జూన్ 10 (తెలంగాణ పత్రిక) మంచిర్యాల జిల్లా కేంద్రంలో గల చార్వాక సమావేశ ప్రాంగణం నందు బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సభ్యత్వ నమోదు నియోజకవర్గ కమిటీలు సెక్టార్ కమిటీలు బూత్ కమిటీలు నిర్మాణం చేయాలన్నారు, పార్టీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలన్నీ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు నాగుల కిరణ్ బాబు, జిల్లా నాయకులు గొల్లపల్లి నారాయణ గౌడ్, దాగం శ్రీనివాస్ బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు, కుమ్మరి కృష్ణ చైతన్య మంచిర్యాల పట్టణ నాయకులు, ఎండి మతిన్ ఖాన్ మందమరి మండల అధ్యక్షులు, గాజుల శంకర్ మందమర్రి పట్టణ అధ్యక్షులు, బూడిద మల్లేష్, భీమారం మండల నాయకులు జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# రథసారధికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పెద్దగోని శివకుమార్ గౌడ్

శివంపేట/ తెలంగాణ పత్రిక10:శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ గురు పీఠం ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్, హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్, రథసారధి రాజేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా శ్రీ సాయిబాబా, శ్రీ దత్తాత్రేయ స్వాములను దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. రాజేందర్ రెడ్డిని శ్రీ గురు పీఠం ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ శివకుమార్ గౌడ్ శాలువతో ఘనంగా సత్కరించారు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో శివంపేట మండల విలేకరులు శ్రీ గురు పీఠం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక శాఖ 100 రోజుల ప్రణాళిక





నేరేడుచర్ల: బిజూన్ 10 తెలంగాణ పత్రిక:పురపాలక సంఘాల్లో 100 రోజులు అభివృద్ధి కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, హైద్రాబాద్ ఆదేశముల మేరకు తేది: 02.06.2025 నుండి 10.09.2025 వరకు 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం నిర్వహించుటకు గాను ఆదేశించినారు. అట్టి ఆదేశాలనుసారం 09వ రోజు ప్రోగ్రాం లో భాగంగా తేది: 10.06.2025 మంగళవారం నాడు 09వ వార్డులో తడి చెత్త పొడి చెత్త వేరు చేయు విధానం మరియు ఎరువు తయారీ విధానంపై ర్యాలీ తీసి వార్డు ప్రజలకు అవగాహన కల్పించి, మురుగు కాల్వలు పూడికలు తీసి, దోమలు వృద్ధి చెందకుండా మలాథియాన్ స్ప్రేయింగ్ చేయించి 09వ వార్డు పరిధిలో నిరుపేద మహిళలను గుర్తించి ఎస్ హెచ్ జి సంఘాలు ఏర్పాటు చేయుటకు మరియు స్ట్రీట్ వండర్స్ లకు సిఐజి గ్రూపులు ఏర్పాటు చేయుటకు సర్వే నిర్వహించి అట్టి వార్డులకు సంబందించిన వాటర్ ట్యాంకుల ద్వారా సప్లై చేయు వాటర్ ని క్లోరిన్ టెస్టులు చేయటం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి, కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, ఎస్ హెచ్ జి సభ్యులు, మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పిహెచ్ఎస్ పూడూర్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కొడిమ్యాల జూన్ 10. తెలంగాణ పత్రిక.:జగిత్యాల జిల్లా,కొడిమ్యాల మండలంలోని పూడూర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో చదువుకున్న 2001-2002 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం స్థానికంగా ఎంతో ఆహ్లాదంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పదవ తరగతి పూర్వ విద్యార్థి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కార్యక్రమం పూర్తి బాధ్యతలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు చిన్ననాటి గత జ్ఞాపకాలను పునస్మరించుకున్నారు. పాఠశాలలో గడిపిన అప్పటి రోజులను గుర్తుచేసుకుంటూ ముచ్చట్లాడారు. ప్రత్యేక ఆకర్షణగా అప్పటి గురువులు కాంతయ్య సార్, అశోక్ రావు సార్, బ్రహ్మానందం సార్, ఐలయ్య సార్, వీరయ్య సార్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను ఆహ్వానించి ఘనంగా శాలువాలతో సత్కరించి, జీవితంలో వారు చూపిన మార్గదర్శకతను అభినందించారు. అంతేకాక, సమ్మేళన సమయంలో వివిధ రంగాల్లో రాణిస్తున్న పూర్వ విద్యార్థులు పరస్పరంగా పరిచయాలు పునరుద్ధరించుకొని, భవిష్యత్తులో సామాజిక సేవలో భాగస్వామ్యం కావాలని సంకల్పించారు.

## బిజెపి నాయకుడి కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 10:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో బూత్ అధ్యక్షులు సత్యనారాయణ తండ్రి ఇటీవల మరణించగా మంగళవారం వారి కుటుంబాన్ని జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి పరామర్శించి ఓదార్చి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు వారి వెంట మండల అధ్యక్షుడు కోడె రమేష్ జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ ఎల్లారెడ్డిపేట మాజీ మండల అధ్యక్షులు పొన్నాల తిరుపతిరెడ్డి బీజేవైఎం మండల అధ్యక్షులు నామాపూర్ విగ్నేష్ గౌడ్ సీనియర్ నాయకులు డాక్టర్ సత్యనారాయణ కొంపల్లి రాజేందర్ బూతు అధ్యక్షులు రవీందర్ భాష వేణి రవీందర్ కొమిరిశెట్టి రాజు రంగు దేవరాజు ప్యూల్య నాయక్ దండవేణి నర్సింలు రేపాక రాజు నరేష్ గజ సింగవరం దండ వేణి హరీష్ మెట్టు నవీన్ శ్రీకాంత్ కొంపల్లి రాజేందర్ సత్యనారాయణ బిజెపి నాయకులు తదితరులు ఉన్నారు







### అట్లూరి లక్ష్మణ్ కు మంత్రి పదవి ఇచ్చినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన

## మాదిగ సంఘం నాయకులు వేల్పుల భాస్కర్ -కొప్పుల రమేష్ మాదిగ

కొత్తగూడెం ఆర్ సి జూన్ 10 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని. పోస్ట్ ఆఫీస్ సెంటర్లో గల. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మాదిగ సంఘం నాయకులు, మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 8 న జరిపిన మంత్రివర్గ విస్తీర్ణలో మాదిగలకు చోటు కల్పిస్తూ ధర్మపురి శాసనసభ్యులుగా గెలుపొందిన అట్లూరి లక్ష్మణ్ కు క్యాబినెట్ హోదా కల్పించినందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో మాదిగ సంఘం నాయకులు, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు "ఈ కార్యక్రమం మాదిగ వనభోజనాల కన్వీనర్ చదలవాడ సూరి ఆధ్వర్యంలో జరిగింది" ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ,ఎన్నో సంవత్సరాలుగా ఆర్థిక రాజకీయ వివక్షను అనుకుంటున్న మాదిగ జాతి ఇప్పుడిప్పుడే రాజకీయ చైతన్యం వైపు అడుగులు వేస్తున్నదని, నేటి ఆధిపత్య రాజకీయ పోరులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాదిగల చిరకాల వాంఛ వర్గీకరణ అమలు చేయడం గొప్ప అంశమని, అదే పద్ధతుల్లో కాంగ్రెస్ పార్టీలో సామాన్య కార్యకర్త నుండి పార్టీకి వీర విధేయుడుగా ఉన్న అట్లూరి లక్ష్మణ్ కు క్యాబినెట్ హోదా కల్పించడం యావత్ మాదిగ జాతికి దక్కిన గౌరవంగా భావిస్తున్నామని అన్నారు, అట్లూరిని మంత్రిగా ఎంపిక చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు, మాదిగ జాతి అభ్యున్నతి కోసం ఏ పార్టీ కృషిచేసిన పార్టీలకతీతంగా వారిని అభినందిస్తామని




పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో మాదిగ ఐక్యవేదిక సుజాతనగర్ మండల అధ్యక్షులు వేల్పుల భాస్కర్ , మాదిగ సంఘం సీనియర్ నాయకులు కొప్పుల రమేష్ మాదిగ,మాదిగ సంఘం జిల్లా నాయకులు కొండా జంపన్న, ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి కనకం సూరిబాబు, , కొత్తగూడెం అంబేద్కర్ యూత్ అధ్యక్షులు గండిపల్లి కిరణ్, ప్రత్యేక ఆహ్వానితులు కాకి ప్రసాద్ మురిపిటి నాగేష్ ,చర్మకారుల సంఘం గౌరవ అధ్యక్షులు పెద్దపూడి రాము చర్మకారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పెట్టెల సతీష్ మొగిలిపాక మురళి ,తదితరులు పాల్గొన్నారు.

## పౌర్ణమి సందర్భంగా దత్తాత్రేయ సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు

### అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నవారుశ్రీ గురు పీఠం ట్రస్ట్ చైర్మన్ దంపతులు జిన్నారం పెద్దగౌని రమాదేవి శివకుమార్ గౌడ్



శివంపేట /తెలంగాణ పత్రిక10: మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో నూతనంగా ప్రారంభించిన శ్రీ గురు పీఠం దేవాలయంలో బుధవారం పౌర్ణమి సందర్భంగా శ్రీ దత్తాత్రేయ, శ్రీ సాయిబాబా, దేవాలయాలల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు, హెూమము, శ్రీ సాయిబాబా దేవాలయంలో హారతి, వేద పండితుల ఆధ్వర్యం లో వేదమంత్రాలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించబడతాయని శ్రీ గురు పీఠం ఆలయ ట్రస్ట్ పౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగౌని శివ కుమార్ గౌడ్ పత్రికా ప్రకటనలో తెలిపారు. శ్రీ గురు పీఠం ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలుపడం జరిగింది.




### జూలై 07న ఎమ్మార్పి ఎస్ ఆవిర్భావ

## దినోత్సవం ఘనంగా జరుపుకోవాలి...

**ములుగు జిల్లా ఇంచార్జి. చేతాల్ల రమేష్ మాదిగ**

నూగూర్ వెంకటాపురం జూన్ 10 (తెలంగాణ పత్రిక ):- పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వెంకటాపురం మండల కేంద్రం లో మండల అధ్యక్షులు తోకల శివ మాదిగ అధ్యక్షతన అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వెంకటాపురం మండల ఇంచార్జి వావిలాల స్వామి మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ ఉద్యమ చరిత్రను వివరించారు. ఎమ్మార్పి ఎస్ ఉద్యమం ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ వర్గాల ప్రజలకు సాధించి పెట్టిన సంక్షేమ పథకాలను సమాజానికి చేసిన సేవలను గుర్తు చేశారు. అనంతరం జిల్లా ఇంచార్జి చేతాల్లా రమేష్ మాదిగ, తడుగుల విజయ్ మాదిగ మాట్లాడుతూ జూలై 07న ఎమ్మార్పి ఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు జరుకోవాలని అన్నారు. జెండా ఆవిష్కరణ అన్ని వర్గాల ప్రజల తో ఘనంగా నిర్వహించాలని పిలుపు నిచ్చారు.




ఈకార్యక్రమంలో ఎం ఎస్ పి ములుగు జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాం మాదిగ, వెంకటాపురం మండల అధికార ప్రతినిధి వేల్పుల మనోజ్ మాదిగ. గుద్దేటి చంటి మాదిగ, గుగ్గిళ్ల కళ్యాణ్ మాదిగ, కోకిల నాగార్జునమాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## ఊపిరి ఉన్నంత వరకూ ప్రజలకు సేవ చేస్తా

### - జన్మదిన వేడుకలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

కరీంనగర్టౌన్,జూన్10(తెలంగాణ పత్రిక) ఊపిరి ఉన్నంత వరకు ప్రజలకు సేవ చేస్తానని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. మంగళవారం తిమ్మాపూర్ మండలం అల్గునూరు లోని ఉన్నతి కన్వెషన్ లో పార్టీ శ్రేణుల మధ్య ఆయన జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు తుద వరకు శ్రమిస్తానన్నారు. కష్టాల్లో వెన్నంటి ఉంటూ వస్తున్న పార్టీ క్యాడర్ నుకాపాడుకుంటానని, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానన్నారు. చివరి క్షణంలో మంత్రి పదవి రాకపోవడంపై డాక్టర్ కవ్వంపల్లి వ్యాఖ్యానిస్తూ పదవులు శాశ్వతం కాదని, అనుబంధాలేశాశ్వతమన్నారు. మంత్రి పదవి రాలేదని ఎవరూ నిరాశపడవద్దని,ప్రజల ప్రోత్సాహంతో ఆ ప్రయత్నాన్ని కొనసాగిస్తానని, ప్రయత్నించే వారికే విజయంసొంతమవుతుందన్నారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసేందుకు తరలివచ్చిన ప్రజలకు,పార్టీ శ్రేణులకు, అభిమానులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. మాజీ జడ్పీటీసీ, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలన్న తపన గల వారికి పదవులు ముఖ్యం కాదన్నారు. డాక్టర్ గా, ఎమ్మెల్యేగా అందించిన సేవలతో కవ్వంపల్లి సత్యనారాయణ ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని కొనియాడారు. కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ కవ్వంపల్లికి మంత్రిపదవి రాకపోవడం బాధాకరమని, మంత్రిని చేసే బాధ్యత నియోజకవర్గ ప్రజలదేనన్నారు. ఈ వేడుకలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బండారి రమేశ్,నందగిరి రవీంద్రచారి,



గోపగోని బస్వాగౌడ్, ముక్కిస రత్నాకర్ రెడ్డి, ముస్కు ఉపేందర్ రెడ్డి, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు పులి కృష్ణ, మద్రి ఓదెలు యాదవ్, చైతన్య మహేందర్ రెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, గోగూరి నర్సింహారెడ్డి, తమ్మనవేణి రమేశ్ బుధారపు శ్రీనివాస్, ఎస్. కొండల్ రావు, కొత్త తిరుపతిరెడ్డి,చింతల లక్ష్మారెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, గొట్టెముక్కుల సంపత్ రెడ్డి, ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె అయిలయ్య యాదవ్, అలువాల కోటి, పసుల వెంకటి, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి,ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, తాళ్లపల్లి సంపత్ గౌడ్, ఆకుల వెంకన్న,దూలం దేవేంద్ర, రేమిడి తిరుమల్ రెడ్డి,బండారి మల్లేశం, రాములు యాదవ్, ఎలకపల్లి సంపత్, పోలు రాము, రమేష్, మాచర్ల అంజయ్య గౌడ్, ఆశిక్ పాషా, గుజ్జుల రవీంద్ర రెడ్డి, దావు సంపత్ రెడ్డి,కే.మల్లేశం,కంది అశోక్ రెడ్డి, తుర్తి అరవింద్,సాయిరి దేవయ్య, గొల్లెన కొమురయ్య, కోండ్ర సురేశ్, కనకం అశోక్ తోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారీ గజమాలతో అభినందించిన మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి



సంగారెడ్డి జూన్ 10(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..సంగారెడ్డి జిల్లా మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సోపాజి అనంత కిషన్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా సంగారెడ్డి జిల్లా మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి భారీ గజమాలతో ఆయనను అభినందించారు. అనంతరం ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంత కిషన్ తూపాజీ చిన్న వయసు నుంచి కాంగ్రెస్ పార్టీలో పని చేస్తూ చిన్నచిన్న వార్డ్ నెంబర్ నుంచి పైకి ఎదిగి గ్రంథాలయ సంస్థ చైర్మన్ అయినా మల్ల ప్రస్తుతం గవర్నమెంట్ లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గా నియమితులైన అనంతకిసంతోపాజి గారికి అందరూ అభినందనలు తెలిపారు. ఎంతో కష్టపడి పైకి వచ్చినటువంటి తూపాజీకి అన్నివేళలా అందరూ అండగా ఉండాలని సంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యే జగ్గారెడ్డి తెలిపారు ప్రతి విషయంలోనూ సంగారెడ్డిలో అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నటువంటి నాయకుడైనటువంటి అనంత కిషన్ తో పాజి పైకి ఎదగడం తప్ప కిందికి దిగే ఆలోచన ఉండదని ఆయన తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున అందరూ పాల్గొనడం జరిగినది.

## విలేజ్ హెల్త్ శానిటేషన్ న్యూట్రిషన్ కమిటీ సమావేశం



గరిడేపల్లి జూన్ 10 (తెలంగాణ పత్రిక): ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గారకుంట తండా గ్రామంలో విలేజ్ హెల్త్ శానిటేషన్ న్యూట్రిషన్ కమిటీ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ వి నరేష్ మాట్లాడుతూ గ్రామంలోని గర్భిణీ స్త్రీలు సరైన పోషకాహారం తీసుకుంటూ మందులు వాడాలన్నారు మరియు కాన్పులు గవర్నమెంట్ హాస్పిటల్ లో చేయించుకోవాలన్నారు. పిల్లలకు సక్రమంగా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఇంటి పరిసరాల్లో చెత్తాచెదారం లేకుండా మరియు ప్లాస్టిక్ వ్యర్థాలు ,కొబ్బరి బోండాలు, పాత సీసాలు ,పాత గాబులు లేకుండా చూసుకోవాలన్నారు. మురికినీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు డెంగ్యూ మరియు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు దోమలు కుట్టకుండా పుట్టకుండా చూసుకోవాలన్నారు. పోషకాహారం విషయంలో ప్రతి ఒక్కరూ శ్రద్ధ పెట్టాలన్నారు. సమతుల ఆహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ట్రైనీ డాక్టర్ అక్షయ, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, సెక్రెటరీ రమ్య, ఏఎన్ఎం విజయ, ఫీల్డ్ అసిస్టెంట్, ఆశ కార్యకర్తలు భవాని, గర్భిణీ స్త్రీలు గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంటరీ అవార్డును అందుకున్న కొత్తగూడెం త్రీటౌన్ సిఐ శివప్రసాద్ ను అభినందించిన.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



కొత్తగూడెం ఆర్ సి జూన్ 10 (తెలంగాణ పత్రిక ) కొత్తగూడెం:- జూన్ 2వ తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్ నందు జరిగిన తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలలో భాగంగా గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి. చేతుల మీదుగా పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంటరీ అవార్డును అందుకున్న కొత్తగూడెం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ ని ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్, తమ కార్యాలయంలో అభినందించడం జరిగింది. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సమర్థవంతంగా విధులు నిర్వర్తించినందుకుగాను ఇన్స్పెక్టర్ శివప్రసాద్ ఈ అవార్డును దక్కించుకోవడం జరిగింది. పోలీస్ శాఖలో క్రమశిక్షణ,నిబద్ధతతో పనిచేసే అధికారులు,సిబ్బందికి ఎప్పటికైనా ప్రత్యేక గుర్తింపు,గౌరవం లభిస్తుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ కూడా పాల్గొన్నారు.

## మల్లారెడ్డిపల్లిలో ముగిసిన వాలీబాల్ శిక్షణ శిబిరం...

వీణవంక ప్రతినిధి,జూన్ 10( తెలంగాణ పత్రిక):వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో గత నెల రోజుల నుండి జరుగుతున్న వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరం మంగళవారం ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మల్లారెడ్డిపల్లి వాలీబాల్ కోచ్ కర్రె నాని గత నెల రోజుల నుండి వాలీబాల్ క్రీడాకారులకు ప్రతిరోజు ఉదయం,సాయంత్రం మెలకువలు నేర్పించడం జరిగిందని, గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఉత్తమ క్రీడాకారులుగా పేరు ప్రతిష్టలు తీసుకురా వాలని కోరడం జరిగింది. ఈ యొక్క శిక్షణ శిబిరంలో అత్యధిక క్రీడాకారులు 45 మంది పాల్గొనడం జరిగింది. ఈకార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు గోనెల పెద్దలు, గంధం రాజు, శంకర్,గోపి, కిన్నెర శ్యామ్, హరీష్, పవన్, విజయ్, చందు, గణేష్, వినయ్, కేతన్,సాత్విక్,అరవింద్ సాయి, మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాసేవలో...ప్రజా పోరాటాలకు

# మద్దిశెట్టి సామేలు పద్మావతి దంపతులు దూరం

## అధికారమే లక్ష్యంగా పావులు కదుపుతున్న ఎన్సీపీ,ఎన్డీఏ కూటమి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి తో ముఖాముఖి..

సత్తుపల్లి,జూన్10(తెలంగాణ పత్రిక) పోరాటాల పురిటి గడ్డ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ గడ్డకు పోరాటాలకు ఆదివాసి గిరిజన భూములకు ప్రత్యేక ప్రస్థానం ఉంది. ఆ ప్రస్థానంలో మొదలైన మద్దిశెట్టి సామేలు పద్మావతి దంపతుల తొలి అడుగులు గ్రామీణ పేదల సంఘం నాయకులుగా భూధాన్ భూ పోరాటం 2001 నవంబర్ 6 నుంచి 2006 సర్వేనెంబర్ 454/23/71, ఆదివాసి బిడ్డలు గిరిజనులు పడుతున్న కష్టాలు చూసి ఆదివాసి గిరిజన దళిత బిడ్డల హక్కుల కోసం మొదలైన ప్రస్థానం మూడు దశాబ్దాలు గా నిర్విరామంగా కొనసాగిందంటే మద్దిశెట్టి పద్మావతి అనే సాధారణ మహిళ నూరీ పోసిన ధైర్యం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా భర్త అడుగుజాడల్లో ఆమె సాహసోపేత నిర్ణయాలు మద్దిశెట్టి సామేలు ను ఆదివాసీల గల్లీ నుంచి ఢిల్లీ ప్రధానమంత్రి కార్యాలయం వరకు అన్ని తానై నడిపించిన తీరు మహిళా లోకానికే వన్నెతెచ్చిన మద్దిశెట్టి పద్మావతి సామేలు దంపతుల పోరాటం ప్రారంభంలో గిరిజన ఆదివాసి బిడ్డల భూ పోరాటలతో మొదలైన లాటి దెబ్బలు, జైలు జీవితం, భూదాన్ భూముల విషయంలో ప్రాణాలకు తెగించి భూ పోరాటాలు చేసిన ఉద్యమ ప్రతిమ రాజకీయ ఉప్పందలను సైతం నిద్రపోయేలా చేసింది. లక్షలాదిమంది ఆదివాసీ గిరిజన దళిత బిడ్డల కోసం రాత్రింబగళ్ళు నిద్రాహారాలు మాని ప్రాణాలు సైతం లెక్కచేయకుండా స్నేహితులు ఒక్కొక్కరు మరణిస్తున్న వందలాది మంది పోలీసులు మద్దిశెట్టి దంపతులు ఉద్యమం చేయకుండా అడ్డుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ఒక ఆదివాసి గిరిజన బిడ్డల హక్కుల కోసం పోరాడుతున్న ఉద్యమం యోధుడు మద్దిశెట్టి సామేలు పద్మావతి ఉద్యమం మొక్కలోనే తుంచాలని చేయనీ ప్రయత్నం లేదంటే మద్దిశెట్టి దంపతుల పట్టుదల కార్య దక్షిత ఎంత గొప్పదో ఆదివాసి బిడ్డలకు అర్థమైంది. అందుకే మద్దిశెట్టి దంపతులు వెంట లక్షలాది మంది ఆదివాసి గిరిజన దళిత బిడ్డలు నిరంతరం వారి వెంట వెన్నుదన్నుగా నిలిచారు. మద్దిశెట్టి దంపతులు పిలుపునిస్తే రెండు లక్షల మందికి పైగా ఎనిమిది జిల్లాల నుంచి నడిచి వస్తారంటే ప్రభుత్వ పెద్దలకు ముచ్చమటలు పట్టిచ్చేవారంటే వారి సత్తా ఏంటో అర్థమవుతుంది. ప్రజాస్వామ్యంలో రాజకీయ నాయకులను చూసి ఉంటారు. ఆదివాసి గిరిజన బిడ్డల కోసం పురుడుపోసుకున్న ఆ దంపతుల ఔదార్యానికి త్యాగానికి వారు కోల్పోయిన జీవితం దేశ చరిత్రలో ఏ రాజకీయ ఉద్యమ నాయకుడికి కలగనంత నష్టం వాటిల్లింది. భూ పోరాటంలో మద్దిశెట్టి సతీమణి పద్మావతి కి పోలీసులు కొట్టిన దెబ్బలకి బ్రెయిన్ ఆపరేషన్ జరిగింది. దశాబ్ద కాలం నుంచి ఇప్పటికీ మందులు తీసుకోకపోతే ఆమె పూర్తిస్థాయిలో ఆరోగ్యంగా ఉండే పరిస్థితి లేదంటే వారు అనుభవిస్తున్న మానసిక క్షోభ వేల కోట్లు పెట్టిన తీసుకురాలేని సంతోషమైన జీవితం ఆదివాసి గిరిజన బిడ్డల కోసం త్యాగం చేశారు. మద్దిశెట్టి సామేలు సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన ఆయన 17 రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు జాతీయ ముఖ్య పార్టీల నేతలు దేశాన్ని శాసించే ముఖ్య నాయకులతో మద్దిశెట్టికి సంబంధాలు ఉన్నాయంటే ఆయన లక్ష్యం ఆయనను నమ్ముకున్న నాలుగు లక్షల మంది ఆదివాసి గిరిజన బిడ్డల కోసం ప్రాణ త్యాగానికి సైతం వెనకాడని నిప్పులాంటి ఉక్కుమనిషి తుపాకులకు బులెట్లకు సైతం తలవంచని ఆయన ధైర్యం ఆయన ప్రాణాలకు ముప్పు వాటిలిందంటే ఆయన సతీమణి మద్దిశెట్టి పద్మావతి ఆయన కంటే ముందు ప్రాణాలు అర్పించడానికి సిద్ధమయ్యేవారు. ఆదివాసి గిరిజన బిడ్డలకు వేలాది ఎకరాలు భూములు పంచిన మద్దిశెట్టి కుటుంబం ఇకపై ప్రత్యక్ష రాజకీయాలలో రాజకీయ ఉద్దండులతో దేశ రాజకీయాలను శాసించే నాయకులతో ఎన్సీపీ, ఎన్డీఏ, కుటమి జాతీయ నాయకులతో కలిసి ఎన్సీపీ పార్టీ నుంచి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధమవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవర్ దాదా ఆదేశాల మేరకు ఎన్సిపి పార్టీ ఎన్డీఏ కూటమి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో అధికారమే లక్ష్యంగా పావులు కదుపుతున్నట్లు మద్దిశెట్టి క్యాంపు కార్యాలయం నుంచి ఒక ప్రకటన వెలువడింది. మద్దిశెట్టి సామేలు పద్మావతి దంపతుల భూ పోరాటాలు చేసి అప్పటి ప్రభుత్వం మెడలు వంచి వేలాదిమందికి భూములు పంచిన ఘనత మద్దిశెట్టి దంపతులకే దక్కుతుంది, స్వార్థపూరిత రాజకీయాలు



తెలియని మద్దిశెట్టి కుటుంబానికి ఢిల్లీ సెంట్రల్ మినిస్టర్ వాలియా కార్యాలయం నుంచి ఎన్నోసార్లు నామినేట్ పదవులు వరించాయి, అయినా మద్దిశెట్టి కుటుంబాన్ని నమ్ముకున్న నాలుగు లక్షల మంది ఆదివాసి గిరిజన బిడ్డల అభివృద్ధి సంక్షేమం కోసమే నామినేటెడ్ పదవులు వదులుకున్నారు. ఎన్సిపి పార్టీ నుంచి తనని నమ్ముకున్న ఆదివాసీ గిరిజన బిడ్డలకు కీలక పదవులతో పాటు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ఎన్సిపి,ఎన్డిఏ కుటమి ఆధ్వర్యంలో మెజారిటీ అసెంబ్లీ పార్లమెంటు సీట్లు గెలవడానికి అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు, ఢిల్లీ స్థాయిలో ముఖ్య నేతలు ఆదేశాల మేరకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఎన్సిపి పార్టీని ముందుకు తీసుకెళ్తామని తెలియజేశారు. త్వరలో పార్టీ ఎజెండా విధి విధానాలు తెలియజేస్తామని చెప్పారు. కలిసొచ్చే అన్ని వర్గాలను కలుపుకొని పోతామని తెలిపారు,

## కోర్కల్ ఇసుక క్వారీ యజమాన్యం నిర్లక్ష్యానికి లారీ డ్రైవర్ల రాస్తారోకో...





వీణవంక ప్రతినిధి, జూన్ 10( తెలంగాణ పత్రిక):వీణవంక మండల పరిధిలోని కోర్కల్ గ్రామం వద్ద కరీంనగర్ బి జమ్మికుంట రహదారిపై కోర్కల్ ఇసుక రిచ్ యాజమాన్యం నిర్లక్ష్యం తో ఇసుక లారీల లోడు కావడం లేదని, డ్రైవర్లు ఆరోపిస్తూ,యజమానానికివ్యతిరేకంగా నినాదాలు చేస్తూ,జమ్మికుంట బికరీంనగర్ రహదారిపై లారీ డ్రైవర్లు ధర్నాకు దిగారు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని, లారీ డ్రైవర్లకు నచ్చ చెప్పారు.అనంతరం వారు మాట్లాడుతూ..ఇసుక క్వారీ యాజమాన్యం నిర్లక్ష్యంతో రోజులు గడుస్తున్న లోడ్ కావడం లేదని,తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నామని, ఇసుక క్వారీ యజమాన్యం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తురని, జిల్లా అధికారులు, మండల అధికారులు చొరవ తీసుకొని, వెంటనే లోడింగ్ చేయాలని లారీ డ్రైవర్లు ఆవేదనను వ్యక్తపరిచారు.

## సంగారెడ్డి ఆర్టీసీని లాభాల్లోకి తీసుకెళ్లాలి: ఆర్ ఎం



సంగారెడ్డి జూన్ 10 (తెలంగాణ పత్రిక )న్యూస్ ప్రతినిధి:సంగారెడ్డి ఆర్టీసీ డిపోను ఉద్యోగులు లాభాల్లోకి తీసుకెళ్లాలని రీజినల్ మేనేజర్ విజయభాస్కర్ తెలిపారు. సంగారెడ్డి ఆర్టీసీ డిపోను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోకి కూడా ఆర్టీసీ బస్సులను నడుపుతున్నట్లు తెలిపారు. ఆర్టీసీ డిపో ముందుకు నడవాలంటే ప్రతి పల్లె పట్టణాలలో మారుమూల గ్రామాలకు పోయినట్లయితే ఆర్టీసీ మెరుగుపడుతుందని ఆయన తెలపడం జరిగినది. కానీ ప్రతి ప్రజలకు కొన్ని పల్లెలకు రోడ్డు బాగు లేనందున బస్సులు వేయలేకపోతున్నామని ఆయన తెలపడం జరిగినది. రోడ్లు మంచిగా ఉన్నటువంటి ఏరియాలో బస్సులను తప్పకుండా పంపిస్తున్నామని ఆర్ఎం తెలియజేయడం జరిగినది. ఇలాంటి అప్పుడు ఉద్యోగస్తులు ప్రతి ఒక్కరు కష్టపడి ఆర్టీసీని ముందుకు తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం డిపో ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిఎం ఉపేందర్, ట్రాఫిక్ మేనేజర్ సువర్ణ బాయ్ పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధీ చెక్కును అందించిన ప్రభుత్వ విప్...

కోనరావుపేట జూన్ 10 తెలంగాణ పత్రిక రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం శివంగలపల్లి గ్రామానికి చెందిన దూదేకుల దరియా అనారోగ్య కారణంతో ఆసుపత్రిలో చేరి చికిత్స తీసుకోగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 1,50,000 చెక్కును మంగళవారం వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారునికి అందించాడు. ఈ సందర్భంగా దరియా ప్రభుత్వ విప్ కు కృతజ్ఞతలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా నాయకులు ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జూన్ 10. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలో దేవిశ్రీ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో మొగిలిపాక గ్రామం నుండి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు 18 మందికి స్థానిక ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి ఇండ్ల పట్టాలు అందజేసినారు, గ్రామంలోని సైదాబీ కి అందజేసినారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కమిటీ సభ్యులు ముద్ధసాని రామచంద్రారెడ్డి మామిడి సత్తిరెడ్డి పబ్బు ఎల్లయ్య నిశాఖ రెడ్డి యస అంజిరెడ్డి మొగిలిపాక పాపయ్య జ వెంకన్న నరేందర్ చారి మర్ల మల్లేష్ యాదవ్ మరియు లబ్ధిదారులు 18 మంది పాల్గొన్నారు,లబ్ధిదారులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు.



## రైతుల సంక్షేమమే సింగిల్ విండోల లక్ష్యం....

### కోలనూర్ సింగిల్ విండో చైర్మన్ సంకినేని రామ్మోహన్ రావు..

కోనరావుపేట జూన్ 10 (తెలంగాణ పత్రిక): రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు పనిచేస్తున్నాయని కొలనూరు సింగిల్ విండో చైర్మన్ రామ్మోహన్ రావు అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కొలనూరు సింగిల్ విండో పరిధిలోని అర్హత కలిగిన రైతులకు కర్షక మిత్ర లోన్ చెక్కులను పాలకవర్గం అందించారు.ఎరవెల్లి ఆనందం 5లక్షలు,ఆసరి తిరుపతి 4లక్షలు, బొద్దుల మల్లయ్య 5లక్షలు,జవ్వాజి శేఖర్ 4లక్షలు, కచ్చకాయల సత్య 5 లక్షలు, మొండయ్య 6లక్షలు,రాజమల్లయ్య 5 లక్షలు మొత్తం 7 గురు రైతులకు 34 లక్షల రూపాయల చెక్కులను అందించామని తెలిపారు. కొలనూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని రైతులందరూ కర్షక మిత్ర లోన్లను సద్వినియోగం చేసుకోవాలని రామ్మోహన్ రావు కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కాశ వేణి మహేష్, డైరెక్టర్లు గోపాడి జ్యోతి, కాసారపు శ్రీనివాస్,



జలగం సాయికిరణ్,జవ్వాజి దేవయ్య, ఇప్పరాములు, గరుగుల నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు



ఇల్లంతకుంట జూన్ 10 తెలంగాణ పత్రిక :ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు కార్యకర్తలు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు ఉట్కూరి వెంకట రమణారెడ్డి , గుడిసె ఐలయ్య , ఐరెడ్డి మహేందర్ రెడ్డి, పసులవెంకటి ,ఎలుగందుల ప్రసాద్, మహిళ కాం గ్రెస్ అధ్యక్షురాలు వెలిచాల జ్యోతి , మామిడి సంజీవ్ , చిట్టి ఆనందరెడ్డి , సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళ కాంగ్రెస్ నాయకులు, యువజన సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### అంకుస్ పల్లి లో కొనసాగుతున్న

## ఇంటింటి బడిబాట కార్యక్రమం..



వీణవంక ప్రతినిధి,జూన్ 10 ( తెలంగాణ పత్రిక): తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని వీణవంక మండల కేంద్రంలో అంకుస్ పల్లి పరిధిలో మంగళవారం ఇంటింటి బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జూన్ 12 నుండి ప్రారంభం కానున్న విద్యా సంవత్సరంలో బడి బయట పిల్లలను, బడి ఈడు పిల్లలను, ఐదు సంవత్సరాల పైబడిన పిల్లలందరినీ బడిలో చేర్చేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు, వీణవంక ప్రైమరీ స్కూల్ ( బస్టాండ్ ఏరియా) ఆధ్వర్యంలో బడి ఈడు పిల్లలను చేర్పించేందుకు ఇంటింటి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాల పైబడిన పిల్లలందరూ ప్రభుత్వ స్కూళ్లలో ఉచిత విద్య పొందాలని, ప్రభుత్వం అందిస్తున్న విద్యా సదుపాయాలను వినియోగించుకోవాలని, ప్రభుత్వ పాఠశాలల్లో నైపుణ్యం కలిగిన బోధన జరుగుతుందని, నిష్ణాతులైన, శిక్షణ పొందిన ఉపాధ్యాయులు బోధించడం జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ప్రతినిత్యం విద్యార్థుల విద్య అభివృద్ధికై, ప్రజ్ఞాశక్తి అభివృద్ధికై కృషి చేస్తారని, బడి ఈడు పిల్లలను తప్పక ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ ఇంటింటి బడిబాటలో కరీంనగర్ జిల్లా ఉత్తమ టీచర్ గా అవార్డు పొందిన,వీణవంకప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయురాలు రూప,అంకుస్ పల్లి అంగన్వాడి టీచర్ ముద్దెర వినోద, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని మహిళా అదృశ్యం



జహీరాబాద్ ప్రతినిధి జూన్ 10 ( తెలంగాణ పత్రిక )జహీరాబాద్ నియోజకవర్గం చిరాగ్పల్లి పోలీస్ బుచినేల్లీ గ్రామానికి చెందినా సత్వార్ నస్రీన్ తండ్రి సత్వార్ ఖదీర్ వయస్సు 18 సంవత్సరాలు అను ఆమె గత కొన్ని సంవత్సరాల నుండి మతిస్థిమితం లేకుండా పిచ్చి పిచ్చి గా ప్రవర్తించేది తేది 06.06.2025 నాడు ఉదయం 10:00 గంటల సమయంలో వారి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఎక్కడికో వెళ్ళి తిరిగి ఇంటికి రాలేదు గత మూడు నెలల క్రితం కూడా ఇలాగె పోవడంతో చిరగ్పల్లి పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి క్షేమముగా పట్టుకొని వచ్చినారు అని తప్పి పోయిన మతిస్థిమితం లేని మహిళా తల్లి సత్వార్ షబానా పిర్యాదు మేరకు చిరాగ్ పల్లి పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించనైనది అని ఎస్ ఐ చిరాగ్ పల్లి తెలియజేశారు

## ఇళ్ళు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు వరం

### మల్యాల మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి





కొడిమ్యాల జూన్ 10:తెలంగాణ పత్రిక. కొడిమ్యాల మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజలో మాల్యాల మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి వంశికృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పేద ప్రజలకు సొంతింటి కలలు నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం. ప్రతి నిరుపేద కుటుంబానికి కూడు గూడు అందించడమే ప్రభుత్వ లక్ష్యం. పేదప్రజల సొంతింటి కల నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని మల్యాల మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి పేర్కొన్నారు. నిరుపేద కుటుంబానికి కూడు గూడు సమస్య లేకుండా చూడడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణాన్ని వేగంగా ప్రారంభించాలని సూచించారు ప్రతి ఇంటికి 5 లక్షల రూపాయల సహాయం నాలుగు దశల్లో అందించబడుతుందని తెలిపారు. ప్రభుత్వం అందించే ఈ సహాయాన్ని పొందేందుకు ఎలాంటి దళారి వ్యవస్థ లేదా అధికారుల ద్వారా పైరవీ అవసరం లేదని స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణం పురోగతిని బట్టి పారదర్శకంగా నిధులు విడుదల అవుతాయని ఒక్క రూపాయి కూడా ఎవరికి ఇవ్వాల్సిన అవసరం లేదు అని ప్రజలకు భరోసా ఇచ్చారు కొందరు కావాలని తప్పుడు ప్రచారం చేస్తూ డబ్బులు రావని చేస్తున్న ప్రచారాన్ని ఎవరు నమ్మొద్దని కాంగ్రెస్ పార్టీకి ఎక్కడ ఆదరణ వస్తుందని టిఆర్ఎస్ బిజెపి నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు కాబట్టి వారికి తగిన రీతిలో ప్రజలు బుద్ధి చెప్పాలని అన్నారు ఇందిరమ్మ ఇల్లు కట్టుకున్న ప్రతి ఒక్కరికి డబ్బులు వస్తాయని ఎవరు అధైర్య పడవద్దు అని స్థానిక శాసనసభ్యులు మేడిపల్లి సత్యం నాయకత్వంలో లబ్ధిదారులు డబ్బులు వారి అకౌంట్లోనే పడతాయని తెలిపారు. లబ్ధిదారులు అందరూ ఇందిరమ్మ ఇండ్లను తొందరగా పనులు మొదలు చేసి వచ్చే దసరా పండుగ వరకు గృహప్రవేశం చేసుకోవాలని అన్నారు. గత ప్రభుత్వం కేవలం ఇచ్చి నిర్మాణలను తుంగలో త్రొక్కిందని. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదల కళ్ళలో వెలుగులు పంచడానికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టిందని తెలిపారు మండలానికి 444 ఇండ్లు కేటాయించినందుకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వంశీకృష్ణ,ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు పాశం కిషన్ రెడ్డి, నేరెళ్ల అరుణ మోహన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్ రెడ్డి, జంగ మల్లేశం,లింగాల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

### మండలంలో కొనసాగుతున్న

## రెవెన్యూ సదస్సులు

తుర్కపల్లి, జూన్ 10( తెలంగాణ పత్రిక)తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ దేశ్య నాయక్ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు, మల్కాపురం గ్రామాల్లో భూ రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో భూ సమస్యలు ఉన్నరైతులు ఈ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కల్పన ,ఆర్ఐ లు జహంగీర్, రఘు రామారావు, సీనియర్ అసిస్టెంట్ సాలెం, ఎంపీఎస్ఓ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్లు పుండరీకం, రమేష్, కరుణాకర్, స్వరూప, సర్వే శ్రీనివాస్, రికార్డ్ అసిస్టెంట్లు చరణ్ సింగ్, తేజస్విని, రైతులు పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజన పథకం - వండేటప్పుడు, వడ్డించేటప్పుడు పాటించాల్సిన పద్ధతులు & నియమాల పై శిక్షణ కార్యక్రమం



తెలంగాణ పత్రిక/ కొల్చారం/రాష్ట్ర మరియు జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు నేడు కొల్చారం మండలంలోని మూడు కాంప్లెక్స్ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికులకు మరియు ప్రధానోపాధ్యాయులకు మధ్యాహ్న భోజనం వండేటప్పుడు మరియు వడ్డించేటప్పుడు పాటించే పద్ధతులు నియమాలపై శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో శిక్షణ పొందినటువంటి ఉపాధ్యాయులు కాంప్లెక్స్ స్థాయిలో ఈరోజు మధ్యాహ్న భోజన కార్మికులకు మరియు ప్రధానోపాధ్యాయులకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి శ్రీ సత్యనారాయణ రావు గారు మాట్లాడుతూ తూచా తప్పకుండా ట్రైనింగ్లో తెలియజేసిన వంటి సూచనలు పాటించాలని అదేవిధంగా క్రింది సూచనలు తప్పకుండా అనుసరించాలని తెలియజేశారు. మధ్యాహ్న భోజనం వండేటప్పుడు పాటించవలసిన నియమాలు: పాత్రలు: వంట వండే పాత్రలు పరిశుభ్రమైన నీటితో కడిగి ఉండాలి. వంట వండే పాత్రలు శుభ్రంగా ఉండాలి. నీరు: వంటకు వాడే నీరు పరిశుభ్రమైనదై ఉండాలి. బియ్యం: అన్నం వండే ముందు బియ్యాన్ని శుభ్రం చేసుకోవాలి. శుభ్రం చేసిన బియ్యాన్ని పరిశుభ్రమైన నీటితో కడగాలి. కూరగాయలు: వంట చేయడానికి తెచ్చిన కూరగాయలను ముందుగా శుభ్రంగా కడగాలి. కడిగిన తరువాతనే కూరగాయలను తరుగుకోవాలి. తరిగే చాకు/కత్తిపీటను కూడా శుభ్రంగా కడుగుకోవాలి. మూతలు: వంట చేసేటప్పుడు వంట వండే పాత్రల మీద మూతలు వేసుకోవాలి. మూతలు వేయడం వలన చుట్టూ పరిసరాలలో ఉన్న దుమ్ము పడదు, వంట చెరకు (కట్టెలు) లేదా గ్యాస్ ఆదా చేయవచ్చు. ఇంధన ఆదా: వంట పూర్తి అవ్వడానికి 10 నిమిషాల ముందు మంట ఆర్పేసి, పాత్రలోని వేడితో మిగిలిన వంట పూర్తిచేయవచ్చు. దీని వల్ల వంట చెరకు/ఇంధన శక్తి ఆదా అవుతుంది. పరిశుభ్రత: వంట పూర్తి అయిన తరువాత వాడే క్లీనింగ్ క్లాత్‌తో సహా అన్నీ శుభ్రంగా ఉంచుకోవాలి. వంట చేసే వారి పరిశుభ్రత: వంట చేసేవారు చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. వంట చేసేవాళ్ళు గోళ్లు పెంచుకోకూడదు. తలకి క్యాప్, ఆప్రాన్ వేసుకొని వంట చేయాలి. వంట చేసేవారు తలలో చేతులు పెట్టుకోవడం కానీ, ముఖంలో వేళ్లు పెట్టుకోవడం కానీ, దురద పుట్టినప్పుడు గోకడం కానీ చేయకూడదు. ముఖ్య గమనిక: పైన చెప్పిన వాటిలో ఏ ఒక్కటి పాటించకపోయినా వండిన ఆహారం కలుషితం అయిపోతుంది. పిల్లలకు అనారోగ్యం కలగవచ్చు. వడ్డించేటప్పుడు పాటించాల్సిన నియమాలు:గరిటలు: అన్నం, కూర, చారు వడ్డించడానికి వాడే గరిటలు శుభ్రమైనవి, సరైన సైజువి అయి ఉండాలి. అన్నం వడ్డించడానికి హౌసింగ్ గరిట, కూరకి ఒక గరిట, చారుకు గుంట గరిట వాడాలి. మూతల స్థానం: వడ్డించడానికి తీసిన మూతలను శుభ్రమైన ప్రదేశంలో పెట్టాలి. గరిటల స్థానం: వడ్డించిన తరువాత గరిటలను ఎక్కడ పడితే అక్కడ పెట్టకూడదు. వడ్డించేటప్పుడు వాడే గరిటను ఏదైనా ఒక ప్లేటులో పెట్టుకోవాలి. వడ్డించే స్థలం: వడ్డించే స్థలం కూడా పరిశుభ్రంగా ఉండాలి. కీటకాలు: మూతలు తీసిన వంట మీద ఈగలు, దోమలు వాలకుండా జాగ్రత్త తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ పరిధిలోని ప్రధానోపాధ్యాయులు మరియు వంట కార్మికులు మరియు సహాయకులు పాల్గొనడం జరిగింది

## పెంచిన బస్ పాస్ చార్జీలు వెంటనే తగ్గించాలి:పిడి ఎస్‌యూ




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 10: రాష్ట్ర ప్రభుత్వం పెంచిన బస్సు చార్జీలను వెంటనే తగ్గించాలని పిడిఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలో కోట గల్లి నీలం రామచంద్ర భవన్లో నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిసి బస్ పాస్ చార్జీలు 1150 నుండి 1400 ,మెట్రో ఎక్స్ ప్రెస్ లో 1300 నుండి 1600 వరకు దాదాపు 20 శాతం పెంచడం జరిగింది , పెంపు పేద మధ్యతరగతి విద్యార్థులకు ఆర్థిక భారం పడుతుందని, స్కూలు కాలేజీలు ప్రారంభమవుతున్న సందర్భంలో ఇటువంటి నిర్ణయాలు తీసుకోవడం సరైనది కాదని, ఒకవైపు ఫ్రీ బస్సు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూ మరొకవైపు పేద విద్యార్థుల పైన వసూలు చేయడం దుర్మార్గమని అన్నారు. వెంటనే పెంచిన బస్ పాస్ లను బస్సులను తగ్గించాలని డిమాండ్ చేశారు. 12 నుండి ప్రభుత్వ పాఠశాల ప్రారంభమవుతున్న దృష్ట మౌలిక సదుపాయాలు కల్పించాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర పిడిఎస్‌యూ నాయకులు మనోజ్,నిఖిల్, ముక్తశ్రీ,దుర్గాప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో బర్రె మృతి



తెలంగాణ పత్రిక జూన్ 19రాయికోడ్ మండల పరిధిలోని ఇటికేపల్లి గ్రామంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో రైతు దూదేకుల బషీర్ మియా కు చెందిన బర్రె మృతి చెందడం జరిగిందని గ్రామ మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి తెలిపారు. ప్రభుత్వం తరఫున పేద రైతుకు తగిన న్యాయం చేయాలని వారు కోరారు. విద్యుత్ షాక్ కు గురైన బర్రెకు వైద్యం అందించేందుకు వెళ్లిన పశు వైద్య అధికారి పాండే గేదె మృతి చెందినట్లు తెల్పడం జరిగిందని ఆయన అన్నారు

## రాయితీ పై రైతులందరికి విత్తనాలు సరఫరా చేయాలి: చిట్టెం ఆదినారాయణ




నూగూర్ వెంకటాపురం జూన్ 10 ( తెలంగాణ పత్రిక ):– ములుగు జిల్లా మండల కేంద్రంలో రైతు సంఘం మండల జనరల్ బాడీ సమావేశం తోట నాగేశ్వరావు అధ్యక్షతన ఏర్పాటు చేశారు. సమావేశానికి ముఖ్య అదితిగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిట్టెం ఆదినారాయణ హాజరై మాట్లాడుతూ రైతులందరికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీ పై విత్తనాలు పత్తి, వరి, మిర్చి, అపరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నష్ట పోయిన రైతులందరిని ప్రభుత్వం ఆడుకోవాలని అన్నారు. రైతులందరికి సకాలంలో రైతు రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలో ఉన్న ఎరువులు, పురుగు మందుల షాప్లలో నకిలీ విత్తనాలు అమ్మకుండా వ్యవసాయ, రెవిన్యూ అధికారులు తనిఖీలు చేసి రైతులను ఆదుకోవాలని తెలిపారు. అనంతరం మండలంలో నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. అధ్యక్షులులుగా తోట నాగేశ్వరావు, కార్యదర్శి కంటెం సత్యం, ఉపాధ్యక్షులు అంతటి కుమార్, సహాయకార్యదర్శి భోగట విజయ్ కుమార్, కోశాధికారి జొన్నల నాగేశ్వరావు, గా నియమితులు అయ్యారని అన్నారు. మండల కమిటీ సభ్యులు గొంది రమణయ్య, రాములు, ఆనంద్, ముత్తేష్, రంగయ్య, సున్నం నరసింహారావు, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## చెప్యాల గ్రామం కుల సంఘ భవనాలకు స్థలం కేటాయించండి

కొడిమ్యాల జూన్ 10. తెలంగాణ పత్రిక.కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామంలో నేడు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా గ్రామంలోని స్థానిక గుట్ట బోరు రామాలయం వద్ద సర్వే నెంబర్ 319 ప్రభుత్వ భూమి(ఆబాది,పరంబోగు) లో అన్ని కుల సంఘాల భవనాలు నిర్మించుకోవడానికి, స్థలం కేటాయించడానికి అప్పటి గ్రామ పంచాయతీ పాలకవర్గం తీర్మానించిందని తెలియజేస్తూ. అన్ని కుల సంఘాలకు రెవెన్యూ పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ కొడిమ్యాల మండల తహసీల్దార్ కిరణ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ ఎంపీటీసీ పూటప్కారు మల్లారెడ్డి,తాజా మాజీ సర్పంచ్ పూటప్కారి రాజశేఖర్ రెడ్డి, తాజా మాజీ ఉపసర్పంచ్ గుంటి ఎల్లయ్య, మాజీ సర్పంచ్ అక్కపెల్లి రాజేశం, బిజెపి మండల మాజీ అధ్యక్షులు అక్కపెల్లి రవీందర్, పద్మశాలి సంఘం అధ్యక్షులు బుచ్చి రాములు, రెడ్డి సంఘం అధ్యక్షులు నోముల రాంరెడ్డి, మరియు చిర్ర ప్రసాద్, గొర్ల కొమురయ్య, రాజగోపాల్ రెడ్డి, మియాపురం లక్ష్మీనారాయణ,గుగ్గిళ్ళ గంగాధర్, గుగ్గిళ్ళ నాగభూషణాచారి వివిధ సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## తన పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ తీసుకున్న ఉపాధ్యాయుడు

### ఉపాధ్యాయుడిని అభినందించిన మండల విద్యాధికారి

నంగునూరు, జూన్ 10 (తెలంగాణ పత్రిక)ప్రభుత్వ ఉపాధ్యాయుడు తన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పలువురికి ఆదర్శంగా నిలిచాడు. సిద్దిపేట జిల్లా ధూళిమిట్ట మండలం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తన పిల్లలిద్దరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. ఈ మేరకు మంగళవారం నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తన పిల్లలు ఇద్దరినీ చేర్పించారు. సిద్దిపేటకు చెందిన మన్నె హేమచందర్ దూల్మిట్ట మండలం జాలపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్నారు. తన ఇద్దరి పిల్లలైన భరద్వాజ, అమూల్యశ్రీ లను ఇప్పటి వరకు సిద్దిపేటలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో చదివిస్తున్నారు. ఆ పాఠశాలలో అధిక ఫీజులు భరించినప్పటికీ నాణ్యమైన విద్య అందడం లేదని, అధిక ఒత్తిడి తమ పిల్లలను మానసికంగా కుంగదీస్తుందని గుర్తించారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని భావించిన హేమచందర్ బడిబాట కార్యక్రమానికి తాను పని చేసే జాలపల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు మంగళవారం వెళుతూ నర్మెట ఉన్నత పాఠశాలలో చేర్పించారు. తన కుమారుడైన భరద్వాజను ఎనిమిదవ తరగతిలో, కుమార్తె అమూల్య శ్రీ ని ఆరవ తరగతిలో చేర్పించారు. ఈ మేరకు నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాశాఖ అధికారి తగిరెడ్డి దేశిరెడ్డిని కలిసి తన పిల్లలకు అడ్మిషన్ తీసుకున్నారు. స్వయంగా ప్రవేశ పత్రాలను నింపి తన పిల్లిద్దరికీ నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అడ్మిషన్ తీసుకున్నానని హేమచందర్ తెలిపారు. ఈ సందర్భంగా నంగునూరు ఎంఈవో తగిరెడ్డి దేశిరెడ్డి ప్రధానోపాధ్యాయుడు హేమచందర్ ను అభినందించారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా అన్ని ప్రభుత్వ బడుల్లో అడ్మిషన్లు పెంచే లక్ష్యంతో ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ బడిలో విధులు నిర్వర్తిస్తూ తమ పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించడం గర్వకారణంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయంగా ఉంటుందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాల పట్ల ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రజలందరికీ నమ్మకం కలిగినప్పుడే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రైవేటు పాఠశాలల మోజులో పడి తల్లిదండ్రులు డబ్బులను వృథా చేసుకోవద్దని ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని కోరారు.



## నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం స్థల పరిశీలన



నార్సింగి జూన్ 10 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న గ్రామ పంచాయతీ కార్యాలయం భవనం కోసం మంగళవారం ఎంపీడీవో ఆనంద్,పీఆర్ ఏఈ అభినవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఆనంద్ మాట్లాడుతూ భవనం శిథిలావస్థలో ఉందని గతంలో నూతన భవన నిర్మాణం కోసం పై అధికారులకు నివేదిక పంపమని తెలిపారు. ఎంజి. ఎన్ఆర్. ఇజిఎస్ నుంచి 20 లక్షలు రూపాయలు నిధులు మంజూరు అయ్యాయని అన్నారు. వీలైనంత త్వరగా నూతన భవనం నిర్మాణ పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగభూషణం తదితరాలు పాల్గొన్నారు.

## దంచి కొట్టిన వర్షానికి అతలాకుతలమవుతున్న ప్రజలు....





తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ– జూన్ 10 :– అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని కోకస్ మన్నూర్ గ్రామంలో 3 వాడలో శనివారం రాత్రి ఏడు గంటల సమయంలో గాల్పు వర్ష నికి కాలనీవాసులను అతలాకుతలం చేసింది. ఈ గాల్పు బీభత్సానికి నేల నూరిగిన విద్యుత్ స్తంభం.. శనివారం రాత్రి సుమారు 7 గంటల సమయంలో వర్షపు బీభత్యానికి దేవరావు అనే వ్యక్తి ఇంటి పై కప్పు లేచి అమాంతం విద్యుత్ స్తంభం పై పడడంతో శ్యామ్ రావు ఇంటి వద్ద ఉన్న విద్యుత్ విరిగి పోవడం జరిగింది. ఈ వర్షపు బీభత్సహంలో బలమైన ఈదురుగాల్పుల వలన కాలని వాసులు భయభ్రాంతులకు గురయ్యారని స్థానికులకు తెలిపారు..పలు కాలనీవాసుల ఆస్తి నష్టం జరిగిందని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. అంతేకాక విద్యుత్ సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఆ స్తంభం ను తొలగించి కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు...

## డాక్టర్ భూంరెడ్డి పార్టీవదేహానికి నివాళులర్పించిన సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి



కరీంనగర్ టౌన్,జూన్ 10(తెలంగాణ పత్రిక): ఉత్తర తెలంగాణ జిల్లాల పేదలకు వైద్యసేవలందించిన ప్రముఖ వైద్యులు డాక్టర్ భూంరెడ్డి మరణం బాధాకరమని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. కరీంనగర్ లోని భూంరెడ్డి పార్థివ దేహానికి చాడ వెంకటరెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. భూ%శీ% రెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చారు. డాక్టర్ భూ%శీ%రెడ్డి వరంగల్ జిల్లాలో పుట్టి వైద్య విద్యనభ్యసించి కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్ లో సర్జన్ గా వైద్య సేవలు అందించడానికి వచ్చి ఇక్కడే స్థిరపడి ఎంతోమంది పేదలకు వైద్య సేవలు అందించి పేరు ప్రఖ్యాతలుసంపాదించారని,వైద్య వృత్తిలోకి వచ్చే ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచాడని,వైద్య పరంగా ప్రభుత్వ,ప్రైవేట్ కార్యక్రమాలలో పాలుపంచుకొని వైద్య వృత్తిపై,రోగులకు సేవలందించే విధానంపై అందరికీ వివరించేవాడని,వృతి పరంగా జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఎన్నో అవార్డులు అందుకున్నారని,రాష్ట్ర,జాతీయ స్థాయిలో పనిచేశారని,ఆయన 80 ఏళ్ల వయస్సు దాటేంత వరకు కూడా వైద్య సేవలందించిన గొప్ప వైద్యులు భూ%శీ% రెడ్డి అని,అలాంటి డాక్టర్ మృతి చెందడం బాధాకరమని వెంకటరెడ్డి అన్నారు. మృతదేహానికి నివాళ్లర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, బ్రామాండ్లపెల్లి యుగేందర్,బూడిద సదాశివ,నాయకులు చెంచల మురళి తదితరులు ఉన్నారు

## ప్రభుత్వ పాఠశాలలో ఒత్తిడి లేని నాణ్యమైన విద్య

### నంగునూరు ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్

నంగునూరు, జూన్ 10 (తెలంగాణ పత్రిక):ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తామని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించి డబ్బులు వృధా చేసుకోవద్దని, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల మానసిక పరిస్థితికి విరుద్ధంగా బోధన చేయడం వల్ల వారిపై ఒత్తిడి పెరుగుతుందని సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ అన్నారు. మండల కేంద్రమైన నంగునూరులో మంగళవారం ఉపాధ్యాయ బృందంతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలను వివరించారు. ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు పుష్ప గుచ్చాలను అందించి ప్రభుత్వ పాఠశాల గురించి వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల శారీరక మానసిక వికాసానికి అనుగుణంగా బోధన పాటు క్రీడలకు అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల్లో చదివించడం వల్ల ఆర్థికంగా భారం కావడమే కాక విద్యార్థులపై ఒత్తిడి పెరిగి చదువులో వారిపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుబ్బుడు రవీందర్ రెడ్డి, వంశీకృష్ణ, ఏల రాజి రెడ్డి, కన్యాలాల్ , నగేష్, సుశీల, మండల గణేశ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆసుపత్రి కార్మికులు వేతనాల కోసం ఆందోళనలు

కల్లూరు జూన్ 10(తెలంగాణ పత్రిక)మున్సిపల్ పరిధి ప్రాంతీయ వైద్యశాల నందు మంగళవారం ఆసుపత్రి కార్మికులు నల్ల రిబ్బన్లతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ వేము రాంబాబు మాట్లాడుతూ గత మూడు నెలలు గడిచిన కూడా వేతనాలు అందించలేదని చాలీచాలని వేతనాలతో కుటుంబాలు పోషించలేక ఇబ్బందులు పడుతున్నట్లు, అసలే వెట్టి చాకిరిఆపై నెల నెల వేతనాలు అందించకపోవడంతో కుటుంబాలు నడవడం భారంగా మారాయని ప్రతినెల 5వ తేదీ లోపు వేతనాలు అందించి కుటుంబాలను ఆదుకోవాలని నాలుగో నెల నడుస్తున్న కూడా వేతనాలు ఖాతాలలో వేయకపోవడం నిర్లక్ష్యం వహిస్తున్నట్లు ప్రభుత్వం వారి వారి ఖాతాలలో వేతనాలు అందించాలని వేతనాలు ఖాతాలలో వేసే వరకు ప్రతిరోజు నిరసన కార్యక్రమాలను చేపడతామని వేము రాంబాబు తెలిపారు. అనంతరం ప్రాంతీయ వైద్యశాలలో జూనియర్ అసిస్టెంట్ మధుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల నాయకులు దామాల దయాకర్ రావు ఆసుపత్రి కార్మికులు వంశీ ,ప్రమోద్, కృష్ణ, నాగమణి, రమాదేవి, లక్ష్మీప్రసన్న, సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

## పనిచేయని చేతి పంపు

### ఆందోళనలో వీరవెల్లి గ్రామ ప్రజలు



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా: కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాలమండలానికి చెందిన వీరవెల్లి గ్రామం తీవ్రమైన మంచి నీటిసమస్యను ఎదుర్కొంటోంది. ఎండలు మండుతున్న వేళ, గ్రామ స్థులగొంతు తడిపే నీరు కూడా దొరకడం లేదు. ఈపరిస్థితికి ప్రధాన కారణం గ్రామంలో ఉన్న చేతి పంపులు పూర్తిగా పనికిరాని స్థితికి చేరుకోవడమే.గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం సమీపంలో ఉన్న ఎస్సీ కాలనీలోని ప్రధాన చేతి పంపు గత 20 రోజులుగా పాడై ఉంది. గ్రామస్తులు పలుమార్లు స్థానిక అధికారులను కోరినా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. వాస్తవానికి, ఈ చేతి పంపు దాదాపు 30 సంవత్సరాల క్రితం వేసినదిగా చెబుతున్నారు. లోతు తక్కువగా ఉండటంతో వేసవి కాలంలో నీటి స్థాయి పడిపోతే పనికిరాకపోతోంది. ప్రస్తుతం ఈ పంపుపై ఆధారపడి ఉన్న 50 నుంచి 60 కుటుంబాలు తీవ్రమైన నీటి కొరతను ఎదుర్కొంటున్నాయి. "గత 20 రోజులుగా నీటి కోసం మైలలు దూరం నడవాల్సి వస్తోంది. చిన్నపిల్లలు, వృద్ధులు కూడా తాగునీటి కోసం తల్లడిల్లుతున్నారు. ఎన్ని విజ్ఞప్తులు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదు" అంటూ గ్రామస్తులు తమ ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామ ప్రజలు వెంటనే స్పందించి కొత్త చేతి పంపు ఏర్పాటు చేయాలని, లేకపోతే ప్రత్యామ్నాయంగా నీటి సరఫరా ఏర్పాటుచేయాలని కోరుతున్నారు. "ఉన్నతాధికారులు ఎప్పటికైనా మా సమస్యను పట్టించుకుని మాకు తాగునీటి సౌకర్యం అందించాలి" అంటూ వారు విన్నవిస్తున్నారు.వేసవిలో నీటి కొరత మానవ జీవితాలకే ముప్పుగా మారే అవకాశం ఉన్న నేపథ్యంలో, వీరవెల్లి వాసుల సమస్యపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రతి ఒక్కరూ అభిప్రాయపడుతున్నారు.

# వారానికి 90 గంటల పని ఎవరిని ఉద్ధరించడానికి..?




దేశ అభివృద్ధి కోసం ప్రధాని మోడీ వారానికి 100 గంటలు పని చేస్తున్నారని, మోడీలా కాకపోయినా దేశ కార్మిక వర్గం వారానికి 90 గంటలు పనిచేయాలని పిలుపునిచ్చిన 'మహాత్ములు' ఈ దేశంలో తయారయ్యారు. రోజుకు 12 నుంచి 15 గంటలు పని చేస్తే మన ఆర్థిక వ్యవస్థ పది లక్షల కోట్ల డాలర్లకు పెరుగుతుం దని కొందరు వ్యాపారవేత్తలు పనిగట్టుకుని ప్రచారం చేస్తున్నారు. ఆమధ్య కేరళకు చెందిన అన్నా సెబాస్టియన్ అనే యువ చార్టెడ్ అకౌంటెంట్.. పూణేలోని బహుళ జాతి కంపెనీలో చేరిన నాలుగు నెలలకే పని ఒత్తిడిని తట్టుకోలేక అనారోగ్యం పాలై చనిపోయింది. ఉత్తరప్రదేశ్‌లోని ఓ ఫైనాన్స్ కంపెనీలో పని చేసే తరుణ్ సేన అనే వ్యక్తి 45 రోజులు పాటు విశ్రాంతి తీసుకోకుండా పని చేసి మానసికంగా అలసిపోయాడు. చివరకు తనకు ఇచ్చిన టార్గెట్ ఒత్తిడిని భరించలేక బలవర్మరణానికి పాల్పడ్డాడు. అసలు ఉద్యోగులు ఇన్నేసి గంటలు పని చేయగలరా? బలవంతంగా పని చేయించడం తప్పనిసరా? చట్టాలు ఏం చెబుతున్నాయి? అనే విషయాలను పరిశీలి ద్దాం. ఫ్యాక్టరీస్‌చట్టం-1948 ప్రకారంరోజువారీ పనిగంటలు గరిష్టం గా 9 గంటలు. వారంలో పని గంటలు గరిష్టంగా 48 గంటలు. ప్రతి ఐదు గంటలకు అరగంట విరామం కచ్చితంగా తీసుకోవాలి. ఓవర్ టైం అయితే దీనికి ఆదనంగా చెల్లింపులు ఉండాలి. షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్ మెంట్ చట్టం ప్రకారం రోజువారీ పనిగంటలు ఎనిమిది నుంచి పది గంటలు, వారంలో 48 గంటలకు పరిమితం. ఓటీతో కలిపి 50 నుంచి 60 గంటలకు లోబడి ఉండాలి. ఫ్యాక్టరీస్ చట్టం తరహాలోనే తప్పనిసరిగా విరామం ప్రతి ఐదు గంటలకు ఒకసారి ఇవ్వాలి. ఇది ప్రస్తుత చట్టం కాగా లేబర్ కోడ్‌ల పేరుతో పై చట్టాలను కేంద్ర ప్రభుత్వం మార్చివేసింది. మారిన చట్టాల ప్రకారం, లేబర్ కోడ్ రోజువారీ పని గంటలు 12 గంటల వరకూ ఉండొొచ్చని చెబుతున్నది. వారంలో పనిగంటలు 48 గంటలు అంటు న్నది. ఒక త్రైమాసికంలో ఓవర్ టైం 125 గంటల వరకు ఉండొొచ్చని లేబర్ కోడ్‌లలో పేర్కొన్నారు. రోజుకు 8 గంటల పని మాత్రమేనని చట్టాలు చెబుతున్నా, యాజమాన్యాలు లెక్కచేయకుండా 12 నుంచి 15 గంటలు పని చేయిస్తున్నాయి. రోజుకు 12 గంటలు పని చేయిం చవచ్చని చట్టమే చెబితే యాజమాన్యాలు మరింత రెచ్చిపోయి కార్మికు లను దోపిడీ చేస్తాయనేది నిర్వివాదాంశం. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం వందేళ్ల కిందట కార్మిక వర్గం ఎదుర్కొన్న పరిస్థితులను తిరిగి పునరావృతం చేస్తున్నది.

లేబర్ కోడ్‌లలో ఉన్న సారాంశం ఇదే. పని గంటల పెంపును, లేబర్ కోడ్‌ల అమలును వ్యతిరేకిస్తూ 0వ తేదీన దేశవ్యాప్తంగా సమ్మె చేపట్టాలని జాతీయ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. పని గంటలు పెంచడం వల్ల కార్మికుల సమర్థత, నాణ్యత దెబ్బ తింటాయని, దేహానికి విశ్రాంతి తప్పనిసరి అని ప్రపంచ ఆరోగ్య సంస్థ మాజీ ప్రధాన శాస్త్రవేత్త సౌమ్య స్వామినాథన్ వ్యాఖ్యానించారు. ఎన్ని గంటలు పని చేశామన్న దానిపై కాకుండా ఎంత నాణ్యతతో పని చేశామన్న దానిపైనే ఉత్పాదకత ఆధారపడి ఉంటుందని ఆమె అన్నారు. మనం ఎప్పుడు అలసిపోతామనేది మన శరీరం చెబుతుం దని, అలసి పోయినప్పుడు విశ్రాంతి తప్పనిసరి అంటారామె. కోవిడ్ అనేక గుణపాఠాలు నేర్పించినా పాలకులలో మార్పు రాకపోవడం విచారకరమన్నారు. పని గంటల పెంపుకు తాను వ్యతిరేకమని ఆమె ప్రకటించారు. ప్రముఖ ఆర్థికవేత్త ప్రభాత్ పట్నాయక్ తన అభిప్రాయాలు వెల్లడిస్తూ ఒక పథకం ప్రకారం ప్రపంచంలోని వివిధ దేశాల్లో పనిగంటల పెంపుకై తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయని అందులో భారతదేశం కూడా ఒకటని అన్నారు. భారత దేశంలో మంచి ఉద్యోగాలకు కొరత ఏర్పడిందని ఇటీవల అంతర్జాతీయ కార్మిక సంస్థ చేసిన వ్యాఖ్యానాలను ఆయన గుర్తు చేస్తున్నారు. దేశంలో అత్యంత హీనంగా వేతనాలు చెల్లించే ఉద్యోగాలు ఉన్నాయని వాటి గురించి రాజకీయ నాయకులు, వ్యాపారస్తులు పదేపదే మాట్లాడుతున్నారని, అత్యున్నత చదువులు చదువుకొని చాలీచాలని వేతనాలతో సామాన్యమైన ఉద్యోగాలు చేపట్టడం ఏ రకమైన నీతి అని ఆయన ప్రశ్నించారు. ధరల పెరుగు దల, నిరుద్యోగ సమస్య, పని గంటల పెంపు వంటి అంశాలు పరస్పర సంబంధం కలిగినవిగా ఆయన విశ్లేషించారు. పని గంటలు పెరగటం వల్ల 50 శాతం మంది నిరుద్యోగులవుతారు. కోట్లాదిమందికి ఉద్యోగాలు తగ్గిపోవటం వల్ల కొనుగోలు శక్తి తగ్గుతుంది. ప్రజలకు ఆదాయం తగ్గటంతో సరుకులు అమ్ముడుపోక మాంద్యం నెలకొంటుం ది. పరిశ్రమలు మూతపడతాయి. వారానికి 90 గంటల పని వల్ల కార్మికులు, ఉద్యోగులు 10 సంవత్సరాల లోనే అశక్తులై రోగాల బారినపడి పని చేయలేని స్థితికి చేరతారనేది నిపుణుల అభిప్రాయం. తమ లాభాలు మాత్రమే చూసుకునే వారు.. దేశాభివృద్ధిని, ప్రజల ఆరోగ్యాన్ని, ఉపాధిని దెబ్బ తీసే వాదనలు చేస్తున్నారు. వీరిని దేశభక్తులని చేసే వాదనలను తిప్పి కొట్టాల్సిన అవసరం ఉంది.

# 9.14 అగ్రిమెంటు ఏమైంది..?

**- 9 ఏళ్లు దాటినా ఇప్పటికీ పూర్తి కాలేదు**

**- పూలింగు 2.0తో మా భూముల పరిస్థితి ఏమిటి**

**- రాజధాని రైతుల్లో ఆందోళన**

అమరావతి : రాజధాని పరిధిలో ప్రభుత్వం రెండోదశ పూలింగుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో గతంలో భూములిచ్చిన రైతుల్లో ఆందోళన పెరుగుతోంది. 2015లో తమ భూములు తీసుకునే సమయంలో సిఆర్‌డిఎతో చేసుకున్న ఒప్పందం ప్రకారం మూడేళ్లలో ప్లాట్లు, లేఅవుట్లు అభివృద్ధి చేసి ఇవ్వాల్సి ఉందని, ఇప్పటికీ అతీగతి లేదని ఆందోళన చెందుతున్నారు. కనీసం అభివృద్ధి చేసుకుని ఇళ్లు కట్టుకునేందుకు కూడా అనుమతులు ఇవ్వలేదని చెబుతున్నారు. రాజధాని పరిధిలో 2019 అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం అధికారం కోల్పోయే నాటికి మొత్తం 53,748 ఎకరాలు, వాటిల్లో గ్రామాలు, కాలువలు అన్నీ కలిపి 15,166 ఎకరాలు, పూలింగు కింద వచ్చే పట్టా భూమి 38,581 ఎకరాలు, పూలింగుకు ఇచ్చింది 34,094 ఎకరాలు. అనంతరం అభ్యంతరాలు, విచారణ అనంతరం కొంత భూమి కలిసింది. పూలింగు ప్రక్రియ చేపట్టే ముందు 2018 డిసెంబర్ 8వ తేదీన రాజధాని ప్రకటన అనంతరం 2015 జనవరి ఒకటో తేదీన పూలింగు చట్టాన్ని విడుదల చేశారు. చట్టంలో పేర్కొన్న విధంగా సెక్షన్ 43, సబ్ సెక్షన్ 5 ప్రకారం రైతుల నుండి వేర్వేరు ఫారాల రూపంలో భూములు సమీకరించారు. దీని ప్రకారం ఫారం 9.1 పూలింగు భూమి ఎంత అనే ప్రకటన ఇచ్చారు.

9.2 అభ్యం తరాలు, 9.3 అంగీకారం, 9.4 మొత్తం భూమి ఎంతుందనే ప్రకటన, 9.5 ఫారం ప్రకారం విచారణ అనంతరం రాజధానికి ఎంత పరిధిలో ఉందనే ప్రకటన చేశారు. అక్కడ నుండి రికార్డుల పరిశీలన, కలెక్టర్ల ప్రకటన, తీసుకున్న దరఖాస్తుల ఖరారు వంటి వాటికి అనేక ఫారాలు ఉన్నాయి. వీటిల్లో చివరిగా 9.14 అగ్రిమెంటు (జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ) రైతుల నుండి సంతకాలు తీసుకున్నారు.



ఈ ఫారంలోనే రైతుల నుండి సిఆర్‌డిఎకు సంక్రమించిన భూములను ఏమైనా చేసుకుంటామని, అడిగేందుకు వీలులేని విధంగా నిబంధన పొందుపరిచారు. దీంతోపాటే రైతులకు తిరిగి ఇస్తామన్న భూములు నివాస, వాణిజ్య ప్లాట్లను మూడేళ్లలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. 2015 ఫిబ్రవరి 28 నాటికి పూలింగు ప్రక్రియను ముగించారు. అంటే 2018 మార్చి ఒకటి నాటికి రైతుల ప్లాట్లనుపూర్తిగా అభివృద్ధి చేసి ఇవ్వాల్సి ఉంది. 2019 వరకూ అధికా రంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం ఆ మేరకు ఎటువంటి చర్యలూ తీసుకోలేదు.

కొన్ని పనులు చేసినా రైతుల ప్లాట్ల విషయంలో ముందడుగు వేయలేదు. అనంతరం 2019లో జరిగిన ఎన్నికల్లో అధికారం కోల్పోయింది. సుమారు తొమ్మిదేళ్ల తరువాత ఇప్పుడు రెండో విడత పూలింగు అనడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో బహిరంగంగా ప్రకటనలు చేయొద్దని అను కున్నట్లు తెలిసింది. 9.14 అగ్రిమెంటు విషయంలో తమకు న్యాయం జరగలేదని, వైసిపి ప్రభుత్వ హయాంలో రైతులు కోర్టులో పిటిషన్లు కూడా దాఖలు చేశారు. ఈ విషయంపై ఇటీవల కాలంలో రైతులు సమావేశంలో చర్చించినట్లు తెలిసింది.

# కౌన్సిలర్ నుంచి పెద్దల సభ వరకు...

ఏలూరు, ,: ఆంధ్రప్రదేశ్ లో ఖాళీగా ఉన్న ఒక్క రాజ్యసభ స్థానానికి బీజేపీ అభ్యర్థిగా పాకా వెంకట సత్యనారాయణ పేరు ఖరారు చేశారు. ప్రస్తుతం ఆయన ఏపీ బీజేపీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్ గా ఉన్నారు. ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయన పేరు కూడా తెరపైకి వచ్చింది. అయితే అనూహ్యంగా ఆ స్థానం సోము వీర్రాజు దక్కించుకు న్నారు. ఇప్పుడు అదే ప్రాంతానికి చెందిన నేతకు రాజ్యసభ సీటు కేటాయించారు.వైసీపీ రాజ్యసభ సభ్యుడిగా ఉన్న విజయసాయిరెడ్డి రాజీనామా చేయడంతో ఈ ఉపఎన్నిక వచ్చింది. మరో నాలుగేళ్ల వరకూ పదవి కాలం ఉన్న స్థానం కావడంతో ఎవరికి లభిస్తుందో అన్న చర్చ ప్రారంభమయింది. మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డికి అవకాశం కల్పిస్తారని అనుకున్నారు. అయితే రాను రాను ఆయన పేరు వెనుకబడిపోయింది. తమిళనాడు రాజకీయ పరిణామాల రీత్యా.. అన్నామలైను ఏపీ నుంచి రాజ్యసభకు పంపి.. కేంద్ర మంత్రిని చేస్తారని అనుకున్నారు . అలాగే స్మృతి ఇరానీ పేరు కూడా పరిశీలనకు వచ్చింది. కానీ .. చివరికి స్థానిక నేత అయిన పాకా వెంకట సత్యనారాయణకు అవకాశం కల్పించాలని నిర్ణయించారు. వర్గాలకు పార్టీ అవకాశం కల్పించిందని ఆ పార్టీ నేతలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పదవులన్నీ ఒకే ప్రాంతానికి కేటాయిస్తూ ఉండటంతో బీజేపీలోని ఇతర ప్రాంత నేతల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. విజయసాయిరెడ్డి రాజీనామాతో ఏర్పడిన ఖాళీపై తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలు ఆశలు పెట్టుకున్నారు. అయితే బీజేపీ కోటా నుంచి భర్తీ అని తేలటంతో వారు ఆశలు వదులుకున్నారు. ఈ స్థానం నుంచి ఎమ్మార్పీ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పేరును ఇటీవల అమిత్ షా కు సీఎం చంద్రబాబు సిఫార్సు చేసినట్లుగా తెలిసింది. ఇక, రేసులో అన్నామలై, స్మృతి ఇరానీ పేర్లు వినిపించాయి. ఈ ముగ్గురిలో ఎవరో ఒకరు పోటీ చేస్తారని ప్రచారం జరిగినా.. అనూ హ్యంగా పాక వెంకటసత్యనారాయణ పేరుకూటమిఅభ్యర్థిగా ఖరారైం ది. కేంద్రమంత్రి కూడా గోదావరి జిల్లాలకు చెందిన వారే. కూటమిలో భాగంగా వచ్చిన ఎమ్మెల్సీ, రాజ్యసభ కూడా అదే ప్రాంతానికి ఇచ్చారు. ఏపీ బీజేపీ అధ్యక్షురాలు కూడాసాంకేతికంగాఅదే ప్రాంతానికి చెందినట్లు రాయలసీమ నేతల్ని నిర్లక్ష్యం చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఏపీ బీజేపీ అధ్యక్ష పదవి ఆ ప్రాంతానికి ఇచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతానికి ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా పురందేశ్వరి ఉన్నారు. ఆమె స్థానంలో ఇతరుల్ని నియమిస్తారన్న ప్రచారం జరుగుతోంది.

# ఉపాధ్యాయుల సర్దుబాటుకు శ్రీకారం



అనంతపురం:ప్రభుత్వ పాఠశాలల్లో అదనంగా ఉన్న ఉపాధ్యాయులను గుర్తించి కొరత ఉన్నచోట సర్దుబాటు చేయాలని విద్యాశాఖ కమిషనర్ నుంచి మార్గదర్శకాలు వచ్చాయి. ఈ ప్రక్రియ ఆరంభమైంది. కొన్నిచోట్ల విద్యార్థుల సంఖ్య తక్కువగా, ఉపాధ్యాయులు ఎక్కువగా, మరికొన్నిచోట్ల విద్యార్థులు ఎక్కువగా ఉన్నా.. టీచర్లు తగినంతమంది లేరు. దీంతో ఆయా పాఠశాలల్లో బోధన కుంటుపడుతోంది. కొన్ని సబ్జెక్టులకు కనీసం ఒకరూ కూడా బోధించేవారు లేరు. సమస్య పరిష్కరించడానికి విద్యాశాఖ చర్యలు ప్రారంభించింది. కొందరు సర్‌ప్లస్‌లో ఉన్నా విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న పాఠశాలలకు వెళ్లడానికి నిరాకరిస్తున్నారు. అధికారులపై వివిధ రకాల ఒత్తిళ్లు చేసి అక్కడే ఉంటామంటున్నారు. గత సంవత్సరం రాజకీయ ఒత్తిళ్లకు అధికారులు తలొగ్గి సర్దుబాటు సక్రమంగా జరగలేదు. సర్దుబాటు చేసినా ఉపాధ్యాయులు పాత పాఠశాలల్లోనే కొనసాగారు. కొన్నిచోట్ల ఉపాధ్యాయుల కొరత ఉంది. ఆయా పాఠశాలల్లో 585 మంది అవసరం ఉంది. మిగులు ఉపాధ్యాయులను సర్దుబాటు చేసినా 483 మంది అదనంగా ఉంటారు. ఈనెల 9వ తేదీ వరకూ విద్యార్థుల నమోదు సంఖ్యను ఆధారంగా విద్యార్థులు, ఉపాధ్యాయుల నిష్పత్తి ప్రకారం అదనంగా ఉన్నవారిని గుర్తించారు. వారిని మండలస్థాయిలో సర్దుబాటు చేస్తారు. అక్కడా అదనంగా ఉంటే వారిని డివిజన్‌స్థాయిలో సర్దుబాటు చేస్తారు. డివిజన్ స్థాయిలో కూడా మిగిలితే జిల్లాస్థాయిలో సర్దుబాటు చేస్తారు. అయితే కొన్ని పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు స్కూల్ అసిస్టెంట్‌లను ఎస్జీటీలుగా నమోదు చేశారు.

# ప్రధాన జలాశయాల్లో 45శాతం తగ్గిన నీటిమట్టం..

దేశవ్యాప్తంగా ప్రాజెక్టుల్లో నీటిమట్టం వేగంగా తగ్గుతున్నది. కేంద్ర జల సంఘం నివేదిక ప్రకారం.. దేశవ్యాప్తంగా చాలా ప్రధాన జలాశయాల్లో నీటిమట్టంమొత్తం సామర్థ్యంల45శాతం తగ్గింది. మేమధ్య సాధారణకంటే ఎక్కువ రోజులు ఎండలు ఉంటాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ క్రమంలో నీటి సమస్య మరింతపెరిగే అవకాశం ఉన్నది. జలాశయాలు సాగు, తాగునీటి కి కీలకం. అయితే, పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా నీటి వనరులను అప్పటికే అధికంగా ఉపయోగించడం వల్ల నిల్వలు పడిపోయా యి. కేంద్ర జల సంఘం నివేదిక ప్రకారం.. ప్రస్తుతం దేశంలోని 155 ప్రధాన జలాశయాల మొత్తం సామర్థ్యం 18,0 80 కోట్ల క్యూబిక్ మీటర్లుకాగా. ప్రస్తుతం మిగిలింది 8,070 కోట్ల క్యూబిక్ మీటర్ల మాత్రమే. ప్రస్తుత ఉత్తరప్రాంతంలో జలాశయాల నీటిమట్టం మొత్తం సామర్థ్యంలో కేవలం 25శాతం మాత్రమేఉంది. ఇందులో పంజాబ్,హిమాచల్‌ప్రదేశ్, రాజస్థాన్ లో 11రిజర్వాయర్లు ఉన్నాయి. హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్ జలాశయాలోసాధారణం కంటే వరుసగా.. 36శాతం45శాతానికి నీటి నిల్వ పడిపోయి ంది. అలాగే, పశ్చిమ ప్రాంతంలోని జలాశయాల్లో నీటిమట్టం సామర్థ్యం 55శాతం, మధ్యప్రాంతంలో 49శాతం, తూర్పు ప్రాం తంలో 44శాతం నిల్వలు మాత్రమే మిగిలాయి. జలాశయాల నుంచి నీటిని ఎక్కువగా వ్యవసాయానికి ఉపయోగిస్తున్నారు.



ఈ క్రమంలో జలాశయాల్లో నీటిమట్టం తగ్గ డంతో రబీ,ఖరీఫ్ మధ్య సాగయ్యే పంటలను ప్రభావితం చేయ నున్నది. దేశంలోని 20నదీ పరీవాహక ప్రాంతాలలో..14నదీ పరీవాహక ప్రాంతాలలోవాటి సామర్థ్యంతో పోలిస్తే సగం కంటే తక్కువ నీటి నిల్వలు ఉన్నాయి.

# ఎరువులకు బారులు తప్పేనా?

అమరావతి: నాగార్జునసాగర్, పులిచింతల ప్రాజెక్టులు నిండటంతో గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో ఖరీఫ్ సీజన్ పంటలకు సాగునీటి భరోసా లభించింది. కాలువలకు నీటిని విడుదల చేస్తుండటంతో రైతులుపంటల సాగులో నిమగ్నమయ్యారు. పల్నాడులో ఇప్పటికే పత్తి పంట సాగు చేయగా వరి పంట ఇప్పుడు సాగు చేస్తున్నారు. మొక్కజొన్న సాగు ఊపందుకుంది. మిర్చి నారు సిద్ధం చేసుకున్న రైతులు నాట్లు వేస్తున్నారు. కృష్ణా పశ్చిమ డెల్టాలో వరి పంట ఇప్పటికే సాగయింది. సకాలంలో డెల్టాలో కాలువలకు నీటిని విడుదల చేయడంతో రైతులు వెద పద్ధతిలో సాగుచేశారు. ఆయకట్టు చివరి భూముల రైతులు లోతట్టు ప్రాంతంలో నాట్లు వేశారు. సాగర్, డెల్టా కాలువల కింద పూర్తి ఆయకట్టు సాగులోకి వస్తుండటంతో ఎరువుల వినియోగం పెరుగుతుంది. అందుకు అనుగుణంగా వ్యవసాయశాఖ అవసరమైన ఎరువులను అందుబాటులోకి తేవడానికి వెంటనే అప్రమత్తం కావాలి. గత




అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఎరువుల దుకాణాల వద్ద జనం బారులుదీరే పరిస్థితి తలెత్తకుండా యంత్రాంగం మేల్కొనాల్సి ఉంది. గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాలో వరి, మిర్చి, పత్తి, మొక్కజొన్న పంటలు ఎక్కువగా సాగు చేస్తారు.

# మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి జన్మదిన వేడుకలు

హుజురాబాద్ జూన్ 10 (తెలంగాణ పత్రిక) స్థానిక జమ్మికుంట గాంధీ చౌరస్తా లో మున్సిపల్ తాజా మాజీ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి జన్మదిన వేడుకలు జిల్లా యూత్ కాంగ్రెస్ తేలకుంట్ల ప్రశాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపల్ పరిధిలో వైస్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి మున్సిపల్ పరిధిలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని, తనదైన శైలిలో ఎన్నో అవగాహన కార్యక్రమాలు స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు చేశారని అలాంటి మంచి మనసున్న వ్యక్తి దేశిని స్వప్న కోటి అని ఇలాగే మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆ భగవంతుడి ఆశీస్సులు ఆయనపై ఉంచి రానున్న కాలంలో మంచి పదవులు రావాలని కోరుతున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు బొమ్మకంటి సందీప్ హుజురాబాద్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దౌలత్ పాషా



హుజురాబాద్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ పంజాల అజయ్ మరియు మధు సుధీర్ తేజ రాకేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి జనరల్ సెక్రటరీగా సత్తుపల్లి ఎమ్మెల్యే

సత్తుపల్లి, జూన్ 10 (తెలంగాణ పత్రిక)బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్న మన సత్తుపల్లి నియోజకవర్గం ఆడబిడ్డ సత్తుపల్లి నియోజకవర్గం శాసన సభ్యురాలు, మన ప్రియతమ నాయకురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కి టిపిసిసి జనరల్ సెక్రటరీగా ఎన్నికైనందుకు సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కమిటీ హర్షం వ్యక్తం చేసింది. భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరుపున ఏఐసీసీ రాహుల్ గాంధీకి, మల్లికార్జున ఖర్గేకి, కేసి వేణుగోపాల్ కి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, పిసిసి కీ మహేష్ కుమార్ గౌడ్ కి, మీనాక్షి నటరాజన్ కి, రాష్ట్ర మంత్రివర్యుల అందరికి ముఖ్యంగా జిల్లా



మంత్రి బట్టి, పొంగులేటి, తుమ్మలకి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.

# భూ భారతి చట్టం భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

పెనుబల్లి, జూన్ 10 (తెలంగాణ పత్రిక) భూ భారతి చట్టం ద్వారా అనేక భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. పెనుబల్లి మండలం, మండాలపాడు గ్రామం లో మంగళవారం జరిగిన రెవిన్యూ సదస్సు కార్యక్రమం లో ఎమ్మెల్యే రాగమయి దయానంద్ పాల్గొన్నారు. అలాగే భూ భారతి చట్టం - 2025 లో భాగంగా కాకర్లపల్లి గ్రామంలో సత్తుపల్లి ఎమ్మార్వో ఆధ్వర్యంలో జరుగుతున్న రెవిన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా ఇక నుండి భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం జరిగిందని చెప్పారు.గతం లో ఆఫీస్ లు చుట్టూ తిరిగిన మీకు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్న భూ భారతి చట్టం ద్వారా అనేక సమస్యలు పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. భూ భారతి చట్టం తీసుకువచ్చిన మన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రి బట్టి కి, పొంగులేటి కి, తుమ్మల కి , ఇతర రాష్ట్ర



మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్డీవో, తహశీల్దార్, ఆర్ ఐ, రెవిన్యూ అధికారులు, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, పెనుబల్లి మండల, మండలపాడు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# పోతిరెడ్డిపల్లి లో భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి..

సంగారెడ్డి మే 10 (తెలంగాణ పత్రిక) న్యూస్ పర్నిది.... సంగారెడ్డి మండలంలోని పోతిరెడ్డిపల్లి లో భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టం తీసుకొచ్చిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూర్ణ శంకర్ రెడ్డి తెలిపారు. భూభారతి చట్టం ద్వారా అనేక భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని గ్రామాలలో జరిగిన రెవెన్యూ సదస్సు లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ముబారక్ చట్టం 2025 లో భాగంగా గ్రామాల్లో భూభారతి చట్టం ద్వారా గతంలో ఆఫీసుల చుట్టూ తిరిగేవారు. ప్రస్తుతం ఏ ఆఫీసర్ టు తిరగకుండా విలేజ్ లోనే అప్లికేషన్ ఇస్తే యధావిధిగా పనులు అయిపోతాయని ఆయన తెలపడం జరిగినది. ఇలాంటి అప్పుడు రైతులందరూ భూ సమస్యలు ఏమున్నా పరిష్కరించుకోవాలని ఆయన తెలపడం జరిగినది. పోతిరెడ్డిపల్లి రైతు వేదిక వద్ద భూభారతి



గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహించారు భూ సమస్యలను రికార్డులు వద్ద తీసుకొచ్చారు సత్తూరమే భూ సమస్యలను కృషి చేస్తామని తాసిల్దార్ జయరాం నాయక్ స్పష్టం చేశారు.

# తెలంగాణ రాష్ట్రంలో కురుమ గోళ్ళలకు తీవ్ర అన్యాయం

**- కాంగ్రెస్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి మంత్రి పదవి ఇవ్వాలి**

హుజురాబాద్ జూన్ 10 (తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్రంలో బీసీ సామాజిక వర్గానికి పెద్ద పీఠం వేస్తున్నాం అని చెప్తున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పడానికి తప్ప బీసీలకు మాత్రం ఎటువంటి న్యాయం చేయడం లేదు దానికి నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రివర్గ విస్తరణలో కురుమ గొల్లలకు మంత్రి పదవి కేటాయించకపోవడమే కారణం తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగినటువంటి రెండవ బీసీ సామాజిక వర్గం కురుమగోల్ల కులం అలాంటి కులానికి మంత్రి పదవి ఇవ్వకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వంనికి సిగ్గుచేటు అని ఒక ప్రకటనలో కొమ్ము నరేష్ కురుమ గొల్ల గొర్రెల పెంపకం దారుల సహకార సంగం సెక్రెటరీ జమ్మికుంట తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నాడు తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సమితి కెసిఆర్ అధికారంలో ఉన్న రోజున కురుమలకు గొల్లలకు మంత్రి పదవి ఇచ్చి గొర్లను యూనిట్లు కేటాయించి ఒక నూతన ఉరవడికి శ్రీకారం చుట్టింది అలాంటి కుర్మలకు విడుదలవారీగా రావాల్సిన గొర్ల యూనిట్ల స్కీముని ఇవ్వకపోవడమే కాకుండా ఈరోజు మంత్రి



పదవి కేటాయించకపోవడం కూడా కురుమలపై గొల్లలపై ఈ ప్రభుత్వానికి కక్షపూరితమైనటువంటి ఉరవడిగా అని చెప్పవచ్చు. కాంగ్రెస్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి వెంటనే మంత్రివర్గ విస్తరణలోకి తీసుకొని ఒక మంత్రి పదవి కేటాయించాలని డిమాండ్ చేశారు .లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా కురుమగుల్ల బిడ్డలు ఏకమై రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో కురుమ గొల్లబిడ్డల కులం ద్వారా నిరసనలు కార్యక్రమాలు చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జింకిరి రమేష్, తనుగుల రాకేష్, నీలం సిద్దు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి జన్మదిన వేడుకలు

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కుమార్.**

హుజురాబాద్ జూన్ 10 (తెలంగాణ పత్రిక)ఇల్లందకుంట మండల కేంద్రంలో హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో డీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ మాట్లాడుతూ... కరీంనగర్ జిల్లా పార్టీ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదినం సందర్భంగా ఇల్లందకుంట మండల పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, వారి జన్మదినం సందర్భంగా శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక అర్చన చేపించి, కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.కవ్వంపల్లి సత్యనారాయణ డిసిసి అధ్యక్షులుగా, ఎమ్మెల్యేగా ఒక వైపు పార్టీ బలోపేతంలో కీలకంగా పని చేస్తూ, ప్రజా ప్రభుత్వంలో వినూత్నంగా పార్టీ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్న నాయకుడు కవ్వంపల్లి సత్యనారాయణ అని తెలిపారు. మానకొండురు నియోజకవర్గంలో వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. మొదటిసారి గెలిచిన కవ్వంపల్లి సత్యనారాయణ . "ఎమ్మెల్యే ఆన్ వీల్స్" పేరుతో కొత్త కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా తన నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా పరిష్కరిస్తున్నారు.ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమానికి



గానూ ప్రత్యేక వాహనాన్ని సిద్ధం చేసుకున్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పర్యటిస్తూ. అక్కడి అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహిస్తు ప్రజల నుంచి ప్రత్యక్ష ఫిర్యాదులు స్వీకరిస్తున్నారు. రేషన్ షాపులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, స్కూళ్లను తనిఖీ చేస్తున్నారు. అధికారులతో సమావేశమై తక్షణ చర్యలు తీసుకుంటూ నిత్యం ప్రజా సేవలో నిమగ్నమయ్యారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కనుమల్ల సంపత్, పెద్ది శివ, గంగారపు మహేష్, వంగ రామకృష్ణ, బొమ్మ శ్రీనివాస్, కురిమిండ్ల చిరంజీవి, సింగిరెడ్డి గోపాల్, ఎండి లాల్ మహమ్మద్, ఎడ్ల కిషన్, గొడిశాల పరమేశ్వర్, మూడెత్తుల మల్లేష్, మర్రి వీరారెడ్డి, భోగం సాయిరాం, గురుకుంట్ల స్వామి, కంచర్ల రవి, గూడెపు ఓదెల, ఆరే రమేష్ రెడ్డి, రెడ్డి సారంగం, భోగం చిరంజీవి, రేణికుంట్ల రవీందర్, మారపెల్లి వంశీ, భోగం పృథ్వి, మారపల్లి రమేష్, దంశాని రమేష్, కొత్తూరు రాజేందర్, పి విజయ్, జక్కు కుమారస్వామి, జలేందర్ రెడ్డి, రాంబాబు, ఎం రాజు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మాన్ని, సంస్కృతిని, సమాజాన్ని సంరక్షించిన వీరుడు చత్రపతి శివాజీ...

**- ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత గ్రామ వికాస ప్రముక్ జిన్నా సత్యనారాయణ రెడ్డి**

కరీంనగర్ టౌన్, జూన్ 10(తెలంగాణ పత్రిక)హిందూ ధర్మాన్ని, హిందూ సంస్కృతిని , హిందూ సమాజాన్ని సంరక్షించిన వారిలో అగ్రగన్యుడిగా పేరు గాంచిన వీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని, క్షత్రియ రాజులందరికీ అధిపతిగా శివాజీ నీ కీర్తించారని , ఆ క్రమంలోనే చత్రపతి బిరుదులు ప్రధానం చేశారని , చక్రవర్తి అయిన శివాజీ మహారాజ్ పట్టాభి శక్తుడైన జేష్ట శుద్ధ త్రయోదశి నాడు హిందూ సామ్రాజ్య దినోత్సవాన్నిజరుపుకుంటున్నామని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ తెలంగాణ ప్రాంత గ్రామ వికాస ప్రముక్ జిన్నా సత్యనారాయణ రెడ్డి తెలిపారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కరీంనగర్ నగర శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలోని వైశ్య భవన్లో హిందూ సామ్రాజ్య దినోత్సవం ప్రోగ్రాం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య వక్త హాజరైన ఆయన మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేక దినోత్సవాన్ని హిందూ సామ్రాజ్య దినోత్సవం గా ఎందుకు జరుపుకుంటున్నామో తెలుసుకోవాలంటే ప్రతి ఒక్కరికి శివాజీ పట్టాభిషేకానికి ముందు,తర్వాత చరిత్ర తెలియాలన్నారు. మొగలులు, నిజాములు, ఆదిల్ షా ల పాలన లో భారతీయులు , ప్రత్యేకించి హిందువులు మహిళల అత్యాచారాలు, భయంకరమైన ఊచకోతలను, విధ్వంసాలను చవిచూశారని తెలిపారు. బలవంతపు మతమార్పిడులు, వనరుల దోపి డి , భూముల ఆక్రమణ, దేవాలయాల ధ్వంసం , సాంస్కృతిక స్థలాల విధ్వంసం,ఇస్లామిక్ షారియా చట్టం అమలు అప్పటి భారత దేశంలో ఎక్కడ చూసినా సర్వసాధారణ మై పోయిన దృశ్యాలేనన్నారు.భారతదేశంలోని అత్యధిక భూభాగం దురాక్రమణదారుల చేతిలోకి వెళ్లిపోయి , హిందువులు సమస్తం కోల్పోయిన సందర్భమది,తమ సామర్థ్యం, తమ బలం , తమ ధర్మ మార్గం అన్నింటి పైన నమ్మకం కోల్పోయిన హిందువులలో ఆత్మస్థైర్యాన్ని నింపిన ఏకైక నాయకుడు చత్రపతి శివాజీ మహారాజ్ అన్నారు. హిందూ అస్తిత్వంతుడిచిపెట్టుకుపోతుందన్న దశలో శివాజీ నేతృత్వంలో మరాఠా సామ్రాజ్యం నిలబడిందన్నారు. బలమైన శత్రువులను సైతం ఓడించి హిందువు నిలబడగలడు చత్రపతిగా సామ్రాజ్యాన్ని ,పరిపాలించగలడు అని శివాజీ నిరూపించారని తెలిపారు. ముస్లిం దురాక్రమణదారుల పాలనను అంతం చేసి , హిందూ సామ్రాజ్యాన్ని పరిరక్షించడమే లక్ష్యంగా శివాజీ మహారాజ్ స్థాపించిన సామ్రాజ్యపు లక్ష్యం కొనసాగిందన్నారు. భారత చరిత్రను ఇస్లామికరించే ప్రయత్నాన్ని తిరగరాసింది శివాజీ యే న న్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ హిందువుల ఆత్మగౌరావా న్ని, సంస్కృతిని పునరుద్ధరించారని తెలిపారు. ఏ దేశం నుంచైనా దాని సాంస్కృతిని , ధర్మాన్ని తొలగించడం సాధ్యం కాదని , ఆత్మగౌరవాన్ని తొలగించడం అసాధ్యమన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ మనకు నేర్పింది ఏమిటంటే. విదేశీ దురాక్రమ దారులు మన ఆత్మగౌరం మీద దాడి చేస్తే మనం కచ్చితంగా స్పందించాలి , బానిసత్వపు



సంకెళ్లను తుడిచివేయాలి, మన ఆత్మ గౌరవాన్ని పునరుద్ధరించుకోవాలి. అందుకే శివాజీ మహారాజ్ మనకు ఆదర్శం , హిందూ ధర్మాన్ని పరిరక్షించడానికి తను చేసిన కృషి వల్లనే ఆయన మనకు ఎప్పుడూ గుర్తుండిపోతారని తెలిపారు. శివాజీ అంటే పరాక్రమం, వీరత్వం , యోజన , ధర్మబద్ధ పరిపాలన, సాహసం , ధైర్యం, శక్తి , బుద్ధి, అసాధారణ నాయకత్వమన్నారు.శివాజీ తను జీవించి ఉన్న కాలం లోని అనేకమంది వీరులకు సాటి రాజులకు ప్రేరణ, అది నేటికీ కూడా అనేక దేశాల వారికి శివాజీ ఆదర్శం, అది వియత్నాం లాంటి దేశాలకు కావచ్చు లేదా ఇజ్రాయిల్ లాంటి దేశాలకు కావచ్చు అన్నారు. శివాజీ గొప్ప శిష్యుడుగా కూడా కనబడతారని, అతనికి మొదటి గురువు తన తల్లి అయిన జిజియా మాత, శారీరక రాజకీయ యుక్తులను నేర్చుకున్నవి దాదాబాయి కొండదేవ్ దగ్గర, ఆధ్యాత్మిక మైన విషయాలను మర్ధరామదాసు,భక్తతుకారం వద్ద నేర్చుకొని తన దైన శైలిలో హిందూ ధర్మానికి కొత్త జీవాన్ని ఇచ్చిన మహోన్నత వ్యక్తి చత్రపతి శివాజీ మహారాజ్ అని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. కష్టపడి రాజ్యాన్ని కేవలం ఒక ధర్మకర్తగా కాషాయ ధ్వజానికి ప్రతినిధిగా పరిపాలన కొనసాగించి తనకంటూ ఏమి ఆలోచించని స్వార్థం లేని గొప్ప మహా నాయకుడు చత్రపతి శివాజీ. అని, సంపాదించుకున్న స్వరాజ్యాన్ని తన గురువైన సమర్థ రామదాసు చరనాల వద్ద తృణప్రాయంగా సమర్పించిన గొప్ప త్యాగమూర్తి శివాజీ అన్నారు. ప్రధానంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రతి ఏటా జరిపే ఆరు విశిష్ట పండుగలలో హిందూ సామ్రాజ్య దినోత్సవం కూడా ఉంటుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు..ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా పారా ఒలింపిక్ పతక విజేత జాతీయ అవార్డు గ్రహీత వన్నెల అంజనా రెడ్డి మాట్లాడుతూ నేటి దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తున్న అనేకమంది నాయకులకు శివాజీయే ఆదర్శమని, మొన్న జరిగిన ఆపరేషన్ సింధూర్ వెనుక శివాజీ యుద్ధ రణ తంత్రమే దాగి ఉందన్నారు. ఈ ప్రోగ్రాం లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కరినగర్ విభాగ్ సహ సంఘచాలకులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, జిల్లా సంఘచాలక్ . సిఏ దుర్శెట్టి నిరంజనాచారి, నగర కార్యవాహ చామ మహేశ్వర్ మరియు ఇతర కార్యకర్తలు, నగర పుర ప్రముఖులు పాల్గొన్నారు

# ఈవీఎం గోదాంను పరిశీలించిన జిల్లా కలెక్టర్

నిర్మల్ జిల్లా:- ప్రతినిధి జూన్ 10 తెలంగాణ పత్రికఈవీఎంల భద్రతను పర్యవేక్షిస్తూ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం ఉదయం కలెక్టరేట్ సమీపంలోని ఈవీఎం గోదామును రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు.గోదాములో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును కలెక్టర్ సమీక్షించారు. భద్రతా పరంగా ఎలాంటి లోపాలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పోలీస్ సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని



సూచించారు.ఈవీఎంల భద్రత, లాజిస్టిక్ ఏర్పాట్లు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు.ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరిపల్లి శ్రావణ్ రెడ్డి, సిరికొండ రమేష్, గంద్రత్ రమేష్, హైదర్, మజర్, ప్రశాంత్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు గజానంద్, ఈడిఎం నదీమ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రామానుజవరంలోభూభారతి రెవెన్యూ సదస్సులో హాజరైన ఆర్డీవో

తల్లాడ, (తెలంగాణ పత్రిక)జూన్-10 ఖమ్మం జిల్లా తల్లాడ మండల పరిధిలో రామనజవరం గ్రామంలో భూభారతి చట్టం అవగాహన సదస్సులో ఆర్డీవో ఎల్,రాజేంద్ర గౌడ్ ప్రజలకు వివరించారు భూభారతి కీలక అంశాలు అయిన రిజిస్ట్రేషన్. మ్యుటేషన్. ప్రక్రియ వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్. మ్యుటేషన్. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్. ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమికి మ్యుటేషన్. సాదా బైనామాల క్రమబద్దీకరణ. పట్టాదారు పాస్ పుస్తకాలు. గ్రామ రెవెన్యూ రికార్డులు. రికార్డుల నకలు పొందడం ఎలా అనే విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించారు ఇందులో తల్లాడ తహసిల్దార్ వంకాయల సురేష్ కుమార్ మాట్లాడుతూ, భూమి హక్కు ఉండి రికార్డులో లేనివారు హక్కులు రికార్డులో నమోదు చేయించుకోవడానికి రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేశామన్నారు, పెండింగ్ పిటిషన్లపై రెవెన్యూ డివిజనల్ అధికారి జిల్లా కలెక్టర్లు దరఖాస్తులు పరిశీలించి నిర్ణయం తీసుకుంటారు అని తెలియజేశారు. గ్రామంలోని రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు.

# రెవెన్యూ సదస్సులు రైతులకు వరం...

**- డిప్యూటీ తాసిల్దార్ జ్యోతి:**



సోన్ మండల ప్రతినిధి జూన్ 10 రెవెన్యూ సదస్సుల్లో భాగంగా మంగళవారం మండలంలోని న్యూ వెల్మల్ గ్రామంలో రెవెన్యూ సదస్సును డిప్యూటీ తాసిల్దార్ జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని రైతులు ఎలాంటి భూ సమస్యలు, తగాదాలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సుల్లో భూభారతి చట్టం ద్వారా అనేక సమస్యలకు పరిష్కారాలు దొరుకుతున్నాయని ఆమె అన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ అల్మాన్, జూనియర్ అసిస్టెంట్ గంగా కిషన్ సిబ్బంది నరేష్, రాజు మాజీ సర్పంచ్ రాజేశ్వర్ పాల్గొన్నారు.

# రేగుల గండి ఆదివాసి గ్రామానికి కరెంట్ ఏర్పాటు చేయాలి





**- స్థానిక ఏఈకి వినతి పత్రం అందించిన గ్రామస్తులు**

పినపాక,, జూన్ 10( తెలంగాణ పత్రిక)రేగుల గండి గ్రామానికి కరెంటు లేక అంధకార్యలో జీవిస్తున్నారని గత ప్రభుత్వాలు నేటి ప్రభుత్వాలు ఆ గ్రామానికి కరెంటు కల్పించాలని గ్రామస్తులు ఎన్నోసార్లు అధికారులకు విన్నవించుకున్నారని సిపిఎం మండల కార్యదర్శి సత్ర పల్లి సాంబశివరావు అన్నారు. మంగళవారం మణుగూరు కరెంటు ఏఈ కి సోలార్ కరెంటు వద్దని శ్వాసస్థ పరిష్కారానికి కరెంటు ఏర్పాటు చేయాలని గతంలో సోలార్ లైట్లు ఏర్పాటు చేసి ఫలితం లేదని అది కరాబై ఎవరు పట్టించుకున్న పాపాన కూడదన్నారు. ఇప్పటికైనా శ్వాసతో కరెంటు ఏర్పాటు చేసి రేగుల గండి ఆదివాసి 66 కుటుంబాలకు న్యాయం చేయాలని వారి పిల్లల చదువుకు గాని మరి ఇతర ఏ అవసరానికైనా కరెంటు ఎంతో అవసరమని ఈ సమస్యను పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని అన్నార. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గుండి భీమయ్య గుండి రమేష్. కారం జోగయ్య మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల లొల్లి కారంపొడితో దాడి

వర్ధన్నపేట, జూన్ 10 (తెలంగాణ పత్రిక) వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం తూర్పు తండా గ్రామ పంచాయతీకి చెందిన భానోత్ వినోద ఇటీవల గ్రామానికి 4 ఇందిరమ్మ ఇల్లు వచ్చాయని, అందులో తన పేరు రాలేదని ఇందిరమ్మ ఇండ్ల ఇంచార్జ్ బానోతు యుగేందర్ ను అడిగారన్నారు. ఎంత అడిగినా తాను సరైన సమాధానం చెప్పకపోగా ఇల్లు రాకుండా చేస్తా అని బెదిరించారన్నారు. దీంతో బాధితురాలి కుమార్తె వసంత (19) తన చెరవాణీలో ఆ దృశ్యాన్ని మొత్తం రికార్డు చేసింది. అది మనసులో పెట్టుకున్న యుగేందర్ కుటుంబ సభ్యులు బోరింగ్ వద్ద నీళ్లు పట్టుకుంటున్న భాధితురాలి పై, ఆమె కూతురి పై దాడికి దిగారన్నారు. రికార్డింగ్ ఎలా చేస్తారు.. అంటూ బూతులు తిడుతూ కంట్లో కారం చల్లి మూకుమ్మడిగా దాడి చేశారని, రాళ్లతో బాధితుల పై దాడి చేయడంతో సదరు ఇందిరమ్మ ఇండ్ల ఇంచార్జ్, వారి కుటుంబ సభ్యులైన తల్లి సీతమ్మ భార్యల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై ప్రవీణ్ తెలిపారు

# అన్నారం షరీఫ్ లో ఎటువంటి అనుమతులు లేకుండా రాగడి మట్టిని తరలిస్తున్న అక్రమార్కులు





వర్ధన్నపేట, జూన్ 10 (తెలంగాణ పత్రిక) వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ లో ఎటువంటి అనుమతులు లేకుండా రాగడి మట్టిని అక్రమార్కులు భూమి చదును చేసుకోవడానికి తరలిస్తున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా గత వారం రోజుల నుండి చెరువులోని రాకడమట్టిని వ్యవసాయ భూములను ప్లాట్లుగా మార్చుకోవడానికి, బావి బొందలను పూడ్చుకోవడానికి ఈ మట్టిని వాడుతున్నారు. అధికార పార్టీకి చెందిన కొంతమంది లీడర్లు స్థానిక వ్యవసాయదారుల పేర్లతో ఐబి అధికారులతో పర్మిషన్ తీసుకుని పంట పొలాల్లో కాకుండా పొలాలను ప్లాట్లుగా మార్చేందుకు ఈ మట్టిని వాడుతున్నారని స్థానిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నాయకులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులకు చెప్పినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని, మట్టి త్రవ్వే ప్రాంతానికి వెళ్లి ఆపినప్పటికీ, మళ్లీ యధావిధిగా ప్రోక్లైనర్ తో ట్రాక్టర్లలో మట్టిని తరలిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లోకల్ ఆఫీసర్లకు ముడుపులు అప్పజెప్పి మట్టి వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారని, జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు వారిని గుర్తించి మట్టి దందాను ఆపాలని వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఫోటో రైట్ అప్, 1, మంత్రి వివేకు వెంకటస్వామికి పుష్పగుచ్ఛం అందిస్తున్న బాబురావు

**- క్యాబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వివేకు వెంకటస్వామి కి బాబురావు శుభాకాంక్షలు.**





(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 10)తెలంగాణ రాష్ట్ర రెండో విడత క్యాబినెట్ విస్తరణలో భాగంగా తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన చెన్నూరు శాసనసభ్యులు గౌరవ డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి,వారి తనయుడు పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణకు సోమవారం హైదరాబాదులోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ లో సీనియర్ జర్నలిస్ట్,మానవ హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మోటపోతుల బాబురావు పలువురు ప్రముఖులతో కలిసి వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.నూతన క్యాబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన డాక్టర్ వివేక్ వెంకటస్వామికిపుష్పగుచ్ఛం అందించి,దుస్సాల్వతో సత్కరించి వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా ఎంపీ వంశీకృష్ణకు పుష్పగుచ్ఛం అందించే శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మరిన్ని ఉన్నతమైన పదవులను అధిరోహించాలని ఆయురారోగ్యాలు ఆ భగవంతుడు ప్రసాదించాలని నిండు నూరేళ్లు వర్ధిల్లాలని సుఖసంతోషాలతో ఉండాలని మరిన్ని ఉన్నతమైన శిఖరాలకు చేరుకోవాలని బాబురావు ఆకాంక్షించారు.వారితోపాటు పోస్టల్ డిపార్ట్మెంట్ రాష్ట్ర నేత జూగుంట్ల శ్రీనివాసరావు రామాల సతీష్ ప్రభాకర్ రావు శివ సతీష్ తదితరులు ఉన్నారు.

# సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు...

**-దండేపల్లి ఎస్సై తహసినోద్దిన్**



తెలంగాణ పత్రిక జూన్ 10 దండేపల్లిదండేపల్లి మండల కేంద్రంలోని సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు. సామాజిక మాధ్యమాల ద్వారా విద్వేషపూరిత వ్యాఖ్యలు రెచ్చగొట్టే పోస్టులు పెట్టకూడదు. ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. రాజకీయ, కుల, మత, ప్రాంతీయ వివాదాలకు తావు ఇచ్చేలా వ్యవహరించకూడదు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా పోస్టులు, వీడియోలు, ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసినట్లయితే చర్యలు తీసుకుంటాం. వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఇతరులకు హాని కలిగించవద్దు. ఏదైనా వర్గాన్ని కించపరచడం, తెలియని సమాచారాన్ని పోస్ట్ చేయడం, షేర్ చేయడం నేరంగా పరిగణింపబడుతుంది.ఒక గ్రూపులో ఇలాంటి పోస్టు షేర్ అయితే ఆ గ్రూపు అడ్మిన్ బాధ్యుడిగా పరిగణింపబడుతాడు. ఇలాంటి చర్యలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి 24/7 పర్యవేక్షణ ఉంటుంది. అనుచిత పోస్టులు ఫార్వర్డ్ చేస్తే కేసులు నమోదు చేస్తాం. సామాజిక మాధ్యమాలు సమాజానికి మంచిని చేకూర్చే విధంగా ఉపయోగించుకోవాలి. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు. అని హెచ్చరించినదండేపల్లి ఎస్సై తహసినోద్దీన్,

# నంబాల గ్రామంలో బడిబాట కార్యక్రమం...



తెలంగాణ పత్రిక జూన్ 10 దండేపల్ల దండేపల్లి మండలం నంబాల గ్రామంలో మంగళవారం వెల్గనూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. పిల్లలందరిని ప్రభుత్వ బడిలో చేర్పించాలని ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులను కోరారు పాఠశాలలో ఉన్న వసతులు, నాణ్యమైన విద్య గురించి వివరించారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.,,

# డబుల్ బెడ్ రూమ్ కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకై ఎమ్మెల్యేని కలిసిన కాలనీవాసులు



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 10జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని కలిసిన డబుల్ బెడ్ రూమ్ ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు.నూక పల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీలో ఎవరైనా మరణిస్తే అంత్యక్రియలు చేయడానికి స్మశానవాటిక కు స్థలం కేటాయించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని వినతి పత్రాన్ని అందజేసిన డబల్ బెడ్ రూం,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డబల్ బెడ్ రూం ఇండ్ల మౌలిక సదుపాయాల కల్పన విషయాన్ని ముఖ్యమంత్రి,రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అని,తన వంతుగా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని,ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమం లో డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ శాసనసభ్యులు అది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇవ్వాలి...

**- రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య.**



వేములవాడ, జూన్,10, తెలంగాణ పత్రిక.రాష్ట్రంలో మున్నూరు కాపు సామాజికవర్గం సింహ భాగంలో ఉంది.కాంగ్రెస్ పార్టీ నుండి మున్నూరు కాపు సామాజిక వర్గం నుండి వేములవాడ నియోజక వర్గం నుండి గెలిచిన అది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇవ్వాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య అన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న మున్నూరు కాపు సామాజిక వర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.మరో మూడు మంత్రి పదవులు ఇచ్చే క్రమంలో కాంగ్రెస్ నాయకత్వం ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇవ్వాలని ఆయన కోరారు. ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇవ్వాలని 33 జిల్లాల్లో ప్రెస్ మీట్ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారన్నారు.ఈ సమావేశంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కూరగాయల కొమురయ్య, వేములవాడ మున్నూరు కాపు సంఘం పట్టణ అధ్యక్షుడు కోయినేని బాలయ్య,జిల్లా కార్యదర్శి,పొంశెట్టి శంకర్,సింగిల్ విండో డైరెక్టర్ తోట రాజు,నాయకులు నామాల పోశెట్టి, బింగి శ్రీనివాస్,సోమినేని మహేష్,ఉప్పల దేవరాజు తో పాటు పలువురు పాల్గొన్నారు. 

# ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ 10వ వార్షికోత్సవ వేడుకలు

**- వెల్దుర్తి గౌడ సంఘం ఆధ్వర్యంలో**



వెల్దుర్తి,జూన్,10 (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని శ్రీ రేణుక మాత ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. పదో వార్షికోత్సవ పురస్కరించుకొని మంగళవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక మాత ఎల్లమ్మకు పంచామృతాలతో అభిషేకాలు, అష్టోత్తర నామాలతో పూజ కార్యక్రమం నిర్వహించారు. రంగురంగుల పూలమాలలు పట్టు వస్త్రాలతో అమ్మవారిని అందంగా అలంకరించి, ధూప దీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు దర్శనం కల్పిస్తున్నారు. అమ్మవారి వార్షికోత్సవం సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున ఒడిబియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకుంటున్నారు. సాయంత్రం గౌడ సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి బోనాల ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తామని ఆలయ పూజారి తెలిపారు.

# హనుమాన్ దేవాలయ నూతన కార్యవర్గం ఎన్నిక



పెగడపల్లి మండలం(తెలంగాణ పత్రిక) జూన్ 10 జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి మండల పరిధిలోని బతికేపల్లి కొచ్చెరువుగుట్ట హనుమాన్ దేవాలయం నూతన కార్యవర్గం ఏర్పాటుచేయటం జరిగింది.ఇట్టి కార్యవర్గంలో బుర్గు జలపతిని అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది.కమతం మల్లయ్య గౌరవ అద్యక్షులుగా మడిగెల తిరుపతి, పెయ్యలతిరుపతి,రాజేందర్,అనిల్,సురేష్,తిరుపతి కార్యవర్గ సభ్యులుగా నియమించారు.ఈ కార్యక్రమంలో తిరుపతి,లచ్చన్న,బాస్కర్,అశోక్,గ్రామ యువకులు పాల్గొన్నారు.

## 40 వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజయ్



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 10జగిత్యాల పట్టణ 40 వ వార్డులో టియుఎఫ్ఐడిసి నిధులు 20 లక్షలతో బీటీ రోడ్డు పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్.అంతకుముందు హనుమాన్ ఆలయంలో హనుమంతుణ్ణి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో కమిషనర్ స్పందన,డిఇ నాగేశ్వర్,ఎఇ శరన్,మున్సిపల్ సిబ్బంది,వార్డు,పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ని కలిసిన ఎలక్ట్రిసిటీ జాయింట్ యాక్షన్ కమిటీ



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 10తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్వార్టర్ లో కలిసి ఎలక్ట్రిసిటీ ఉద్యోగులకు ఓల్డ్ పెన్షన్ స్కీంను వర్తింప చేసే విధంగా చొరవ తీసుకోవాలని వినతిపత్రాన్ని అందజేశారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ నర్సరీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి



ఆసిఫాబాద్, జూన్10,( తెలంగాణ పత్రిక) కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని రెబ్బెన ఫారెస్ట్ నర్సరీ కార్మికుల పెండింగ్ వేతనాలను చెల్లించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం ఆసిఫాబాద్ డిఎఫ్ఓ నీరజ్ కుమార్ కు వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి భోగె ఉపేందర్ మాట్లాడుతూ రెబ్బెనలోని ఫారెస్ట్ నర్సరీలో పనిచేసిన కార్మికులకు ఒక సంవత్సర కాలం వేతనాలు రావాల్సి ఉన్నా ఫారెస్ట్ అధికారులు చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారని తెలిపారు రెబ్బెన ఎఫ్ఎస్ఓ ను వేతనాలు అడుగుతే చెల్లిస్తామని మోసం చేశాడని అన్నారు సంవత్సర కాలంగా వేతనాలు లేక కార్మికులు ఇబ్బందులకు గురయ్యారని తెలిపారు అధికారులు స్పందించి ఇప్పటికైనా పెండింగ్ లో ఉన్న కార్మికుల వేతనాలను చెల్లించాలని కోరారు కార్మికులకు న్యాయం చేయకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ సందర్భంగా తెలంగాణ ఫారెస్ట్ నర్సరీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘమిత్ర ఉపాధ్యక్షుడు సతీష్ కార్మికులు దశరథ్ పెంటయ్య కవిత నిర్మల తార స్వరూప చిన్నక్క సరిత పాల్గొన్నారు

# వేములవాడ పట్టణంలోని పలు వార్డులో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్...



వేములవాడ, జూన్,10, తెలంగాణ పత్రిక. వేములవాడ పట్టణంలో 7,8,11,12 వార్డుల్లో పలు, సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్,పలు అభివృద్ధి పనులకు ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆది ఆది శ్రీనివాస్.హాజరైన మార్కెట్ కమిటీ చైర్మన్ రోండి రాజు, పట్టణ అధ్యక్షుడు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్,వైస్ చైర్మన్ కనికరపు రాకేష్,మున్సిపల్ కమిషనర్ అన్వేష్ , మాజీ కౌన్సిలర్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ. వేములవాడ పట్టణంలోని పలు వార్డుల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం జరిగింది. వేములవాడ పట్టణంలో మూడు కోట్ల పై చిలుకు నిధులతో 28 వార్డుల్లో ప్రజలు చెప్పిన ప్రాంతాల్లో సీసీ రోడ్లు సైడు డ్రైన్ నిర్మాణం చేపట్టడం జరుగుతుంది. 7,8,11,12 వార్డుల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్నాం. ఇతర వార్డుల్లో కూడా పనులకు శంకుస్థాపన చేస్తున్నాం.వేములవాడ పట్టణ రాజన్న ఆలయ అభివృద్ధి రెండు కళ్ళల ముందుకు పోతున్నాం.ఎన్నికల ముందు వేములవాడను టెంపుల్ సిటీగా మార్చుతామని చెప్పిన మాటకు కట్టుబడి ప్రణాళికలు రూపొందించుకుంటూ ముందుకు పోతున్నాం.ఆనాటి ప్రభుత్వం రాజన్న ఆలయ అభివృద్ధి పట్టణ అభివృద్ధి పై ఇచ్చిన మాటను తప్పింది.అనాడు కేసీఆర్ రాజన్న ఆలయ తంతేలా మీద నా లగ్గం ఇక్కడే అయింది రాజన్న ఆలయ అభివృద్ధి చేస్తానని చెప్పి రాజన్నకే సెటగోపం పెట్టాడు.గుడి చెరువులోకి మూలవాగులోకి వెళ్లే మురుగు నీటిని మళ్లించడానికి ఇంచు మించు 9 కోట్లు నిధులతో ప్రణాళిక రూపొందించడం జరుగుతుంది.. త్వరలోనే పనులు ప్రారంభం చేయడం జరుగుతుంది.గత ప్రభుత్వం రంగురంగుల బ్రోచర్లలో మూడవ బ్రిడ్జి నిర్మాణం, ఆలయ అభివృద్ధిని వీడియోలలో చూపెట్టారు కానీ క్షేత్రస్థాయిలో అమలు చేయలేరు.కొందరు మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణం కోసం భూమి పూజ చేసారు ఏమైంది భూమి పూజ చేసి పనులు ప్రారంభం కాలేదు అంటున్నారు.వారి హయాంలో భూమి పూజ చేసి పది సంవత్సరాలైనా పనులు చేయలేదు.మేము భూమి పూజ చేసిన రోజు బ్రిడ్జి ఇరువైపుల నిర్వాసితులకు వచ్చి నష్ట పరిహారం ఇవ్వలేదని వాపోయారు.తీరా ఫైల్ చూస్తే పరిహారం కూడ వారికి గత ప్రభుత్వం ఇవ్వలేదు.వారికి ఇంచుమించు ఆరు కోట్లు నష్టపరిహారం ఇవ్వాలి. కానీ గత ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోలేదు.మేము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి నష్టపరిహారం తీసుకువచ్చి జిల్లా కలెక్టర్ ఖాతాలో జమ చేయడం జరిగింది. వర్షాకాలంలో బ్రిడ్జి నిర్మాణం మొదలుపెడితే సాంకేతికంగా ఇబ్బందులు వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.గత ప్రభుత్వం పేడచెవిన పెట్టిన పనులను, పడావు పడగొట్టిన పనులను నేడు చేస్తున్నాం.రాజన్న ఆలయ అభివృద్ధికి 76 కోట్ల నిధులు కేటాయించి త్వరలోనే టెండర్ ప్రక్రియ కానుంది.రాజన్న ఆలయ అభివృద్ధిపై ఇప్పటికే నాలుగు సార్లు శృంగేరి వెళ్లి పీఠాధిపతి అనుమతి తీసుకొని రావడం జరిగింది.పట్టణ ప్రముఖులు, పరిరక్షణ సమితి సభ్యులు అందరి ఆలోచనలు సలహాలు సూచనలు తీసుకొని అభివృద్ధిలో ముందుకు పోతున్నాం.కొందరు మాట్లాడుతూ నిధులు ఎక్కడివని అంటున్నారు.ఇప్పటికే 24 బడ్జెట్లో 50 కోట్లు 2025-26 బడ్జెట్లో 100 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడం జరిగింది.ఇచ్చిన మాటకు కట్టుబడి 150 కోట్లు బడ్జెట్లో కేటాయించడం జరిగింది. ఇది మా చిత్తశుద్ధికి నిదర్శనం.వేములవాడ పట్టణాన్ని అభివృద్ధి చేయడానికి అనేక రూపకల్పనలు చేయడం జరిగింది.మీ విశ్వాసాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తున్నాం.రెండవ దశలో మూడవ దశలో అభివృద్ధి చేస్తాం.మాకంటూ ప్రత్యేక ఎజెండా ఏమీ లేదు ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం తప్ప.మీ వార్డులోకి వచ్చినప్పుడు ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకెళ్లాలి.అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నాం.మన ప్రాంతానికి 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు చేయడం జరిగింది.గెలిచిన మొదటి 10 మాసాల్లో సుమారు 1000 కోట్లతో అభివృద్ధి పనులు శంకుస్థాపన చేశాం.ఇందిరమ్మ రాజ్యంలో ఈ ప్రాంత ప్రజల ఆలోచనలకు అనుగుణంగా వేములవాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాం .

# నేరాల నియంత్రణకు పోలీస్ సబ్ కంట్రోల్‌లు దోహద ఆడతాయి

**- ఆదిలాబాద్ శివాజీ చౌక్ వద్ద పోలీస్ సబ్ కంట్రోల్ ప్రారంభం.**

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-జూన్ 10 :-ఆదిలాబాద్ పట్టణంలోని మార్కెట్ ఏరియా ముఖ్యమైన ప్రదేశం శివాజీ చౌక్ నందు నిత్యం రద్దీగా ఉంటూ ప్రజలతో నిండి ఉంటుందని, ఆ ప్రదేశంలో ఎలాంటి పోలీసు సహాయ సహకారాలు అవసరమున్న తక్షణ సహాయార్థం ఎస్బిఐ బ్యాంకు వద్ద పోలీస్ సబ్ కంట్రోల్ అందుబాటులో ఉంటుందని దానిని ఈరోజు ఉదయం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్, ఎస్బిఐ బ్యాంకు వారి సహకారం తో ప్రారంభించారు. మొదటగా బ్యాంకు ఉన్నతాధికారుల జిల్లా ఎస్పీకి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికి, సిబ్బంది సమక్షంలో సబ్ కంట్రోల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శివాజీ చౌక్ ప్రాంతం అనునిత్యం గ్రామీణ ప్రాంత ప్రజలతో రద్దీగా ఉంటుందని ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా మరియు ఎలాంటి నేరాలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసు సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండడానికి, అవాంఛనీయ సంఘటనలో జరిగిన వెంటనే అత్యవసర సమయంలో స్పందించే విధంగా పోలీసు సిబ్బంది ఉండే విధంగా సబ్ కంట్రోల్ రూమ్ ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్ లో సిబ్బంది ఉదయం నుండి రాత్రి వరకు అందుబాటులో ఉంటూ ఎలాంటి అవసరమున్న ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు. బ్యాంకు నందు నిత్యం ప్రజలు నగదు లావాదేవీలు జరిగే పరిస్థితి ఉన్నందున ఎలాంటి నేరాలు జరగకుండా అడ్డుకోవడానికి ఈ కంట్రోల్ రూమ్ సిబ్బంది కృషి చేస్తారని తెలిపారు. తదుపరి బ్యాంకు ను పరిశీలించి బ్యాంకులో ఉన్నటువంటి లాకర్లకు భద్రత విషయంలో తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. అలారం సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తమై ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి , పట్టణ సిఐలు బి సునీల్ కుమార్, సిహెచ్ కరుణాకర్ రావు,మున్సిపల్ డీఈఈ కార్తీక్, ఎస్బిఐ రీజినల్ మేనేజర్ జి రామచంద్రరావు, సత్యనారాయణ, సురేష్, శ్రీధర్, ఉత్పల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసుకోవాలి...

**- స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 10 (తెలంగాణ పత్రిక) ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసుకునేలా చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అధికారులను ఆదేశించారు.మంగళవారం చౌటుప్పల్,నారాయణ పూర్,మండలాలకు ఇందిరమ్మ ఇండ్లకు సంబందించి రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల పనులపై అధికారులతో సమీక్షించారు.గ్రామంలో ఇండ్ల నిర్మాణం పనులు ఎలా జరుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు.అదనపు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం ఇండ్ల నిర్మాణాలకు విడతల వారిగా 5 లక్షల రూపాయలను అందిస్తుందని తెలిపారు.ప్రభుత్వం నిధులు అందిస్తున్నందున లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు.నిర్మాణపు పనులను వేగవంతంగా పూర్తి అయ్యేవిధంగా లబ్ధిదారులను ప్రోత్సహించాల్సిందిగా ఆదేశించారు.తక్కువ ఖర్చుతో ఇళ్ల నిర్మాణ విధానాన్ని లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని హౌసింగ్ అధికారులకు ఆదేశించారు.ఇళ్ల నిర్మాణం 400 నుంచి 600 చ.అ.లోపు నాణ్యతతో,తక్కువ వ్యయంతో పూర్తి చేయాలనీ లబ్ధిదారులకు తెలియజేయాలన్నారు.లబ్ధిదారులకు మొదటి విడతగా లక్ష రూపాయల నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ యాప్ లో నమోదు చేస్తూ లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయం వెంటనే అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు.నిర్మాణ దశలను బట్టి దశల వారీగా లబ్ధిదారులకు వారి ఖాతాలోనే నేరుగా డబ్బులను జమ చేయడం జరుగుతుందని అన్నారు.అధికారులు సమన్వయంతో పనిచేసి ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ అధికారి శేఖర్ రెడ్డి,యం పి డి ఓ,హౌసింగ్ పిడి విజయ సింగ్,సిబ్బంది సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఖజానాను కాజేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**- సిపిఐ మండల మహాసభలో నేతల డిమాండ్...**



కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 10. కోటగిరి మండల కేంద్రంలోని ఏబీఆర్ ఫంక్షన్ హాల్ లో సిపిఐ మండల మహాసభ నల్ల గంగాధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా మహాసభను ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, సిపిఐ జిల్లా నాయకులు వై.ఓమయ్య మాట్లాడుతూ.... కోటగిరి సొసైటీలో గత సంవత్సరం ఖరీఫ్ సీజన్లో జరిగిన అవినీతిపై నిగ్గు తేల్చి ప్రభుత్వ ప్రజాధనాన్ని తిరిగి చెల్లించుకోవడంతోపాటు, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వారి పేర్లు అధికారులు బహిర్గతం చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సంవత్సరం దాటుతున్న అధికారులు నిర్లక్ష్యం చేయుట మూలంగా అధికారులపై రైతులకు అనుమానం వస్తున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఒక్కరి ఖాతాలో 15 లక్షలు వేస్తామని ఎన్నికలు హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు.నేటికి ప్రజలకు ఇస్తానన్నటువంటి హామీలు 12 సంవత్సరాల అవుతున్న ఇప్పటికి వారి ఖాతాలలో డబ్బులు వేయలేదన్నారు. ప్రజల ఎజెండా కోసం జీవితాలు త్యాగం చేస్తున్న మావోయిస్టులు చర్చలకు సిద్ధమని తెలిపిన ఆపరేషన్ కగార్ పేరుతో చంపడం అన్యాయమన్నారు. కార్పొరేట్ సంస్థలకు ఖనిజ సంపద అప్పనంగా అప్పజెప్పడానికె అడవులను ఖాళీ చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చినటువంటి ఆరు హామీలను అమలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలైనా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అర్హులందరికీ ఇవ్వాలని కోరారు. కోటగిరిలో నూతన బస్టాండ్ ను నిర్మించి విద్యార్థుల సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా సిపిఐ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. సిపిఐ మండల కార్యదర్శి గా అంబాటి విట్టల్ గౌడ్, మండల నాయకులు నల్ల గంగాధర్, రాజు,బర్ల సునీల్ కుమార్, బుడాల.రాములు, మల్లేష్ గౌడ్, వెంకటేష్, గోపాల్ రావు లతో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని సిపిఐ మండల కార్యదర్శి విఠల్ గౌడ్ తెలిపారు.

# ఈవీఎం,వేర్ హౌజ్ ను పరిశీలించిన రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి,జిల్లా కలెక్టర్





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 10 (తెలంగాణ పత్రిక) జిల్లా కలెక్టరేట్ లో గల ఈవీఎం,వేర్ హౌజ్ ను రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి,జిల్లా కలెక్టర్ హనుమంత రావు తో కలిసి మంగళవారం రోజు పరిశీలించారు.గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం వేర్ హౌజ్ సీల్ ను తెరిచారు.ఈవీఎంలు,బ్యాలెట్ యూనిట్,కంట్రోల్ యూనిట్ లు,ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు.సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేశారు.ఈవీఎంల భద్రత విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సి ఈ ఓ సూచించారు.ఈ కార్యక్రమంలో భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి,ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జల కుమారి,డి.టి.సురేష్ బాబు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఈ నెల 15 నుండి గిరిజనులకు అవగాహన



### - జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 10 (తెలంగాణ పత్రిక): ధర్తీ అభ జన్భాగిదరి అభియాన్ పథకం ద్వారా జిల్లాలోని అన్ని గిరిజన గ్రామాలలో ఈ నెల 15 నుండి 30 తారీఖు వరకు అవగాహన శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి మంగళవారం తెలిపారు. ఈ సదస్సులలో ఆధార్ కార్డ్, ఆయుష్మాన్ భవ కార్డు, పీఎం కిసాన్ పథకం ప్రయోజనాలు, జన్ ధన్ అకౌంట్, స్కాలర్షిప్ కవరేజ్ ఇతర సంబంధిత సామాజిక భద్రత పథకాల మీద అవగాహన కల్పించడం జరుగుతుందని... ఈ అవగాహన సదస్సులలో గిరిజన ప్రజలు పాల్గొని ఆయా పథకాల ప్రయోజనాలు తెలుసుకొని వాటి ద్వారా లబ్ధి పొందాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## మల్కాపూర్ గ్రామంలో బడి బాట కార్యక్రమం





బోయినిపల్లి (తెలంగాణ పత్రిక, జూన్, 10) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలో ఈ రోజు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఇంటింటికి వెళ్లి పిల్లల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించమని చెపుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉండే సౌకర్యాలు వసతులను ప్రభుత్వం ఇచ్చే పథకాల గురించి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా యువజన సంఘాల అధ్యక్షులు అమీర్ శెట్టి భూమిరెడ్డి, మాజీ విద్యా కమిటీ చైర్మన్, ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు రాముడు, తిరుపతి రెడ్డి, అంగన్వాడి టీచర్ కవిత, విద్యార్థులు పాల్గొనడం జరిగింది

## బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ



### - అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్న భక్తులు.

వేములవాడ, జూన్,10, తెలంగాణ పత్రిక.శ్రీ రాజరాజేశ్వర స్వామివారి అనుబంధ దేవాలయమైన బద్ది పోచమ్మ ఆలయం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. ఆనవాయితీ ప్రకారం సోమవారం తమ ఇష్టదైవమైన రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న వేలాది మంది భక్తులు మంగళవారం బద్ది పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు తెల్లవారుజామునే భక్తిశ్రద్ధలతో నైవేద్యం వండి బోనం తయారుచేసి డబ్బు చప్పట్ల మధ్య ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకున్నారు. బద్ది పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించి అనంతరం కోరిన కోరికలు తీర్చమని అమ్మవారిని వేడుకున్నారు.భారీ సంఖ్యలో జనం తరలి రావడంతో క్యూ లైన్లు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి సుమారు రెండు గంటలకు పైగా సమయం పట్టింది.

# ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగలేదు

### - అధికారులతో విచారణ చేపట్టి అర్హులను ఎంపిక చేయడం జరిగింది.

మంగపేట,జూన్,10 (తెలంగాణ పత్రిక)మంగపేట మండల కేంద్రంలోని తిమ్మంపేట గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ కమిటీ అధ్యక్షులు చిన్న పెల్లి రాంబాబు అధ్యక్షతన ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు మరియు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు విచ్చేసి కావాలని ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో అవకతవకలు జరిగాయని, కాంగ్రెస్ పార్టీని, సీతక్కని బద్నాం చేయాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు చూస్తున్నారని, ఇకపైన అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదని అన్నారు. ఈ సందర్భంగా చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత పదేండ్ల బి.ఆర్.ఎస్.పాలనలో ఎన్ని ఇండ్లు ఇచ్చారో బి.ఆర్.ఎస్.పార్టీ చెప్పాలని, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకంగా నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇస్తే కావాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీపై బురద జల్లడం సరైన పద్ధతి కాదని, ములుగు నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లతో పాటుగా ఐటిడిఏ తరుపున 1500 ఇండ్లను మంజూరు చేపించిన ఘనత మంత్రి సీతక్కది, సీతక్క నిరంతరం ప్రజా సేవ కోస పరితపిస్తూ ములుగు నియోజకవర్గానికి 5000 ఇందిరమ్మ ఇండ్లను తీసుకువచ్చింది సీతక్కని, మంత్రి సీతక్క కీర్తిని, పేరును చూసి ఓర్వలేని నాయకులు కుటిల రాజకీయాలు చేస్తున్నారు అని, గత పదేండ్ల పాలనలో నిరుపేదలకు ఇండ్లు లేవన్న సోయి బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ఎందుకు లేదని, కాంగ్రెస్ పార్టీ ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ ఇల్లు ఇవ్వాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించింది అని, ఖచ్చితంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు వచ్చేలా విడతల వారిగా ప్రతి సంవత్సరం ఇండ్లు ఇస్తాం అని, మళ్ళీ దసరా పండుగ సందర్భముగా రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం అని అన్నారు. అలాగే నిజంగా ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో ఏదైనా తప్పు జరిగితే నిరూపించి నిలదీయండి అని, అంతే కానీ సీతక్క మీద కాంగ్రెస్ పార్టీ మీద కావాలని అక్కసుతో అసత్య ఆరోపణలు చేస్తే ఖచ్చితంగా కఠిన చర్యలు తీసుకుంటాం అని అన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు కూడా మానవతా విలువలను పెంపొందించుకోవాలి అని, బి.ఆర్.ఎస్.పార్టీ వారి పదేండ్ల పాలనలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి 5 లక్షల రూపాయలతో రెండు పడక గదుల ఇండ్లు నిర్మిస్తాం అని ఎందుకు నిర్మించలేదో ఆత్మవిమర్శ చేసుకోవాలి అని, అంతేకాని ప్రజల సంక్షేమం కోసం పని చేస్తున్న ప్రభుత్వ ప్రజా పాలనను, మంత్రి సీతక్క ని కావాలని విమర్శిస్తే సహించేది లేదని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో అవకతవకలు జరిగాయని బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెప్పడం సమంజసం కాదని, అధికారులతో పారదర్శకంగా సర్వే చేపించి ఇందిరమ్మ ఇండ్లను ఇళ్లు లేని నిరుపేదలకు అందేలా చర్యలు తీసుకున్నామని, కావాలని కాంగ్రెస్ పార్టీని, సీతక్క ని బద్నాం చేయడానికి అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. అలాగే ఇసుక దందా గత పదేండ్ల పాలనలో రోడ్లు ఖాళీ లేనంతగా బిఆర్ఎస్ పార్టీ హయాంలో జరిగిందని, అక్రమ ఇసుక రవాణా గురించి బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిగ్గు చేటు అని అన్నారు. అదేవిధంగా సీతక్క ములుగు నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి కళ్ళకు కట్టినట్టు చూపిస్తుందని మన స్థానిక మండలానికి పిఆర్ డిపార్ట్మెంట్ నుండి సుమారుగా 50 కోట్ల రూపాయల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుంటే ఓర్చుకోలేని బిఆర్ఎస్ నాయకులు ఒక గ్రామస్థాయి సోషల్ మీడియా నాయకులతో తప్పుడు కూతలు కూపిస్తూ సీతక్క పై విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని అలాంటి



తప్పుడు ప్రచారాలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ మధ్యకాలంలో మన ములుగు జిల్లాలోని మల్లంపల్లి మండలానికి అతను ఏ పార్టీ నాయకుడైనప్పటికీ అభివృద్ధి పథం వైపు నడిపించినందుకు ఇచ్చిన మాట ప్రకారం జెడి మండలంగా ప్రకటించడం జరిగింది ఇప్పటికైనా కళ్ళు తెరుచుకోండి. ఇకనైనా తప్పుడు కూతలు కూస్తూ కూర్చుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అని ఈ సందర్భంగా హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు శానం నిర్మల, మండల ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షులు పుల్లూరు తిరుపతి,ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు బోడ జయరాజు,మండల సీనియర్ నాయకులు ఆక సత్యనారాయణ, శానం సత్యనారాయణ,మైప లాలయ్య, బసారీ కారి హరికృష్ణ,బసారికారి నాగార్జున్, దుర్గం శివప్రసాద్, ఎల్ పి కిరణ్, బాంబోతుల మురళి, చిన్న పెల్లి నరసింహారావు, గోనె నగేష్, బోడ రామచంద్రు,లొంక రాజు,రెడ్డి పవన్,ముక్కెర రాజు,కోటి రాము, గోమాసు నాగేశ్వరరావు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజాభివృద్ధి ధ్యేయం గా వరుస విజయాలతో దూసుకెలుతున్న బిజెపి ప్రభుత్వం

### - ప్రధాని నరేంద్ర మోదీ, ఏంపి బండి సంజయ్ కుమార్ మోగిస్తున్న విజయ డంకా

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జూన్, 10)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం ప్రధానిగా నరేంద్ర మోదీ 3వ సారి మరియు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కేంద్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసి విజయవంతంగా సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో, మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురామ్, నాయకత్వంలో ఈరోజు వేడుకలు నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ 11 ఏళ్ల పాలనాపర్వం అనితర సాధ్యమైన విజయాలు కైవసం 11 ఏళ్ల కాలంలో నాయకత్వం అంటే ఏమిటో దేశానికి చూపించిన మోదీ%ా% వాగ్దానాల్ని కార్యాచరణగా మార్చిన ప్రధాని సంక్షేమం నుంచి సంరక్షణ వరకూ, గౌరవం నుంచి గ్లోబల్ గుర్తింపు వరకూ %-% 11 ఏళ్ల మోదీ పాలన, భారత వైభవాన్ని విశ్వవేదికపై నిలబెట్టింది కరీంనగర్ పార్లమెంట్ సభ్యులుగా రెండుసార్లు విజయ ఢంకా మోగించి కరీంనగర్ ప్రజల అభివృద్ధి తన ధ్యేయమని అహర్నిశలు, నిరంతరం కష్టపడుతున్న బండి సంజయ్ కుమార్, నాయకత్వంలో పనిచేస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందని తెలియజేస్తున్నాము సాధారణ కార్పొరేటర్ పదవి స్థాయి నుండి , పట్టణ ప్రధాన కార్యదర్శి అనే పార్టీ పదవి నుండి నేడు దేశ అత్యున్నత కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులుగా, భారతీయ జనతా పార్టీ అగ్రనాయకత్వంలో జాతీయ ప్రధాన కార్యదర్శిగా తన సేవలు దేశ ప్రజలకు, దేశ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్న బండి సంజయ్ కుమార్,కార్యకర్తలందరికీ ఆదర్శమని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారి , మాజీ మండల అధ్యక్షుడు గుడి రవీందర్ రెడ్డి , బొంగోని అశోక్ గౌడ్, స్వామి కుమార్ , కందారం వెంకటేష్, రాజూరి కిరణ్, భుత్ అధ్యక్షులు మెరుపుల గంగాధర్, గంగాధర్ చారి, సుంకపాక ప్రభు, పాలోజు రాజేంద్రప్రసాద్, జనగామ లక్ష్మణ్, ఇల్లందుల బాలయ్య , సారంపల్లి



రాజు, ఐలయ్య , హనుమంత రెడ్డి , చంద్రయ్య, నవీన్ ,తిప్పరవేని శ్రీనివాస్ ,రెడ్డవేని రాజు,నాయిని నాగరాజు ,బుర్ర ప్రదీప్ ,గడ్డమీది నరేష్ , కళ్యాణం అనిల్, రేండ్ల మహేందర్, చిలుముల రమేష్ , సావన్ పల్లి మధు, శ్రావణపల్లి అనిల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఖజానాను కాజేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### - సిపిఐ మండల మహాసభలో నేతల డిమాండ్...

కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 10. కోటగిరి మండల కేంద్రంలోని ఏబీఆర్ ఫంక్షన్ హాల్ లో సిపిఐ మండల మహాసభ నల్ల గంగాధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా మహాసభను ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, సిపిఐ జిల్లా నాయకులు వై.ఓమయ్య మాట్లాడుతూ.... కోటగిరి సొసైటీలో గత సంవత్సరం ఖరీఫ్ సీజన్లో జరిగిన అవినీతిపై నిగ్గు తేల్చి ప్రభుత్వ ప్రజాధనాన్ని తిరిగి చెల్లించుకోవడంతోపాటు, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వారి పేర్లు అధికారులు బహిర్గతం చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సంవత్సరం దాటుతున్న అధికారులు నిర్లక్ష్యం చేయుట మూలంగా అధికారులపై రైతులకు అనుమానం వస్తున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఒక్కరి ఖాతాలో 15 లక్షలు వేస్తామని ఎన్నికలు హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు.నేటికి ప్రజలకు ఇస్తానన్నటువంటి హామీలు 12 సంవత్సరాల అవుతున్న ఇప్పటికి వారి ఖాతాలలో డబ్బులు వేయలేదన్నారు. ప్రజల ఎజెండా కోసం జీవితాలు త్యాగం చేస్తున్న



మావోయిస్టులు చర్చలకు సిద్ధమని తెలిపిన ఆపరేషన్ కగార్ పేరుతో చంపడం అన్యాయమన్నారు. కార్పొరేట్ సంస్థలకు ఖనిజ సంపద అప్పనంగా అప్పజెప్పడానికె అడవులను ఖాళీ చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చినటువంటి ఆరు హామీలను అమలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలైనా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అర్హులందరికీ ఇవ్వాలని కోరారు. కోటగిరిలో నూతన బస్టాండ్ ను నిర్మించి విద్యార్థుల సమస్యను పరిష్కరించాలన్నారు.



ఈ సందర్భంగా సిపిఐ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. సిపిఐ మండల కార్యదర్శి గా అంబాటి విట్టల్ గౌడ్, మండల నాయకులు నల్ల గంగాధర్, రాజు,బర్ల సునీల్ కుమార్, బుదాల.రాములు, మల్లేష్ గౌడ్, వెంకటేష్, గోపాల్ రావు లతో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని సిపిఐ మండల కార్యదర్శి విఠల్ గౌడ్ తెలిపారు.

# యోగా డే రికార్డు కోసం ప్రపంచమంతా విశాఖవైపు చూస్తోంది

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖపట్నంలో నిర్వహించ తలపెట్టిన 'యోగాంధ్ర' కార్యక్రమం ద్వారా ఒక చారిత్రాత్మక ప్రపంచ రికార్డు నెలకొల్పేందుకు ఏపీ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ నెల 21న జరగనున్న ఈ భారీ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరుకానుండటంతో, ఏర్పాట్లపై రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ అపూర్వ ఘట్టం కోసం యావత్ ప్రపంచం విశాఖ వైపు చూస్తోందని, అధికారులు పూర్తి పట్టుదల, నిబద్ధతతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు.ఆంధ్రా యూనివర్సిటీలోని సాగరిక కన్వెన్షన్ హాలులో జరిగిన ఈ సమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "ఒకే ప్రాంతంలో 5 లక్షల మందితో నిర్వహించే ఈ ఈవెంట్ ప్రపంచంలోనే అతిపెద్దదిగా చరిత్ర సృష్టించబోతోంది. ప్రధాని మోదీ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం మనందరి బాధ్యత. ఇది రాష్ట్ర ప్రజలందరి కార్యక్రమం, కాబట్టి రాజకీయాలకు అతీతంగా అన్ని రాజకీయ పక్షాలు భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. యోగా వల్ల ప్రజల మానసిక, శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని ప్రధాని మోదీ చెబుతున్న విషయాన్ని ప్రసార మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.పకడ్బందీ ఏర్పాట్లు... ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలుఈ నెల 21న ఉదయం ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు 26 కిలోమీటర్ల పొడవున 247 కంపార్ట్‌మెంట్లలో ఈ యోగా కార్యక్రమం జరగనుంది. ఉదయం 6:30 గంటలకు ఆర్కే బీచ్‌లోని కాళీమాత ఆలయం వద్ద ఉన్న ప్రధాన ప్రాంగణానికి ప్రధాని చేరుకుంటారని, అంతకు గంట ముందే ప్రజలంతా నిర్దేశిత కంపార్ట్‌మెంట్లకు చేరుకునేలా రవాణా సౌకర్యం కల్పించాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. ప్రజలను వాహనాలనుంచి 600 మీటర్లకు మించి నడిపించవద్దు. వారిని ఇళ్ల నుంచి ప్రాంగణానికి చేర్చడం దగ్గర నుంచి, తిరిగి సురక్షితంగా ఇళ్లకు చేరే వరకు అధికారులదే బాధ్యత. జూన్ 19, 20, 21 తేదీలు చాలా కీలకం. అధికారులంతా ప్రణాళికాబద్ధంగా, సమష్టిగా పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి" అని లోకేశ్ స్పష్టం చేశారు. సమావేశానికి ముందు ఏయూ గ్రౌండ్స్‌లో నిర్వహిస్తున్న యోగా శిక్షణను మంత్రి పరిశీలించారు.అధికారుల సన్నద్ధతపై కృష్ణబాబు వివరణరాష్ట్రస్థాయి నోడల్ ఆఫీసర్‌గా నియమితులైన ఎంటీ కృష్ణబాబు మాట్లాడుతూ, 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లు పక్కాగా జరుగుతున్నాయని తెలిపారు. "ప్రతి కంపార్ట్‌మెంట్‌కు ఒక గెజిటెడ్ అధికారిని బాధ్యుడిగా నియమించాం. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిని క్యూఆర్ కోడ్ ద్వారా నిర్దేశిత కంపార్ట్‌మెంట్లలోకి అనుమతిస్తాం. సుదూర ప్రాంతాల నుంచి వచ్చేవారిని రాత్రి 2 గంటల నుంచే అనుమతిస్తాం" అని ఆయన వివరించారు. వాహనాల క్రమబద్ధీకరణకు కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, 1200 కెమెరాలను అమర్చినట్లు తెలిపారు. ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు 30 ప్రధాన లోకేషన్లతో పాటు, మరో 18

# 42 ఏళ్ల అమ్మాయితో అభిషేక్ బచ్చన్ ప్రేమకలాపం..!





బాలీవుడ్ స్టార్ కపుల్ అభిషేక్ బచ్చన్, ఐశ్వర్య రాయ్ పర్సనల్ లైఫ్ గురించి సోషల్ మీడియాలో అనేక వార్తలు వినిపిస్తున్నాయి. ఈ మధ్య కాలంలో ఎక్కువగా వీరిద్దరి విడాకుల గురించే చర్చ నడుస్తుంది. మరోవైపు నటి నిమ్రత్ కౌర్ తో అభిషేక్ డేటింగ్ అంటూ మరో చర్చ తెరపైకి వచ్చింది. అయితే ఇది కేవలం రూమర్స్ మాత్రమే. ఇప్పటివరకు దీనిపై అభిషేక్, ఐశ్వర్య స్పందించలేదు. నిమ్రత్ పేరు అభిషేక్‌తో కలిపి చర్చనీయాంశం కావడంతో ఆమె గురించి చాలా విషయాలు తెలుసుకోవాలని అభిమానులు గూగుల్లో తెగ సెర్చ్ చేస్తున్నారు. ఇంతకీ ఆమె ఎవరు.. ? బ్యాక్ గ్రౌండ్ ఏంటీ అనే విషయాలపై చర్చ నడుస్తోంది. ఇక నిమ్రత్ కూడా 42 ఏళ్ల వయసులో కూడా ఒంటరిగానే ఉంది. నిమ్రత్ కౌర్ తండ్రిని కశ్మీర్‌లో తిరుగుబాటుదారులు హతమార్చారు. ఈ సంఘటన తర్వాతనిమ్రత్ కుటుంబజీవితంపూర్తిగా మారిపో యింది.ఘటన అనంతరం నటి కుటుంబంతో సహా ఢిల్లీకి వచ్చింది. ఢిల్లీలో విద్యాభ్యాసం పూర్తి చేసిన నిమ్రత్ మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టింది. మోడలింగ్ ప్రారంభించిన తర్వాత, నిమ్రత్‌కు చాలా ప్రకటనలలో నటించే అవకాశం వచ్చింది. నిమ్రత్ 2006లో విడుదలైన వన్ నైట్ విత్ దికింగ్ చిత్రంలో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. కానీ 2012లో విడుదలైన 'పెడ్లర్స్' సినిమా ఈ నటికి పాపులారిటీని తెచ్చిపెట్టింది.ఎన్నో సినిమాల్లో నటించిన ఈ భామకు 'లంచ్‌బాక్స్' సినిమాతో మరింత గుర్తింపువచ్చింది. ఆతర్వాత అభిషేక్ బచ్చన్‌తో కలిసి 'దసవి' సినిమాలో ముఖ్య పాత్ర పోషించింది. సినిమాలో అభిషేక్ భార్య పాత్రలో నిమ్రత్ నటించింది. అప్పటి నుంచే వీరిద్దరీ మధ్య రిలేషన్ మొదలైనట్టు టాక్.

# రెడ్ బికినీలో తేజస్వి..



టాలీవుడ్‌లో తనదైన స్టైల్‌తో ఓ ప్రత్యేకమైన క్రేజ్‌ను సంపాదించుకున్న తేజస్వి మదివాడ.. సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు హాట్ టాపిక్ అవుతూనే ఉంది. ఇన్ స్టాల్ గ్రామ్ లో ఆమె సొగసులు.. ఫ్యాషన్ స్టేట్‌మెంట్స్ ఫ్యాన్స్‌ను మరింత దగ్గర చేసాయి. ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఫోటోలు నెట్టింట సెన్సేషన్ అవుతున్నాయి. తాజాగా తేజస్వి రెడ్ కలర్ బికినీలో దిగిన ఫోటోలను షేర్ చేసింది. అంటూ క్యాప్షన్ పెట్టిన ఆ ఫోటోలు నెటిజన్లను ఆకర్షిస్తున్నాయి. ఆ డీప్ రెడ్ టోన్ లుక్‌తో తేజస్వి స్టన్నింగ్‌గా కనిపిస్తోంది. కూల్ సన్‌గ్లాసెస్, క్లీన్ అండ్ క్లాసీ లుక్‌తో స్మార్ట్‌గా పోజులిస్తూ అందరినీ అట్రాక్ట్ చేసింది. ఈ ఫోటోల్లోని గ్లామర్ దెబ్బకు ఫ్యాన్స్ ఫిదా అయ్యారు. ప్రైవేట్ పూల్ సైడ్‌లో ఈ ఫోటో షూట్ చేసినట్టుగా కనిపిస్తోంది. అంతకు ముందు కూడా తన ఫిట్‌నెస్, స్టైలిష్ డ్రెస్సింగ్ సెన్స్‌తో తేజస్వి తరచూ సోషల్ మీడియా ఫాలోవర్లను అలరిస్తుంది. గ్లామర్ ఫోటో షూట్స్ తో తన అందాన్ని హైలైట్ చేస్తూ ఉండటం ఆమెకి కొత్తేమి కాదు. ఈసారి తేజస్వి చేసిన ఫోటో షూట్ గతంలో ఎన్నడూ లేనంత హాట్ టాపిక్ అయింది. ఫ్యాన్స్ కామెంట్స్ కూడా అదే రేంజ్ లో వచ్చాయి. కెరీర్‌లో సక్సెస్ కోసం ఎదురుచూస్తున్న తేజస్వి.. ఇదే విధంగా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదిస్తోంది. ప్రస్తుతం తేజస్వి కొన్ని చిన్న సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ, ఆమె లుక్స్ మాత్రం పెద్ద హీరోయిన్స్‌కు ఏ మాత్రం తీసిపోవడం లేదు. ఇక అమ్మడు త్వరలోనే మంచి బ్రేక్ అందుకుంటుందని అభిమానులు ఆశిస్తున్నారు. ఈ ఫోటోలు చూస్తుంటే, ఆమె గ్లామర్ రేంజ్ ఏ స్థాయిలో ఉందో చెప్పక్కర్లేదు. మరి ఈ గ్లామర్ లుక్స్ ద్వారా అమ్మడికి ఇంకా ఏమైనా అవకాశాలు పెరుగుతాయా లేదో చూడాలి.

# నా విలువను పెంచదు..



ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న భామల్లో ఒకరు సాయి పల్లవి. ఈ బ్యూటీ నటిస్తోన్న సినిమాల్లో ఒకటి అమరన్. శివకార్తికేయన్ నటిస్తోన్న ఈ చిత్రం అక్టోబర్ 31న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది. సాధారణంగా బాలీవుడ్ సెలబ్రిటీలు తమ స్టార్‌డమ్, మార్కెట్‌ను పెంచుకునేందుకు పీఆర్ ఏజెన్సీలను పెట్టుకుంటారని తెలిసిందే. అమరన్ ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న సాయిపల్లవి బీటౌన్‌లో పీఆర్ మాఫియా గురించి చెప్పుకొచ్చింది. తన ఇమేజ్‌ను పెంచుకోవడానికి పీఆర్ ఏజెన్సీ ఆఫర్‌ను తిరస్కరించిందట సాయిపల్లవి. ఈ విషయాన్ని ఓ ఇంటర్వ్యూలో చెప్పింది. బాలీవుడ్‌కి చెందిన ఓ వ్యక్తి ప్రొఫెషనల్‌గా నా ఇమేజ్‌ను మరింత పెంచుకునేందుకు ఏజెన్సీ అవసరమా..? అని అడిగాడు. అలా చేస్తే నేను లైమ్‌లైట్‌లో ఉంటా. అందరూ నా గురించి మాట్లాడతారని అతడు చెప్పాడు. నేను మాత్రం వద్దని చెప్పాను. ఎందుకంటే పీఆర్ ఏమీ ఇవ్వదు. అంతేకాదు పీఆర్ నా విలువను పెంచదు. నా గురించి తరచూ మాట్లాడితే జనాలకు విసుగు వస్తుంది. నేను ఖాళీ పబ్లిసిటీ కంటే నిజమైన అనుబంధానికి ఎక్కువ విలువ ఇస్తానని చెప్పుకొచ్చింది సాయిపల్లవి. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. సాయిపల్లవి మరోవైపు నాగచైతన్య హీరోగా నటిస్తోన్న తండేల్‌లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇందులో శ్రీకాకుళం అమ్మాయి సత్యగా కనిపించనుంది. హిందీలో రామాయణతోపాటు టైటిల్ ఫిక్స్ కాని మరో సినిమా కూడా చేస్తోంది.

# ప్రశాంత్ నీల్ లైనప్.. డౌట్స్ అక్కర్లే!

ఇండియా వ్యాప్తంగా ఎన్నో భాషలు ఉన్నా.. అందులో కొన్ని ఇండస్ట్రీల్లో మాత్రమే పాన్ ఇండియా రేంజ్‌లో పేరున్న దర్శకులు ఉన్నారు. మరీ ముఖ్యంగా సౌత్ ఇండియాలో ఇప్పటికే కొందరు డైరెక్టర్లు తమదైన మార్కును చూపించారు. అలాంటి వారిలో కన్నడ ఇండస్ట్రీకి చెందిన ప్రశాంత్ నీల్ ఒకడు. 'కేజీఎఫ్' ఫ్రాంచైజీతో దేశ వ్యాప్తంగా ప్రభావాన్ని చూపించిన అతడు.. వరుస ప్రాజెక్టులతో దూసుకెళ్తున్నాడు. 'కేజీఎఫ్'తో వరల్డ్ ఫేమస్ అయిన ప్రశాంత్ నీల్.. ఆ తర్వాత పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌తో 'సలార్: సీజ్‌ఫైర్' సినిమాను చేశాడు. ఇది మంచి రెస్పాన్స్‌ను అందుకోవడంతో పాటు బాక్సాఫీస్ మీద భారీ ప్రభావాన్నే చూపించింది. దీని తర్వాత అతడు ఈ చిత్రం సీక్వెల్‌ను చేస్తున్నట్లు ప్రకటించాడు. అలాగే, జూనియర్ ఎన్టీఆర్‌తోనూ ఓ భారీ ప్రాజెక్టును అనౌన్స్ చేసేశాడు. ప్రశాంత్ నీల్ తన తదుపరి ప్రాజెక్టును జూనియర్ ఎన్టీఆర్‌తోనే చేస్తాడని, ప్రస్తుతం ఈ మూవీకి సంబంధించిన వర్క్‌నే చేస్తున్నాడని జోరుగా వార్తలు వస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభాస్ పుట్టినరోజును పురస్కరించుకుని హొంబళే ఫిల్మ్స్ సంస్థ 'సలార్ 2' సినిమా షూటింగ్ ప్రారంభం అయిందని అధికారికంగా ప్రకటించింది. దీంతో ప్రశాంత్ లైనప్‌పై అనుమానాలు పెరిగిపోయాయి. వాస్తవానికి ప్రశాంత్ నీల్ ముందుగా జూనియర్ ఎన్టీఆర్ సినిమానే చేయాలని అనుకున్నా.. హొంబళే సంస్థ 'సలార్ 2'నే కంప్లీట్ చేయాలని పట్టుబట్టినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే, ప్రభాస్ ఇప్పుడు వరుసగా 'ది రాజా సాబ్'తో పాటు 'ఫౌజీ' మూవీలను చేసేందుకు ప్లాన్ చేసుకున్నాడు. కాబట్టి 'సలార్ 2' మూవీకి ఇప్పట్లో డేట్లు కేటాయించలేడు. కాబట్టి ఈ విషయంలో ప్రశాంత్ నీల్ సేఫ్ అయిపోయాడని అనుకోవచ్చు. జూనియర్ ఎన్టీఆర్ కూడా ఇప్పుడు 'వార్ 2' సినిమా షూటింగ్‌లోనే పాల్గొంటున్నాడు. వచ్చే జనవరి లేదా ఫిబ్రవరి వరకూ అతడు కూడా ఖాళీగా ఉండడు. కాబట్టి అప్పటి వరకూ ప్రశాంత్ తన పనులతో తాను బిజీగా ఉండొచ్చు. ఆ తర్వాత ఎన్టీఆర్ సినిమాను పట్టాలెక్కించే అవకాశం ఉంది. అంటే ప్రస్తుతానికి ప్రశాంత్ నీల్ ఓటు తారక్‌కు మాత్రమే వేయాలని చూస్తున్నట్లు చెప్పుకోవచ్చు.

# ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన పుట్టగొడుగులు..

కాశ్మీర్‌లో పెరుగుతున్న గుచ్చి మష్రూమ్ ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన పుట్టగొడుగులలో ఒకటి. ఇది చాంటెరెల్స్, యూరోపియన్ వైట్ ట్రఫుల్ లేదా యార్సా గున్‌బు ..వీటికంటే ఈ పుట్టగొడుగుల ధర వేలల్లో ఉంటుంది. అయితే ప్రపంచంలోని ఐదు అత్యంత ఖరీదైన పుట్టగొడుగులలో ఒకటైన గుచ్చి భారతదేశంలోని దక్షిణ, ఉత్తర కాశ్మీర్‌లో మాత్రమే లభిస్తుంది. వీటి ప్రత్యేకత ఏంటంటే..వీటిని మానవులు ఫామ్ చేయలేరు. ఎందుకంటే అవి వాటికంతట అవే సహజసిద్ధంగా పెరుగుతుంటాయి. ఇంగ్లీషులో మోరెల్స్ అని, ఉర్దూలో గుచ్చి అని అంటారు. కొండలపై నివసించే వారు వీటిని కష్టపడి సేకరించి డబ్బు సంపాదించుకుంటున్నారు. దీన్ని ప్రకృతి యొక్క అమూల్యమైన నిధిగా అంటుంటారు. వీటిని సేకరించాలంటే ఎత్తైన కొండలు, పర్వతాలను ఎక్కాల్సి ఉంటుంది. కాగా గుచ్చి పుట్టగొడుగులు మార్చి,ఏప్రిల్ నెలల్లో ఎక్కువగా లభిస్తాయి. ఈ సమయంలో ఉరుములతో కూడిన వర్షం కురుస్తుంది. కాశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో ఉన్న చాలా అందమైన గ్రామం అరిపాల్‌లో గుచ్చి ఎక్కువగా లభిస్తుంది. ఇక్కడ వీటిని ఎండబెట్టి మార్కెట్లోకి విక్రయిస్తుంటారు. నాణ్యమైన గుచ్చి కిలో రూ.40 వేల వరకు విక్రయిస్తున్నారని తెలిస్తే



ఆశ్చర్యపోతారు.చైనీస్,అరబిక్, ఇటాలియన్ వంటి అనేక రకాల వంటకాల్లో వీటిని ఉపయోగిస్తున్నప్పటికీ, కాశ్మీరీ ఆహారంలో వీటిని ఎక్కువగా ఇష్టపడతారు. వాటిని పులావ్, కోర్మా లేదా స్టఫింగ్‌లో తయారుచేసే రుచి మరే ఇతర వంటకాల్లో చూడలేము.

# రోగ నిరోధక శక్తిని పెంచే ఫుడ్స్..

రోగ నిరోధక శక్తి గురించి ఇప్పుడిప్పుడే అవగాహన పెరుగుతుంది. ఇమ్యూనిటీ ఉన్నప్పుడే జలుబు, దగ్గు, ఫీవర్ తోపాటు అనేక రోగాలను శరీరం ఎదుర్కొంటుంది. లేదంటే మనిషి వ్యాధితో మంచానికే పరిమితం కావాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. అందుకే ఇమ్యూనిటీ ఇంపార్టెంట్ అని చెప్తారు నిపుణులు. రోగ నిరోధక శక్తి పెంచుకునేందుకు తీసుకోవాల్సి ఆహారం గురించి వివరిస్తున్నారు. విటమిన్ ఎ, సి, ఇలతో కూడిన పాలకూర.. రోగ నిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది. ఫ్రీరాడికల్స్ తో పోరాడే యాంటీ ఆక్సిడెంట్లను కలిగి ఉంది. ఐరన్, మెగ్నీషియం మూలంగా ఉన్న ఈ ఆకు కూర.. సంపూర్ణ ఆరోగ్యానికి మద్దతిస్తుంది. బాదం విటమిన్ ఇ గొప్ప మూలం. కాగా ఆరోగ్యకరమైన ఫ్యాట్స్, ఫైబర్, ప్రోటీన్స్ కలిగి ఉంటుంది. శక్తి స్థాయిలను పెంచి ఆరోగ్య నిర్వహణకు హెల్ప్ అవుతుంది. పసుపులోని యాంటీ ఇన్‌ఫ్లమెటరీ పదార్థం కర్కుమిన్ ఇమ్యూనిటీ పవర్ ను పెంచుతుంది. యాంటీ ఆక్సిడెంట్ గుణాలు కలిగిన పసుపు.. ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే హాని నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. అల్లం యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమెటరీ లక్షణాలు కలిగి ఉంటుంది. జీర్ణక్రియకు సహాయపడుతుంది. వికారం తగ్గిస్తుంది. హానికారకమైన వ్యాధికారక క్రిములతో పోరాడటం, వాపును తగ్గించడం ద్వారా రోగ నిరోధక



శక్తిని పెంచుతుంది. వెల్లుల్లిలోని అల్లిసిన్ ఇమ్యునిటీ పవర్ పెంచేందుకు ప్రసిద్ధి చెందింది. ఇది రోగ నిరోధక ప్రతిస్పందనను పెంచుతుంది. రక్తపోటు తగ్గించడంలో సహాయపడుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. పెరుగులో ప్రోబయోటిక్స్ పుష్కలంగా ఉంటాయి. పేగు ఆరోగ్యానికితోడ్పడుతుంది. ప్రోటీన్, కాల్షియం,విటమిన్ డి మూలంగా ఉన్న ఇది పూర్తి ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. విటమిన్లు ఏ, సి, ఈ.. ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్ల పవర్ హౌజ్ బ్రోకలీ.

# మనిషి చనిపోయిన తర్వాత ఏమి జరుగుతుంది..?

## ఇదిగో ఈమె చూసిందట...

**తెలంగాణ పత్రిక స్టేట్ బ్యూరో:** మనిషి పుట్టాక మరణం సహజం, జన్మించిన వ్యక్తి మరణించక తప్పదు,అసలు మనిషి చనిపోయిన తర్వాత ఏం జరుగుతుంది.?అనేది అంత చిక్కని ప్రశ్న.అయితే దీని గురించి కొందరు శాస్త్రవేత్తలు కొన్నేళ్లుగా పరిశోధనలు చేస్తున్నారు. నియర్ డెత్ ఎక్స్ పీరియెన్సెస్ గురించి తెలుసుకోవటం కష్టమని వారు చెబుతున్నారు.అయితే,తాజాగా అమెరికాలోని కొలరాడోకు చెందిన 33ఏళ్ల బ్రయానా లాఫర్జీ అనే మహిళ చనిపోయిన తరువాత ఏం జరుగుతుందో చెప్పింది. బ్రయానా లాఫర్టీ ఎనిమిది నిమిషాల పాటు క్లినికల్ మరణాన్ని పొందింది.ఆ సమయంలో తాను పొందిన అనుభవాలను ఆమె వివరించింది.చావు భ్రాంతి మాత్రమే అని ఆత్మకు చావు ఉండదని ఆ మహిళ పేర్కొంది.బ్రయానా లాఫర్టీ మైక్లోనస్ డైస్టోనియా అనే ప్రాణాంతకమైన న్యూరలాజికల్ వ్యాధితో బాధపడుతుంది.ఆమె ఎనిమిది నిమిషాల పాటు మెడికల్ గా చనిపోయింది.తాను చనిపోయిన తరువాత ఏం జరిగిందనే విషయాలు చెప్పింది.తాను చనిపోయిన తరువాత అంతా చీకటిగా కనిపించింది.కొద్దిసేపటి తరువాత తాను మరో లోకంలోకి ప్రవేశించాను.ఆ సమయంలో నేను క్లినికల్ గా చనిపోయినట్లు డాక్టర్లు డిక్లేర్ చేసినట్లు నాకు గుర్తుంది. కానీ,నేను మాత్రం స్పృహలోనే ఉన్నట్లు అనిపించింది.నా ఫిజికల్ బాడీ నుంచి నన్ను వేరుచేసినట్లు అనిపించింది.అయినప్పటికీ నేను బతికే ఉన్నానన్న అనుభూతి కలిగింది.చనిపోయేటప్పుడు నాకు ఎలాంటి నొప్పి,బాధ కలగలేదు. బదులుగా ఎంతో మన:శాంతి కలిగింది అంటూ బ్రయానా లాఫర్టీ తెలిపింది.దేహం నుంచి వేరుపడ్డాక నా శరీరంపై నుంచి ఆత్మ ఎగురుతూ వెళ్లిపోయింది.తరువాత నేను మరో ప్రపంచంలోకి ప్రవేశించాను. అక్కడ మనుషులుకాని జీవులను కలిశాను అంటూ బ్రయానా వివరించింది. అక్కడ సమయం లేదు. అయితే,ప్రతిదీ చాలా సందర్భోచితంగా ఉంది. మనుషులుగా మన అనుభవాలు ఎంత తాత్కాలికమో నాకు అనిపిస్తుంది అని బ్రియానా చెప్పింది.మరణం తరువాత ఆలోచనలు పూర్తిగా మారుతాయని చెప్పింది.ఆమె చెప్పిన ప్రకారం,మళ్లీ లోకానికి తిరిగి వచ్చిన తరువాత ఆమె చాలా సమస్యలను ఎదుర్కొంది.నడవడం, మాట్లాడటం కూడా కష్టం అనిపించింది.పిట్యూటరీ గ్రంథిలో సమస్య కారణంగా ఆమె మెదడు శస్త్రచికిత్స కూడా చేయించుకోవలసి వచ్చింది.నేను ఎందుకు అనారోగ్యానికి గురయ్యానో ఇప్పుడు అర్థమవుతుంది.ఏది జరిగినా ఏదో ఒక ప్రయోజనం కోసం జరుగుతుందని ఆమె చెప్పింది.




## పాస్ పోర్ట్ పోయినది...




మేకల గంగాధర్ s/o కొమురయ్య అను నేను బండపల్లి వాసిని నేను బండపల్లి నుండి ఏనుగంటి వెళ్తుండగా మార్గం మధ్యలో నా పాసుపోర్టు పోయినది. నేను బండపల్లి గ్రామంలో ఇంటి నెం.3-35/2 నందు నివసించుచున్నాను. పాసుపోర్టు NO:L6325813 నాకు చెందిన నంబరు గల పాస్ పోర్టు ఎవరికైనా దొరికిన యేడల చందుర్తి పోలీస్ స్టేషన్ వారికి గాని ఈ క్రింది ఉదహరించిన సెల్ నెంబర్ కానీ తెలియ జేయవ లసిందిగా ప్రార్థించుచున్నాను.

ఇట్లు
మేకల గంగాధర్
9100765161
గ్రామం -బండపల్లి.
మండలం - చందుర్తి.
జిల్లా - రాజన్న సిరిసిల్ల


Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

# అమ్మమాట అంగన్వాడి బాట కార్యక్రమం



దుబ్బాక ప్రతినిధి, జూన్10(తెలంగాణ పత్రిక)::ఈ నెల పదిహేడు వరకు జరిగే అమ్మమాట అంగన్వాడి బాట కార్యక్రమంలోభాగంగా మంగళవారం దుబ్బాక మండలం రాజక్కపేట గ్రామంలోని అంగన్వాడి కేంద్రం(3)ను దుబ్బాక సీడిపిఓ ఎల్లయ్య సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాక ప్రాజెక్ట్ పరిధిలోని 207 అంగన్వాడి కేంద్రాలలో షెడ్యూల్ ప్రకారం ప్రతి సెంటర్ ను శుభ్రపరచి, బంతిపూల దండలతో, అలంకరించి ఫ్రీ స్కూల్ పిల్లల తల్లిదండ్రులను ఆహ్వానించాలన్నారు. ఈ మధ్యకాలంలో అంగన్వాడి కేంద్రాలలో ఏర్పాటు చేస్తున్న ఫర్నిచర్ వసతులను, పూర్వ ప్రాథమిక విద్య బోధన, పాఠ్యపుస్తకాలు, ప్రాథమిక పాఠశాల అవరణలోని కేంద్రాలకు ఏక రూప దుస్తుల గురించి పిల్లల తల్లి దండ్రులకు వివరించారు. ఈ సంవత్సరం అంగన్వాడి నుండి ప్రైవేటు పాఠశాలకు పంపాలనుకున్న పిల్లల తల్లిదండ్రులకు మీటింగ్ నిర్వహించి వారికి అంగన్వాడిలోనే ఫ్రీ స్కూల్ ను కొనసాగించాలని కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం పిల్లలకు ఎగ్ బిర్యాని, ఎగ్ పలావ్ ఏర్పాటు చేసిన భోజనాన్ని పరేశిలించారు.ఈ కార్యక్రమంలో పోషణ్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ శ్యాంసన్, అంగన్వాడి టీచర్ చైతన్య, ఆయా, పిల్లలు వారి తల్లదండ్రులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు,కళ్యాణ లక్ష్మీ,షాధి ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 10 ( తెలంగాణ పత్రిక)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం వై ఎస్ ఎన్ గార్డెన్ లో మంగళవారం రోజున కళ్యాణ లక్ష్మీ,షాధి ముబారక్ చెక్కులు,ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పంపిణీ చేసారు.ఆలేరు మండలంలో,పట్టణంలో 161 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను,,441 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను బీర్ల అయిలయ్య చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ...తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి సంక్షేమ పథకాలు,ఇతర అభివృద్ధి పథకాలను ఆలేరు శాసనసభ్యులు సవివరంగా సభాముఖంగా తెలియజేయడం జరిగినది.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడం జరుగుచున్నదని,అలాగే భూములను దుర్వినియోగం చేసినటువంటి ధరణి ని రద్దు చేసి అందరికీ న్యాయం జరగాలని భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి అమలు చేయడం జరిగినదిని,భూభారతి వలన ప్రతి ఒక్క రైతుకు న్యాయం జరుగుతుందని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల సర్టిఫికెట్ల పంపిణీ పూర్తి పారదర్శకంగా పార్టీలకతీతంగా బీదవారికి మాత్రమే ఇవ్వడం జరిగినదని,ఇది కాంగ్రెస్ ప్రభుత్వ పారదర్శకత అని నిరూపించుకోవడం జరిగినదన్నారు.ఆలేరు మండలము, ఆలేరు పట్టణానికి చెందిన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేయడం కార్యక్రమం ఆలేరు పట్టణ అధ్యక్షులు ఎంఏ ఎజాజ్ ఆధ్వర్యంలో చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



అండెమ్ సంజీవరెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రటరీ జనగామ ఉపేందర్ రెడ్డి.జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మా వెంకటస్వామి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎంఏ ఎజాజ్,మండల పార్టీ అధ్యక్షులు కొండ్రాజు వెంకటేశ్వరరాజు,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చింతలపాని సునీత శ్రీనివాస్ రెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్ కట్టే గుమ్మల సాగర్ రెడ్డి,ఎంఎస్ విజయ్ కుమార్,ఎ ఎం సి డైరెక్టర్ ఎగ్గిడి యాదగిరి,ఎగ్గిడి శ్రీశైలం,బీజన భాస్కర్,నరేందర్ రెడ్డి,కలకుంట్ల లోకేష్,జూకంటి సంపత్,కుళ నర్సింలుకాసుల భాస్కర్,పర్రె రమేష్,విక్రమ్,పల్లె ఉప్పలయ్య, చకిలం శ్రీను, మన్నె సంతోష్,కంసాని మహేష్,పల్లె నవీన్,కందగట్లనరేందర్, సుక్క రామస్వామి, బయ్య జ్ఞానేందర్ పాము అనిత,అంగడి అంజనేయులు, ఎండి జావిద్,పర్రె నరేష్,ఎం డి గౌస్,ఆలేటి పాండు,మండల ప్రజాప్రతినిధులు,అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

# కష్టపడ్డ ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు లభిస్తుంది

## రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, జూన్, 10, తెలంగాణ పత్రిక :ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలనీ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.మంగళవారం వేములవాడ పట్టణంలోని ఎస్ ఆర్ ఆర్ గ్రాండ్ లో జరిగిన వేములవాడ నియోజకవర్గం సోషల్ మీడియా సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాట్లాడుతూ గత ఎన్నికల్లో వేములవాడ ఎమ్మెల్యేగా గెలవడంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ ల పాత్ర మరువలేనిదనీ తెలిపారు.అనాడు పిసిసి అధ్యక్షునిగా రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ ప్రభుత్వం పై ,దొరల పాలనకు చరమ గీతం పడండి అని చెప్పిన సందేశాన్ని గ్రామ గ్రామాన ప్రతి ఒక్కరికీ చెరవేసింది సోషల్ మీడియా వారియర్స్ అని అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ మందుకు పోతున్న సందర్భంగా ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజలకు సోషల్ మీడియా వారియర్స్ చెరవేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీలు తెరిస్తే బిఆర్ఎస్ పార్టీ దుబాయ్ కేంద్రంగా వాట్స్ అప్ యూనివర్సిటీలను తెరిచి ప్రభుత్వం పై ఆరోపణలు చేస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వం పై ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని ఏప్పటికప్పుడు తిప్పికొట్టాలని పేర్కొన్నారు. కష్టపడ్డవారికి



తప్పకుండా గుర్తింపు ఉంటుందన్నారు.దానికి నిదర్శనమే సోషల్ మీడియా వారియర్స్ గా ఉన్న వారికి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లుగా నియమించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ బొజ్జ మల్లేష్, జిల్లా కోకన్వీనర్ కనికరపు రాకేష్, వేములవాడ పట్టణ కన్వీనర్ ఎర్ర శ్రావణ్, వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు న్యాత నవీన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,పలు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,అన్ని మండలాల కోఆర్డినేటర్లు, గ్రామ శాఖ కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడ మండంలో త్వరలో

# కెనరా బ్యాంక్ సేవలు ప్రారంభం

## మంజూరు చేయించిన జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ కు కృతజ్ఞతలు తెలిపిన బీజేపీ కొత్తగూడ మండల నాయకులు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జూన్ 10. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాద్ జిల్లా, కొత్తగూడ మండలానికీ కెనరా బ్యాంక్ మంజూరుకీ కృషి చేసిన, జాతీయ ఎస్టి కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ కు, బీజేపీ గిరిజన మోర్చా వనభందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ నవీన్ నాయక్ ఆధ్వర్యంలో, బీజేపీ కొత్తగూడ మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి, ఏజెన్సీ మండలం కొత్తగూడ లో కెనరా బ్యాంక్ మంజూరు చేయించినందుకు, శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్బంగా బీజేపీ గిరిజన మోర్చా వనభందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ నవీన్ నాయక్ మాట్లాడుతూ.. కొత్తగూడ మండలంలో ఒకటే బ్యాంక్ ఉ ఒడటం వల్ల, బ్యాంక్ సౌకర్యం సకాలంలో అందకపోవడం తో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయం పై గతంలో జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ కు మండల ప్రక్షాన బీజేపీ పార్టీ నాయకులు విన్నవించగా, సానుకూలంగా స్పందించిన హుస్సేన్ నాయక్ బ్యాంక్ ఉన్నత అధికారులతో మాట్లాడి, కొత్తగూడ మండల ప్రజల చిరకాల కోరిక బ్యాంక్ ను మంజూరు చేయించినందుకు, కొత్తగూడ మండల ప్రజల



పక్షాన, భారతీయ జనతా పార్టీ తరుపున కృతజ్ఞతలు తెలిపారు.గూడూరు మాజీ ఎంపీపీ చెల్పూరి వెంకన్న, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ రాంబాబు నాయక్, బీజేపీ మండల అధ్యక్షులు యాదగిరి మురళి, ప్రధాన కార్యదర్శి వజ్జ రవి, మండల ఉపాధ్యక్షుడు కొట్టె శ్రీను, సీనియర్ నాయకులు సిరబోయిన యాకయ్య, దండు ప్రవీణ్, పెనుక రామయ్య, బోడ సుమన్, బాధవత్ లక్ష్మణ్, చిలుకల కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వైరా పట్టణ అధ్యక్ష పదవి ఆర్యవైశ్యులకు కేటాయించాలని వినతి



తెలంగాణ పత్రిక: ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్/ వైరా జూన్ 10:వైరా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని ఆర్యవైశ్యులకే కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కు కల్వ సుజాత అభిమాన సంఘం రాష్ట్ర నాయకులు గ్రంధి ప్రమాణ కుమార్ మిట్టపల్లి నాగి,ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం అందజేశారు వైరా పట్టణంలో గతంలో అధ్యక్ష పదవిని కాంగ్రెస్ పార్టీ ఆర్యవైశ్యులకే కేటాయించిందని ఆ ఆనవాయితీని కూడా కొనసాగించాలని మెజార్టీ కమ్యూనిటీ వర్గమైన మాకు అధ్యక్ష పదవి ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు ఎంతో మంది కార్యకర్తలు ఇప్పటికి కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్నారని మెజార్టీ కుటుంబాలు కూడా కాంగ్రెస్ పార్టీ బాటలోనే నడుస్తోందని ఈ సందర్భంగా వారు విన్నవించారు కావున జిల్లా అధ్యక్షులు మా విన్నపాన్ని మన్నించి అధ్యక్ష పదవిని ఆర్యవైశ్యులకే కేటాయించే విధంగా పెద్ద మనసుతో ఆలోచించే నిర్ణయం తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

# పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే కుంభం

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జూన్ 10: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్లో ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన లబ్ధిదారులు తమ శక్తి మేరకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్ లో జరిగిన ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన పత్రాలను ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 400 నుండి 600 లోపు చదరపు అడుగుల మధ్యలోపు ఇండ్లు నిర్మించుకోవాలని సూచించారు. మండల వ్యాప్తంగా మంజూరైన 586 ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరయ్యాయని,పెండింగ్ లో ఉన్న మిగతా లబ్ధిదారులకు వారం రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా చేపట్టామని అన్నారు. ఇళ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం నాలుగు విడతల వారిగా రూ.5 లక్షలను మంజూరు చేస్తుందని అన్నారు. నెలరోజుల్లో నిర్మాణాలు ప్రారంభించాలని, లేని పక్షంలో మంజూరైన ఇళ్లు రద్దు అయ్యే అవకాశాలుంటాయని పేర్కొన్నారు. ఇంటి నిర్మాణంలో పూర్తి సహకారం ప్రభుత్వం అందిస్తోందని, నిర్మాణాలకు ఇసుకను ఉచితంగా సరఫరా చేస్తామన్నారు. ఇళ్ల నిర్మాణంలో నిధుల మంజూరుకు లబ్ధిదారులు అధికారులు, దళారులను ఆశ్ర యించవద్దని స్పష్టం చేశారు. నయా పైసా చెల్లించాల్సిన అవసరం లేదని అన్నారు. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను చేపట్టి పనులను వేగవంతం చేసి ఇందిరమ్మ ఇంటి కలను సాకారం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, పట్టణ





అధ్యక్షుడు కంకల కిష్టయ్య, ఎఎంసి చైర్మన్ భీమా నాయక్, మత్స్యగిరి గుట్ట చైర్మన్ కొమ్మాడి నరేష్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి, ఆర్డిఓ శేఖర్ రెడ్డి, తహసిల్దార్ దశరథ, ఎంపీడీవో జితేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు నూతి రమేష్, కేశిరెడ్డి నీరజారెడ్డి, మాజీ సర్పంచులు పబ్బు ఉపేందర్ బోస్, మల్లం శ్రీనివాస్, బత్తిని సహదేవ్, కాసుల వెంకన్న, కొండూరు సాయి, భాస్కర్, ఇక్కుర్తి స్వామి, కాటం గణేష్ వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు రెవిన్యూ సిబ్బంది నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా చూడాలి:కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి ,జూన్ 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విద్యాసంస్థలను జూన్ 12న పునః ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారుమంగళవారం జిల్లా కలెక్టర్ దోమకొండ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/ జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల, వసతి గృహం, భోజనశాల, నివాసం,స్టోర్ రూం, మరుగుదొడ్లను పరిశీలించారు. విద్యాలయ ఆవరణలో మొక్క నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి సెలవులలో విద్యార్థులు లేకపోవడం మూలంగా ఉపయోగించకపోవడంతో తరగతి గదులు, వసతి గదులు, భోజనశాల, మరుగుదొడ్లు, విద్యాలయం ఆవరణ కొంచెం దుమ్ము, ధూళి, చెత్తతో ఉంటాయని సిబ్బందితో మొత్తం క్లీన్ చేయించాలని, విద్యాలయం ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి మొక్కలు నాటాలని, వాటర్ ట్యాంకులను పరిశుభ్రంగా కడిగించి ఎక్కడ లీక్ లేకుండా పైపుల ద్వారా అన్ని అవసరాలకు ఉపయోగపడేలా సిద్ధం చేయాలని, డార్మెటరీ పైన డోమ్ పైకప్పు గాలితో దెబ్బతిన్నందున సరి చేసి వర్షం నీరు దార్మట్ లో పడకుండా చూడాలని, విద్యార్థుల ఆహారం కోసం ఉపయోగించే సరుకులను నాణ్యమైన వాటిని వాడాలని కళాశాల ప్రిన్సిపాల్ చైతన్య ను ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జూన్ 12 న విద్యాసంస్థల పునః ప్రారంభం ఏర్పాటు చేయాలని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల జోనల్ ఆఫీసర్ పూర్ణచంద్రరావును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జ్యోతి, డీఎస్సీడివో వెంకటేష్ ఎంపీడీవో ప్రవీణ్, గురుకుల విద్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టీ.బీ రహిత సమాజం కోసం కృషి చేయాలి

## - వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్

తల్లాడ ,(తెలంగాణ పత్రిక) జూన్ -10:క్షయ రహిత సమాజం కోసం జిల్లాలో ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, ప్రభుత్వ లక్ష్యాన్ని వంద శాతం సఫలం చేయాలని,తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రత్నమనోహర్ .ఆర్ బి ఎస్ కే డాక్టర్ శ్రీనివాసరావు. నిరుపేదలైన ఐదుగురు టీబీ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లను అందించారు క్షయ వ్యాధి అనేది ఎక్కువగా పొగ తాగే వారిలో, పొగాకు ఉత్పత్తులు ఉ పయోగించే వారిలో, ఒకే నివాసంలో ఎక్కువమంది ఉండటం వల్ల మరియు సరైన పోషకాహారం తీసుకోకుండా ఉండే వారిలో ఎక్కువగా వస్తుంది. క్షయ వ్యాధి ఉన్నవారు మందుల వాడే సమయంలో సరియైన పోషకాహారం తీసుకోనట్లయితే వారికి తొందరగా వ్యాధి నయం కాదు. సరి అయిన పోషకాహారం తీసుకోవడానికి కొంతమంది యొక్క ఆర్థిక పరిస్థితి అనుకూలించకపోవడం వల్ల వారు పోషకాహారం తీసుకోలేకపోతున్నారు . అందువల్ల వారికి వ్యాధి తొందరగా నయం కాదు అటువంటి నిరుపేదలను గుర్తించి మనసున్న మంచి వారి నుండి పోషకాహారానికి కావలసిన వస్తువులను సేకరించి వారికి అంద



చేసినట్లయితే వారు వ్యాధి నుండి తొందరగా కోలుకొని సాధారణ జీవితం గడపటానికి అవకాశం ఉంటుంది కాబట్టి సహృదయం గల దాతలు ఈ యొక్క క్షయ వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకొని సరియైన పోషకాహారం అందజేయవలసినదిగా వైద్య సిబ్బంది తెలియజేసినారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ భాస్కర్. పెద్ద పుల్లయ్య మరియు టిబి సూపర్వైజర్ సురేష్ ,సంజయ్, కళావతి పాల్గొన్నారు

# రెబ్బెన ఫారెస్ట్ నర్సరీ కార్మికులకు వేతనాలు చెల్లించని ఎఫ్ ఎస్ ఓ కోమల్ పై చర్యలు తీసుకోవాలి

## ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్

తెలంగాణ పత్రిక ( ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి): కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని రెబ్బెన ఫారెస్ట్ నర్సరీలో పనిచేసిన కార్మికులకు పెండింగ్లో ఉ న్న వేతనాలు (గత సంవత్సరంకి సంబంధించినవి)చెల్లించాలని కోరుతూ మంగళవారం డిఎఫ్ఓ నీరజ్ కుమార్ కి , జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడుతూ రెబ్బెన ఫారెస్ట్ నర్సరీలో గత సంవత్సరం క్రితం పని చేసిన దానికి సంబంధించిన డబ్బులు అప్పటి ఎఫ్ఎస్ఓ కోమల్ వేతనాలు చెల్లించడం లేదని ఎన్నిసార్లు అడిగినా రేపు,మాకు అంటూ కాలయాపన చేస్తున్నారు తప్ప జీతాలు చెల్లించడం లేదని అన్నారు,కోమాలు ప్రస్తుతం సస్పెండ్ అయ్యి భూపాల పెల్లిలో ఉద్యోగం చేస్తున్నారని అన్నారని, ఇప్పటికైనా సుమారుగా 5 లక్షల రూపాయల పేమెంట్ రావాలని దానిని వెంటనే చెల్లించాలని కోరారు.కార్మికులు గత సంవత్సర కాలం నుంచి అప్పులు చేసి కుటుంబాలను పోషించుకుంటున్నారని కొన్ని కుటుంబాలు పస్తులు ఉంటున్నాయని అన్నారు.ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి వేతనాలు చెల్లించాలని లేనిపక్షంలో కార్మికులు వారి కుటుంబాలు రోడ్డు మీద పడే అవకాశం ఉందని అన్నారు, వేతనాలు చెల్లించని అలాగే కార్మికులను మోసం చేసిన ఎఫ్ఎస్ఓ కోమాల్ పై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫారెస్ట్ నర్సరీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘమిత్ర,జిల్లా ఉపాధ్యక్షుడు సతిష్,కార్మికులు దశరథం,పెంటయ్య, కవిత, నిర్మల, తార, స్వరూప, చిన్నక్క,సరిత తోపాటు తదితరులు పాల్గొన్నారు



## ప్రపంచ పర్యావరణ ఉత్సవాల్లో భాగంగా మొక్క నాటిన బీజేపీ నాయకులు



గజ్వేల్ ప్రతినిధి, జూన్ 10,(తెలంగాణ పత్రిక):ప్రపంచ పర్యావరణ ఉత్సవాల్లో సోమవారం గజ్వేల్ బీజేపీ నాయకులు ప్రధాని మోదీ పిలుపు మేరకు బీజేపీ నాయకుడు మాడ్గురి నర్సింహా తల్లి లక్ష్మమ్మ పేరుతో మొక్కను నాటారు. ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు చెప్యాలవెంకట్ రెడ్డి, గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి మాడ్గురి నర్సింహా ముదిరాజ్ మాట్లాడుతూ జాతీయ వన మహోత్సవం సందర్భంలో ప్రధాని మాటలు, వారి స్ఫూర్తితో మేము సైతం మొక్కలు నాటడం జరిగిందని, సమిష్టి కృషితోనే పర్యావరణ సంరక్షణ సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి నాయిని సందీప్ కుమార్ గారు, ఉపాధ్యక్షులు మైస విజయ్ కుమార్, యువ మోర్చా నాయకులు రాజేశ్వర్ చారి, సందరి రాజు, బూత్ అధ్యక్షులు గుప్తా రామకృష్ణ, మహిళా మోర్చా నాయకురాలు శివలింగం వినోద తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి తోనే భూ సమస్యల పరిష్కారం:తాసిల్దార్ కిరణ్ కుమార్



కోడిమ్యాల జూన్ 10:తెలంగాణ పత్రిక :కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామంలో మంగళవారం తాసిల్దార్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులు కార్యక్రమం నిర్వహించినారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి రెవిన్యూ సదస్సు కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని.రైతులు భూ పట్ట పుస్తకాలలో పేరు మార్పుడి, డిజిటల్ సంతకం, సర్వే నెంబర్ల మిస్సింగ్, సమస్యలపై రైతులకు వివరిస్తూ ఈ అవకాశాన్ని భూ సమస్యలు ఉన్న ప్రజలందరూ వినియోగించుకోవాలని తాసిల్దార్ కిరణ్ కుమార్ తెలిపారు.రైతుల నుండి పలు దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కిరణ్ కుమార్ ఆర్ఐ కరుణాకర్,రెవిన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జూన్ 10: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో దేవిశ్రీ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో లింగరాజు పల్లి గ్రామం నుండి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు 15 మందికి స్థానిక ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి ఇండ్ల పట్టాలు అందజేసి నారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు బొడిగె నరసింహ సమక్షంలో కమిటీ సభ్యులు యూత్ సభ్యులు 15 మంది లబ్ధిదారులు పాల్గొన్నారు, లబ్ధిదారులు ఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కుఘనస్వాగతం



కరీంనగర్ టౌన్, జూన్ 10(తెలంగాణ పత్రిక)మంత్రిగా ప్రమాణస్వీకారం చేసి తొలిసారి ధర్మపురి నియోజకవర్గం వెళ్తున్న క్రమంలో కరీంనగర్ బైపాస్ ఎన్టీర్ విగ్రహం వద్ద సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, ఎండి తాజుద్దీన్, కొరివి అరుణ కుమార్, సమద్ నవాబ్,గుండాటీ శ్రీనివాస్ రెడ్డి,మామిడి సత్యనారాయణ రెడ్డి,అట్టెపు వేణు,దన్న సింగ్,మీరజ్,మాసూమ్ ఖాన్,నెల్లి నరేష్,మూల జైపాల్,షబానా మహమ్మద్,ముల్కల కవిత,అస్తపురం తిరుమల,ఊరడి లత,జ్యోతిరెడ్డి,హసీనా తదితరులు పాల్గొన్నారు.

## ఊరూరా పాఠశాలల పరిశుభ్రత

గుండాల, తెలంగాణ పత్రిక: మండలంలోని ఆయా గ్రామాల్లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను పాఠశాల పున: ప్రారంభం కానున్న నేపథ్యంలో పాఠశాల ఆవరణలో పారిశుధ్య కార్మికుల చే పంచాయతీ కార్యదర్శులు శుభ్రం చేయించారు.



# పెంచిన బస్ పాస్ చార్జీలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి..!

### - పేద మధ్య తరగతి ప్రజలు, విద్యార్థుల నడ్డివిరిచేందుకు బస్ పాస్ ఛార్జీల పెంపు..!!- బత్తుల శంకర్ బాబు,బిజెపి హుస్నాబాద్ పట్టణ అధ్యక్షులు

హుస్నాబాద్ ప్రతినిధి జూన్ 10 (తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిన్న రాష్ట్ర వ్యాప్తంగా బస్ పాస్ ఛార్జీలను 20 శాతం పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు తీవ్రంగా వ్యతిరేకించారు. పేద, మధ్యతరగతి ప్రజలు, విద్యార్థులు మాత్రమే నిరంతరం లక్షాలాది మంది బస్సు ప్రయాణం చేస్తుంటురని, కానీ ప్రభుత్వం ఈ విధంగా పేద మధ్యతరగతి ప్రజల నడ్డివిరిచేందుకు బస్ పాస్ ఛార్జీలను పెంచడం సిగ్గు చేటాని మండ్డిపడ్డారు. నెలవారి రూట్ పాస్(రూ. 100 నుంచి రూ. 200), నెల వారి రూట్ పాస్ (జిల్లా బస్సులు)రూ. 100 నుంచి రూ. 300 వరకు,) విద్యార్థుల జనరల్ పాస్ ఏకంగా రూ. 200 పెంచడం, జనరల్ పాస్ రూ. 250 వరుకు పెంచడం ప్రభుత్వానికి, ఆర్టీసీకి తగదని అన్నారు. అదే సమయంలో టోల్ ప్లాజా యూజర్ ఛార్జీలు ఒక్కో ప్రయాణికుడి నుంచి రూ. 10 వసూలు చేసి, పేద, మధ్యతరగతి ప్రజలను ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక్క వైపు మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పిస్తున్నామని గొప్పలు



చెప్పుకుంటూ, మరో వైపు ఛార్జీలను పెంచి, సామాన్య ప్రజలపై తీవ్ర భారాన్ని మోపడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. వెంటనే పెంచిన బస్ పాస్ ఛార్జీలను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని బీజేపీ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు వరియోగుల అనంతస్వామి, బోడిగే వెంకటేష్, పట్టణ కార్యదర్శి వేల్పుల నాగార్జున్, అధికార ప్రతినిధి నారోజు నరేష్, పాల్గోన్నారు.

## ప్రజాసేవలోనే కొనసాగుతా : సట్టు తిరుమలేష్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 10 (తెలంగాణ పత్రిక): రాజపేట పట్టణ మండల అభివృద్ధి సంక్షేమం కోసం 25 సంవత్సరాలకు పైగా సేవలందిస్తూ వస్తున్నానని జీవితాంతం ప్రజాసేవలోనే కొనసాగుతానని రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అన్నారు. మంగళవారం సట్టు తిరుమలేష్ కు బిఆర్ఎస్ పార్టీ పక్షాన రాజపేట మండల నాయకులు,రాష్ట్ర నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాజపేట జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం ముందు ప్లెక్సీ ఏర్పాటు చేసి జన్మదిన వేడుకలు జరిపారు.కేక్ కట్ చేసి పిఠాయి పంపిణీ చేశారు. శాలువాలో పూలమాలలు చేనేత వస్త్రాలు పుష్పగుచ్చాలు ప్రత్యేక బహుమతులతో తిరుమలేష్ ను సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి,నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు ఎర్ర గోకుల జశ్వంత్, మాజీ జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, మండల పార్టీ సెక్రటరీ జనరల్ పాల సొసైటీ చైర్మన్ సంధిల భాస్కరు గౌడ్,గోపగాని బాలమణి యాదగిరి గౌడ్,రాజపేట పట్టణ శాఖ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెడిద వీరేశం,దొంకెన మహేందర్ గౌడ్, రామిండ్ల నరేందర్, నర్సిరెడ్డి, ఏమ్మా భాస్కర్,గంధమల్ల సురేష్, ఠాగూర్ భగత్ సింగ్,మండల పార్టీ ఉపాధ్యక్షులు మొలుగు సోమలింగం,జానకి కూతురు లింగం, గజ్జల రాజు, గుర్రం బాబు,చెరుకు కనకయ్య, గుంటి రాజయ్య, వెంకటేశం, సందుల వెంకటేశం, ఎర్రగోకుల చంద్రయ్య,లక్ష్మణ్ నాయక్,గొలన రవి,రాణి,లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సట్టు తిరుమలేష్ కృతజ్ఞతలు చెప్పారు.

## 5 సంవత్సరాలలోపు పిల్లలందరినీ అంగన్వాడి లో చేర్పించారు

### అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో పాల్గొన్న - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

తెలంగాణ పత్రిక,నల్లగొండ జూన్ 10: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పౌష్టికాహార పంపిణీ, పాఠశాల పూర్వ విద్య కార్యక్రమాల ద్వారా లబ్ధి పొందేందుకు 5 సంవత్సరాలలోపు పిల్లలందరినీ దగ్గర్లోని అంగన్వాడి కేంద్రాలలో నమోదు చేయించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 10 నుండి 17 వరకు నిర్వహిస్తున్న "అమ్మ మాట అంగన్వాడి బాట" కార్యక్రమంలో భాగంగా మంగళవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని గొల్లగూడ 3 వ అంగన్వాడి కేంద్రం పరిధిలో చిన్న పిల్లలతో నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.... గర్భిణీస్త్రీలు,బాలింతలు, 6 నెలల నుండి 5 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలు దగ్గర్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు కావాలని, ప్రభుత్వం వీరికోసం ప్రతిష్టాత్మకమైన పథకాలను అమలు చేస్తున్నదని,ప్రత్యేకించి చిన్న పిల్లలు, బాలింతలకు పౌష్టికాహార పంపిణీ, చిన్నపిల్లలకు పాఠశాల పూర్వ విద్యలో భాగంగా నేర్చుకోవాల్సిన అంశాలు తరగతి గదిలో నేరుగా విద్యనందించే విధానం కాకుండా, తొలిమెట్టు ఎలా ఉండాలన్న దానిపై ఏం బోధించాలనే దానిపై అంగన్వాడీ కేంద్రాల




ద్వారా నేర్పించడం జరుగుతుందన్నారు. ఇందుకుగాను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి కార్యక్రమాలను రూపొందిచాయని, వీటిని అంగన్వాడి స్థాయిలో అమలు చేయడం జరుగుతుందన్నారు .అందువల్ల తప్పనిసరిగా 5 సంవత్సరాలలోపు పిల్లలను స్థానికంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు చేయాలని ఆమె పునరుద్ఘాటించారు. జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, సిడిపివో హరిత,స్థానిక ప్రజా ప్రతినిధులు సుభాష్, తదితరులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### టి. మల్లికార్జున్, హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్

హుస్నాబాద్ ప్రతినిధి జూన్ 10 (తెలంగాణ పత్రిక):మన చుట్టూ ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెత్త చెదారం లేకుండా చూసుకోవాలని హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ అన్నారు మంగళవారం హుస్నాబాద్ పట్టణంలోని వివిధ వార్డులలో మురుగు కాలువలను మున్సిపల్ సిబ్బంది చేత శుభ్రం చేయించి చెత్తాచెదారాన్ని జెసిబిల సహాయంతో తొలగించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు పట్టణంలో విధిగా ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఎలాంటి రోగాల బారిన పడకుండా ఉంటారని ఆయన అన్నారు అదేవిధంగా రాబోయే వారాకాలం సీజనల్‌లో వ్యాధులు త్వరగా వస్తాయని,కాబట్టి పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చెత్త చెదారం లేకుండా చూసుకోవాలని పట్టణ ప్రజలకు సూచించారు. అనంతరం మహిళా సంఘాలకు సివిల్



హాస్పిటల్ లో హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సంపత్ రావు , సూపరిండెంట్ రమేష్ రెడ్డి ,ఆంధ్ర బ్యాంక్ మేనేజర్ సంజీవ్ , పర్యావరణ అధికారి రవి కుమార్, వార్డ్ ఆఫీసర్లు వెంకటేష్, సాంబరాజు,శివ, భవాని,వెంకటేష్,వంశీ, మమత, జలేంధర్,ప్రసాద్,సత్తార్, జవాన్ ప్రభాకర్, మెప్మా రిసోర్స్ పర్సన్స్ మరియు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాల్వంచలో మంగళవారం జరిగిన పలు శుభకార్యాల్లో పాల్గొన్న,రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల





కొత్తగూడెం ఆర్ సి జూన్ 10 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచలో మంగళవారం జరిగిన శుభ కార్యక్రమాల్లో,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు పాల్వంచ గట్టాయిగూడెం నివాసి కాంట్రాక్టర్,తల్లాడ శ్రీనివాస్ శ్రీదేవి, ల కుమారుడు,మహేష్ గుప్తా, నాగ సుప్రియ, ల వివాహ రిసెప్షన్లో,కొత్వాల, పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.పాల్వంచ ఐదో వార్డు గాంధీనగర్ నివాసి శ్రీ విజయ దుర్గ కంప్యూటర్స్ యజమాని మోర వెంకటేశ్వర్లు సుజాత, ల కుమారుడు,పవన్ నాగసాయి కుమార్, మంజుష వెంకటల, వివాహ రిసెప్షన్లో,కొత్వాల,పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో కొండం వెంకన్న ,కాపర్తి వెంకటాచారి, వై వెంకటేశ్వర్లు, కొత్వాల ఉమామహేశ్వరరావు, పాకలపాటి రోశయ్య చౌదరి, ఎన్ పాండురంగ చారి, వాసుమల్లసుందర్రావు, సాంబయ్య, ఆదాం, సమ్మయ్య, మాలోత్ కోటి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ(యం) వైరా డివిజన్ రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

### - డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం



భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఐ (యం) వైరా డివిజన్ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు జూన్ 13, 14, 15 తేదీల్లో కామేపల్లి మండలం లింగాల క్రాస్ రోడ్ వద్ద ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ యందు జరుగుతాయని సిపిఐ(యం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం తెలిపారు. పార్టీ గ్రామ శాఖ కార్యదర్శులు, మండల కమిటీ సభ్యులు అందరూ హాజరు కావాలని కోరారు. పార్టీ నాయకత్వానికి సైద్ధాంతిక రాజకీయ అవగాహన, ప్రజా సమస్యలపై భవిష్యత్తు పోరాటాలకు నాయకత్వం వహించే విధంగా ఈ రాజకీయ శిక్షణ తరగతులు ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. శిక్షణ తరగతులు బోధించడానికి పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వం హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఎంపికైన ప్రతినిధులు అందరూ మూడు రోజులపాటు జరిగే రాజకీయ శిక్షణ తరగతులను పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## డ్రైనేజీ నీళ్లతో వరదగా మారిన రోడ్లు




తెలంగాణ పత్రిక గంగాధర జూన్ 10:కరీంనగర్ జిల్లా లోని గంగాధర మండల కేంద్రంలో గల గట్టుబుత్కూర్ గ్రామం నుండి కొండన్నపల్లి వెళ్లే రోడ్డుపైకి గ్రామంలోని డ్రైనేజీ నీళ్లు వరదల వచ్చి వాహన దారుల రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. రాత్రి సమయంలో రోడ్ మీదికి వచ్చిన మురికి నీళ్ల లో రోడ్ మీద ఉన్న గుంతలు కనపడక తీవ్ర ఇబ్బందులకు గురి అవ్వుతున్నాం అని వాహన దారులు చెపుతున్నారు. వివిధ అవసరాల నిమిత్తం గ్రామ ప్రజలు మండల కేంద్రానికి వెళ్తు ఉంటారు. సంబంధిత శాఖ అధికారులు డ్రైనేజ్ మోరీలకు తగిన ఏర్పాట్లు చేయక డ్రైనేజీ నీళ్లు రోడ్లపైకి వస్తున్నాయని. ఇప్పటికైనా అధికారులు తగిన మరమ్మత్తులు చేసి డ్రైనేజీ నీళ్లు రోడ్ పైకి రాకుండా చూసుకోవాలని కోరుతున్నారు.

## వేణు గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపిన గడ్డం శేఖర్ యాదవ్ మల్చలం లింగమయ్య.



శంషాబాద్ ప్రతినిధి,జూన్ 10, తెలంగాణ పత్రిక..తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా నియమితులైన ముద్దామోని వేణు గౌడ్ ను శంషాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్, యాదవ్, చౌదరిగుడా సీనియర్ నాయకులు మల్చలం లింగమయ్య మంగళవారం నాడు ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసి పూల బొకే అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ తో పాటు జెలపల్లి నరేందర్, కౌన్సిలర్ బండి శ్రీకాంత్ యాదవ్,మండల్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ స్ రమేష్,బంగారం కుమార్, మహేందర్ బొబ్బిలి శేఖర్, ఎంపీటీసీ అశోక్, నాజిర్ భాయ్, గణేష్ నాయక్, మీట్టు తాజ్ బాబా, రవీందర్ నాయక్, జగన్నాధం, రవి నాయక్, జీవన్ గౌడ్, శేఖర్,రఘు, నర్సింహా ముదిరాజ్, ఉమామహేశ్వర్, చిరంజీవి గౌడ్, పల్సన్ రాకేష్, మల్చలం లింగామయ్య, దేవేందర్,ఘోస్ భాయ్, బిర్లా కృష్ణ,జగదీష్, శ్రీనాథ్,సందీప్,ప్రభు చారి పాల్గొన్నారు.

## 40 గొర్రెల ప్రాణాలు తీసిన పాత విద్యుత్ స్తంభం.. కాపరులకు తప్పిన ప్రమాదం

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం కటికనేపల్లి గ్రామ శివారులోని సున్నం మాటు ఒర్రె ప్రాంతంలో 11 కేవీ విద్యుత్ స్తంభంపై ఇన్సులేటర్ పగిలి విద్యుత్ సరఫరా కావడంతో చామనపల్లి గ్రామానికి చెందిన 40 గొర్రెలు షాక్‌తో మరణించాయి. మరో 30 గొర్రెలు తీవ్ర అస్వస్థతతో ప్రాణాపాయ స్థితిలో ఉన్నాయి.గొర్రెల కాపర్లు తెలిపిన వివరాల ప్రకారం.. చామనపల్లి గ్రామానికి చెందిన దాడి ఓదెలు, దాడి ఐలయ్య, నిట్టు ముజ్జయ్య, కడారి కొమురయ్య, నిట్టు లచ్చయ్య, ఆవుల భూమయ్య, బైర రాయలింగు, నిట్టు రాజు, నెట్టు మల్లయ్య, బొమ్మ లచ్చయ్యలకు చెందిన సుమారు 700 గొర్రెలు కటికనపల్లి గ్రామ శివారులో మేతకు వెళ్లాయి. ఆ సమయంలో సున్నం మాటు ఒర్రె మీదుగా ఏడుగురు గొర్రెల కాపలాదారులు గొర్రెల మందను దాటిస్తున్నారు. అయితే ఆ ఒర్రె వద్ద కొన్ని ఏళ్ల నాటి పాత విద్యుత్ స్తంభానికి తీగ మొక్కలు అల్లుకొని ఉండడంతో అకస్మాత్తుగా ప్రమాదవశాత్తు స్థంభంపై ఉన్న ఇన్సులేటర్ పగిలింది. దీంతో విద్యుత్ సరఫరా ఉండడంతో స్తంభం మీది నుంచి స్తంభం కింది వరకు విద్యుత్ సరఫరా జరిగి మంటలు వ్యాపించాయి.

## నవంబర్ లోగా ఇందిరా మహిళా శక్తి భవనాలు నిర్మాణాలు పూర్తి కావాలి:కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి ,జూన్ 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) నవంబర్ లోగా ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణం పూర్తయేలా పనులలో వేగం పెంచాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ పంచాయతీరాజ్ ఇంజనీర్ ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మంగళవారం కామారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం సమీపంలో నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరా మహిళ శక్తి భావన నిర్మాణం పనులు జిల్లాలో జరగాల్సి ఉందని అన్నారు. మేస్త్రీలను ఇతర కార్మికులను అధికంగా నియమించుకొని పనుల్లో వేగం పెంచి నవంబర్ లోగా పూర్తిస్థాయిలో నిర్మాణం పనులు జరిపించాలని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ డిఈ స్వామి దాస్, ఏఈ సంజయ్ ని ఆదేశించారు.

## కొత్తగూడ లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- జూన్ 10. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా, సోనియమ్మ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబాలకు విడతల వారీగా, ఐదు లక్షల రూపాయల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు. కొత్తగూడ మండల కేంద్రం పరిధిలోని, గుండం పల్లి లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య నేతృత్వంలో.. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, లబ్ధిదారులకు ఇంటి స్థలంలో ఇందిరమ్మ ఇండ్లు ముగ్గులు ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్. ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కు, ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి, తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క కు, గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు, కాంగ్రెస్ పార్టీ మండల కమిటీకి ప్రత్యేకంగా, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ధన్యవాదములు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ నాయకులు, గ్రామ కమిటీ సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట...



కొనరావుపేట సెక్టర్ సూపర్వైజర్ గంగా లక్ష్మి... కోనరావుపేట జూన్ 10 (తెలంగాణ పత్రిక): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట సెక్టర్ పరిధిలోని శివంగళ పల్లి నిమ్మపల్లి గ్రామాలలో అమ్మ మాట – అంగన్వాడి బాట కార్యక్రమాన్ని సూపర్వైజర్ గంగ లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గంగా లక్ష్మి మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరినీ అంగన్వాడీలో చేర్పించాలని, అంగన్వాడీలో చేరిన చిన్నారులకు మానసిక, శారీరక వృద్ధి, వ్యాధి నిరోధక టీకాలు, చిన్నారుల ఎదుగుదల కోసం ఆరోగ్య పరీక్షలు పౌష్టికాహారం ఆటపాటలతో కూడిన సామూహిక విద్య, అక్షరాభ్యాసాలు, పాలు గుడ్డు ఒకపూట సంపూర్ణ ఆహారం అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు అందిస్తున్నామని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మజీద్ సయ్యద్, అంగన్వాడీ టీచర్లు శారద,రేణుక,ఆయాలు, ఆశ వర్కర్లు గర్భవతులు తల్లులు పాల్గొన్నారు.

## పాఠశాలలో సౌకర్యాలు ఏర్పాటు చేయాలి"

### - స్పెషల్ ఆఫీసర్ సతీష్ యాదవ్

ఎల్లారెడ్డి, జూన్10(తెలంగాణ పత్రిక): జూన్ 12 నుంచి పాఠశాలలు ప్రారంభించనున్నందున బుధవారం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కాంప్లెక్స్ ఉపాధ్యాయులకు సదాశివనగర్ మండల స్పెషల్ ఆఫీసర్ సతీష్ యాదవ్ సూచించారు.సదాశివనగర్,కల్వరాల్,ఉత్నూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు,మధ్యాహ్న భోజన సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూన్ 12 నుంచి పాఠశాలలు ప్రారంభం కానున్నందున అన్ని విద్యాసంస్థలను తరగతి గదులు శుభ్రం చేయడంతో పాటు మరుగుదొడ్లు,తాగునీటి వసతి పునరుద్ధరించాలని కోరారు.మధ్యాహ్న భోజన సిబ్బంది వంట పాత్రలను శుభ్రపరచుకోవాలని విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సంతోష్ కుమార్,ఎంఈఓ యోసేఫ్ పాల్గొన్నారు.



## లక్ష్య సాధన దిశగా పాఠశాలల నిర్మాణంలో స్కావెంజర్ల పాత్ర కీలకం

### -మండల విద్యాధికారి చందా రమేష్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 10 ( తెలంగాణ పత్రిక): లక్ష సాధన దిశగా,ఆరోగ్యవంతమైన పాఠశాలల నిర్మాణానికి స్కావెంజెర్ల పాత్ర కీలకమని రాజపేట మండల విద్యాధికారి చంద రమేష్ అన్నారు.మంగళవారం స్థానిక మండల రిసోర్స్ కేంద్రంలో రాజపేట మండలం స్కావెంజర్లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా చందా రమేష్ విచ్చేసి మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు ఆరోగ్యం పైనే ఉందని అన్నారు.భావి భారత నిర్మాణాలుగా నేటి బాలలే రేపటి సమాజం అన్నారు.భావిభారత నిర్మాణం భవిష్యత్తు నిర్మానం లో కీలకపాత్ర స్కావెంజర్లదే నని అన్నారు.నేటి బాలలే రేపటి పౌరులు అని దేశ నిర్మాణం తరగతి గదిలో నిర్మిత మవుతుందని అన్నారు.వృత్తి ని యజ్ఞం లాగా భావించి వృత్తిని విభద్దతతో చేయాలన్నారు.గాంధీజీ కలలు కన్నా ఆదర్శవంతమైన సమాజాన్ని బాలలకు అందించాలని విద్యార్థుల జీవితాలలో భావిభారతాన్ని నిర్మించాలన్నారు.పాఠశాలలు పవిత్ర స్థలాలని పూజగదిలాగా చూడాల్సిన బాధ్యత స్కావేంజర్ల పై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొని రాజపేట



కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి మాట్లాడారు.స్కావెంజర్లు విద్యార్థులకు కొత్త జీవితాన్ని అందించాలన్నారు.రిసోర్స్ పర్సన్ గా నమిల భరత్ కుమార్ గౌడ్ శిక్షణ నిర్వహించారు.చెత్తకుండీ, టాయిలెట్,చీపురు కట్టలపై పాడిన పాటలు విని శిక్షణార్థులు ఆనందపడ్డారు.ఈ కార్యక్రమంలో నాగార్జున స్వప్న,రాధిక,తదితరులు పాల్గొనగా సామూహికంగా స్వచ్ఛ ప్రతిజ్ఞ నిర్వహించారు.

## ఈవీఎం గోదాములకు పటిష్టమైన రక్షణ కల్పించాలి:కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి, జూన్ 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) : ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇవిఎం గోడౌన్ కు రక్షణ కల్పించాలని సెక్యూరిటీ సిబ్బందిని ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్. మూడు నెలల సాధారణ తనిఖీల్లో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ ఎలక్షన్ ఈవీఎం గోడౌన్ ను పరిశీలించారు. గోడౌన్ లో సెక్యూరిటీ కోసం ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు ఇతర సెక్యూరిటీ మెజర్మెంట్స్ పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంఈ భద్రపరిచిన గదుల తాళాలు తెరిచి ఈవీఎంలను పొందుపరిచిన బాక్సులను పరిశీలించి మళ్లీ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆయా గదులకు తాళం వేసి సీలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎలక్షన్ ఈవీఎం గోడౌన్ ను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీల చేయడం జరిగిందని అన్నారు. అలాగే ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం గోడౌన్ రక్షణ చర్యలు చేపట్టాలని పోలీస్



సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, కామారెడ్డి ఆర్డిఓ వీణ, ఐఎన్సి, బిజెపి, సిపిఎం, ఆమ్ ఆద్మీ పార్టీ, టిడిపి పార్టీల ప్రతినిధులు, ఎలక్షన్ డిటి అనిల్, ఆర్ అండ్ బి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## డిపిఓకు చేరిన దోమకొండ జాగ పంచాయతీ

### పూర్తిస్థాయి విచారణ జరిపి వివాదంపై నిర్ణయం తీసుకుంటాం :కామారెడ్డి డిపిఓ



కామారెడ్డి, జూన్ 10,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) లక్షలాది రూపాయల విలువ చేసే కామారెడ్డి జిల్లా దోమకొండ జాగ పంచాయతీ కామారెడ్డి జిల్లా పంచాయతీ అధికారి వద్దకు చేరింది. పాత తాలూకా కేంద్రమైన దోమకొండ లోని మహంకాళి టెంపుల్ ముందు సుమారు 1200 గజాల స్థలం గత మూడేళ్లుగా వివాదం కొనసాగుతుంది. జాగా అత్యంత ఖరీదైనది కావడంతో ఇరువర్గాలు తమదంటే తమదని పోరాడుతున్నారు. దోమకొండ మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, రిటైర్డ్ ఎంపీడీవో పన్యాల ప్రతాపరెడ్డి ల మధ్య ఖరీదైన జాగ పంచాయతీ కొనసాగుతుంది. తప్పుడు పత్రాలతో 1151 గజాల స్థలం రిటైర్డ్ ఎంపీడీవో ప్రతాపరెడ్డి తన కొడుకు రవీందర్ రెడ్డి పేరిట రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని ప్రజావాణిలో మాజీ జడ్పిటిసి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కు ఫిర్యాదు చేశారు. కామారెడ్డి కలెక్టర్ ఆదేశాల మేరకు డిపిఓ మురళి విచారణ జరుపుతున్నారు. మంగళవారం నాడు ఇరువర్గాలు కలెక్టర్ కార్యాలయంలోని డిపిఓ ఛాంబర్ లో వాదనలు వినిపించారు. మహంకాళి ఆలయం ముందు గల స్థలం బోగస్ ఒనర్షిప్, తప్పుడు పత్రాలతో ప్రతాపరెడ్డి రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని కలెక్టర్ కు జెడ్పిటిసి ఫిర్యాదు చేశారు. గ్రామపంచాయతీ ఆమోదం లేని కొలతలతో డాక్యుమెంట్ ఉందని కోర్టులో ఉన్న కేసు గూర్చి తప్పుడు పత్రాలతో ప్రతాప్ రెడ్డి అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నాడని తిరుమల గౌడ్ ఆరోపించారు. తన వాదనలను డిపిఓ కు తిరుమల గౌడ్ వివరించారు. దోమకొండ లోని 8బి37/ఏ నంబర్ స్థలంలో గత మే మాసంలో నిర్మాణానికి ఎలాంటి అనుమతి కోరలేదని ప్రతాపరెడ్డి అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నాడన్నారు. తప్పుడు పత్రాలతో డాక్యుమెంట్ చేసుకున్న 1151 గజాల స్థలాన్ని, డాక్యుమెంట్ ను రద్దు పరచాలని జెడ్పిటిసి తిరుమల గౌడ్ అధికారులను కోరారు. బోగస్ ఒనర్షిప్, లింకు లేని డాక్యుమెంట్ ను రద్దుపరిచి తన స్థలం తనకు అప్పగించాలని, విచారణ అధికారులు యజమాని రవీందర్ రెడ్డిని రమ్మంటే రిటైర్డ్ ఎండిఓ ప్రతాపరెడ్డి హాజరవుతూ అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని, స్థలానికి సంబంధించిన పూర్తి ఆధార పత్రాలను అధికారులకు అప్పగించినట్లు తిరుమల గౌడ్ వివరించారు. ఆ స్థలం తన కొడుకు దేనని నిర్మాణానికి అనుమతి ఇప్పించాలని రిటైర్డ్ ఎంపీడీవో ప్రతాప్ రెడ్డి కోరారు. దోమకొండ జాగ పంచాయతీ పై జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు ఇరు వర్గాల వాదనలు విన్నానని, పత్రాలను పూర్తిగా పరిశీలించి పూర్తిస్థాయిలో విచారణ జరిపి నిర్ణయం తీసుకుంటామని కామారెడ్డి జిల్లా పంచాయతీ అధికారి మురళి విలేకరులతో చెప్పారు.

## నానో యూరియా వాడకంతో రైతులకు అధిక ప్రయోజనాలు...

### - వ్యవసాయ అధికారి ప్రజాపతి

ఎల్లారెడ్డి, జూన్10(తెలంగాణ పత్రిక): నానో యూరియా.. సాగులో అత్యంత కీలకంగా మారింది.అది లేకుంటే పొలాలకు ప్రాణం లేనట్లుగా ఉంటుందని సదాశివనగర్ వ్యవసాయ అధికారి ప్రజాపతి అన్నారు.మంగళవారం మండల వ్యవసాయ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ...ఘన రూపంలో ఉండే యూరియాకు ప్రత్యామ్నాయంగా ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్స్ కో–ఆపరేటివ్ (ఇఫ్కో) సంస్థ ద్రవ రూపంలో మార్కెట్‌లోకి విడుదల చేసిందని అన్నారు.దీనిని ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా విక్రయిస్తున్నారని తెలిపారు.సంప్రదాయ యూరియాతో పోల్చితే తక్కువ అవసరంతో పంటల ఉత్పాదకతను పెంచుతుందని అన్నారు.ఆహారం, సురక్షితమైనది. వృక్ష,జంతుజాలానికి విషపూరితం కాదని కోరారు.రైతులకు సబ్సిడీతో కూడిన యూరియా బస్తా కంటే 10 శాతం తక్కువ ధరకే ఈ నానో యూరియా అందుబాటులో ఉందని,పంట దిగుబడి శాతం కూడా పెరుగుతుందన్నారు. సాధారణ యూరియాతో పోలిస్తే గాలి,నేల,నీటి కాలుష్యం ఉండదు.మొదటి పిచికారి.. విత్తనం మొలకెత్తిన 30 రోజుల తర్వాత,రెండో పిచికారి పుష్పించే వారం




ముందు చేయాలి.లీటర్ నీటిలో 4 మిల్లీ మీటర్ల చొప్పున కలిపి పిచికారి చేయాలి.దీంతో నత్రజని నేరుగా మొక్కల పత్ర హరితాల్లోకి చొచ్చుకుపోతుంది. నత్రజని ఎక్కువ అవసరం ఉన్నా నానో యూరియా ప్రయోజనకారిగా ఉంటుందని అన్నారు.నానో యూరియాలో సరాసరిగా 1.5 శాతం నత్రజని,1 శాతం పోటాషియం,0.5 శాతం కాల్షియం,0.2 శాతం పాస్పరస్,0.2 శాతం మెగ్నీషియం,0.1 శాతం సల్ఫర్ ఉంటాయని తెలిపారు.రైతులు నానో ఏరియాతో అధిక దిగుబడి సాధించవచ్చని తెలియచేశారు.

## గవర్నర్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 10 (తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ రేపు పోచంపల్లి పర్యటనకు విచ్చేస్తున్నందున అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సంబంధిత శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆదేశించారు. మంగళవారం జూమ్ మీటింగ్ ద్వారా వివిధ శాఖల అధికారులతో గవర్నర్ పోచంపల్లి కి రానున్న సందర్భంగా అన్ని ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలన్నారు.రెవెన్యూ , పోలీస్,చేనేత జౌళి శాఖ,జిల్లా గ్రామీణా భివృద్ధి శాఖ ,జిల్లా ఉద్యాన శాఖ, డి. ఎం సివిల్ సప్లైస్, జిల్లా వైద్య శాఖ, జిల్లా ఫైర్ ఆఫీసర్,జిల్లా పౌర సంబంధాల శాఖ,జిల్లా అటవీ శాఖ, ఫుడ్ సేఫ్టీ,జిల్లా పౌర సరఫరాల శాఖ,పోలీస్,మున్సిపల్ కమిషనర్ పోచంపల్లి ,తదితర శాఖల ఏర్పాట్ల పై అధికారుల తో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖల అధికారులు సంపూర్ణ సమన్వయంతో ఏర్పాట్లను పకడ్బందీగా సకాలంలో పూర్తి చేయాలన్నారు.హ్యాండ్ లూం టెక్స్ టైల్స్ సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.భద్రత ఏర్పాట్లు, శాంతి భద్రతలు,పూర్తి స్థాయిలో చేయాలని పోలీస్ శాఖ అధికారులను,అగ్నిమాపక పరికరాల సేవలను అందుబాటులో ఉంచాలని అగ్నిమాపక శాఖను,



అవసరమైన వైద్య ఏర్పాట్లు చేయాలని ఆరోగ్య శాఖను, శానిటేషన్ చేయించాలని, సంబంధిత శాఖల ఏర్పాట్ల పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.జూమ్ మీటింగ్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ స్థలం పరిశీలించిన అధికారులు



ఊరుకొండ జూన్ 10(తెలంగాణ పత్రిక):నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండల పరిధిలోని ఊరుకొండపేట గ్రామానికి మంజూరు ఆయిన విద్యుత్ సబ్ స్టేషన్ కు స్థల పరిశీలన మంగళవారం విద్యుత్ శాఖ కన్స్ట్రక్షన్ ఏడి మాధవి, విద్యుత్ శాఖ కల్వకుర్తి ఏడి శంకరయ్య, ఎఈ సాయన్న గౌడ్ స్థల పరిశీలన చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది నాయకులు మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్. చెక్కు అందజేత



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- జూన్ 10. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ సహకారంతో, గూడూర్ మండల కేంద్రం పరిధిలోని, ఊట్ల గ్రామానికి చెందిన బూడిగొండ ఉప్పస్వామి కి సీఎంఆర్ఎఫ్. ద్వారా మంజూరైన 40 వేల రూపాయల చెక్కును అందజేసిన, గూడూరు మాజీ ఎంపీపీ, సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్, జిల్లా నాయకులు మాధవ పెద్ది అమరేందర్ రెడ్డి లు. వారితో పాటు మాజీ వార్డు సభ్యుడు హెచ్.శివ, దారావత్ మంజ, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## రుచికరమైన భోజనం అందించాలి

గుండాల, తెలంగాణ పత్రిక : జూన్ 12 నుండి పాఠశాలలు పున ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యాశాఖ ఆదేశానుసారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన కార్మికులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంధం చంద్రకళ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యసిస్తున్న విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించి పాఠశాలలను బలోపేతం చేయడంలో తమ వంతు సహకారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి దేవన బోయిన లింగయ్య, ఉపాధ్యాయులు రాజు వీరేశం మత్స్యగిరి, లింగయ్య స్వప్న లత, బ్లెస్సి, శ్రీధర్ మధ్యాహ్న భోజన కార్మికులు చైతన్య నిర్మల పూలమ్మ సుజాత ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీస్ దాడి

తల్లాడ ,(తెలంగాణ పత్రిక)జూన్-10:పేకాట స్థావరంపై పోలీసులు దాడిచేసి పేకాట ఆడుతున్న ఇద్దరిని అరెస్టు చేశారు. ఈ ఘటన తల్లాడ మండల పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. తల్లాడ మండలంలో నారాయణపురం ప్రభుత్వ స్కూల్ నందు పేకాట ఆడుతుండగా ఇద్దరు వ్యక్తులను ఎస్ఐ వెంకటకృష్ణ సిబ్బంది వెళ్లి వారిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కి తీసుకొచ్చారు వీరి వద్ద మూడు వేల రూపాయలు పేకాటలో పాల్గొన్న వారి వివరాలు పాలమాని నాగేశ్వరరావు వెంకటేశ్వర్లు వయస్సు 38 నారాయణపురం .కుసుమ ప్రవీణ్ సత్యనారాయణ ఆక్యుపేషన్ కూలీ బీరోలు తిరుమలా యపాలెం మండలం వాసి సుమారు 4 గంటలకు. ప్రాంతంలో పేకాట ఆడుతున్న వారి వద్ద 3000 రూపాయల నగదు మరియు 52 పేక ముక్కలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మరో ఇద్దరు పరారయ్యా రు కేసు నమోదు చేసి ఎస్సై దర్యాప్తు చేస్తున్నారు.

## పాఠశాలకు ఏకరూప దుస్తులు పంపిణీ....



ఎల్లారెడ్డి, జూన్10(తెలంగాణ పత్రిక): సదాశివనగర్ మండలంలోని పద్మాజీవాడి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అవసరమైన ఏకరూప దుస్తులను స్వయం సహాయ మహిళా సంఘాల ఆధ్వర్యంలో కుట్టి సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేసినట్లు మండల స్పెషల్ ఆఫీసర్ సతీష్ యాదవ్ తెలిపారు.మంగళవారం పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన దుస్తులను ఎంపీడిఓ సంతోష్ కుమార్ తో కలిసి ప్రధాన ఉపాధ్యాయుడికి అందజేసినట్లు ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి యోసేఫ్,ఏపిఎం రాజిరెడ్డి,ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి,గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు ఉన్నారు.

## ఎమ్మార్పీస్ యు వకులతో సమావేశం

వాజేడు తెలంగాణ పత్రిక జూన్ 10 వాజేడు మండల కేంద్రంలో నీ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు వాజేడు మండలం అధ్యక్షులు చిన్నం స్వామి మాదిగ గారి ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథులుగా ములుగు జిల్లా ఇన్చార్జి లు చాతాళ్ళ రమేష్ మాదిగ తడుగుల విజయ మాదిగ మాదిగ గార్లు హాజరై ఎస్సీ వర్గీకరణ ఉద్యమ చరిత్రను వివరించి ఎమ్మార్పీఎస్ఉద్యమం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల ప్రజలకు సాధించి పెట్టిన సంక్షేమ పథకాలను సమాజానికి చేసిన సేవలను వివరించి జులై 07 న ఎమ్మార్పీఎస్ఆవిర్భావ దినోత్సవ వేడుక సందర్భంగా ఆరోజు జరుగు జెండా ఆవిష్కరణను అన్ని వర్గాల ప్రజలతో ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో.... ఎం ఎస్ పిములుగు జిల్లా అధ్యక్షులు ములుగు మండల ఇంచార్జ్ మడిపల్లి శ్యామ్ మాదిగ ఎం ఆర్ పి స్ మండల సీనియర్ నాయకులు లేగల రవి మాదిగ చిన్నం ఆదినారాయణ మాదిగ కీసరి రాజు మాదిగ మాదుల జ్యోతి ప్రసాద్ మాదిగ లేగల నాగేశ్వరరావు మాదిగ తదితరులు పాల్గొన్నారు సామాజిక ఉద్యమ నమస్కారాలతో..... చాతాళ్ళ రమేష్ మాదిగ ఎమ్మార్పీస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ములుగు జిల్లా ఇంచార్జ్

# సర్కార్ బడులలో నాణ్యమైన విద్యను అందిస్తాం...

## టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ...

కోనరావుపేట జూన్ 10 (తెలంగాణ పత్రిక): సర్కారు బడులలో నాణ్యమైన విద్యను అందిస్తామని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బోయన్న గారి నారాయణ అన్నారు. టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట బైక్ ర్యాలీని నిర్వహించగా ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు కటకం రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కటకం రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ పాఠశాలలో కంప్యూటర్ విద్య, ఏఐ ఆధారిత విద్య, డిజిటల్ విద్యను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల అందిస్తుందని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు తల్లిదండ్రులు పంపాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉన్నారని, ప్రభుత్వం విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పిస్తున్నందున వాటిని ఉపయోగించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఒత్తిడి లేని విద్య, పౌష్టికాహారం ప్రభుత్వ పాఠశాలలతోనే సాకారం అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర టీచర్ పక్షాన రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను వారి తల్లిదండ్రులను చైతన్యపరిచేందుకు బడిబాట విద్య ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్, రాష్ట్ర మెంబర్షిప్




కన్వీనర్ సుంకిశీల ప్రభాకర్ రావు, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ , రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్నగారి నారాయణ, ప్రధానోపాధ్యాయుల సంఘ అధ్యక్షులు మోతిలాల్, టిఆర్టిఎఫ్ నాయకులు పోతుగంటి రమేష్, మహేషుని లక్ష్మీనారాయణ , గోలీ రాధాకిషన్, ముత్తయ్య గారి నాగరాజు, జిల్లెల్ల శ్రీనివాస్ గౌడ్, ఇప్పకాయల ప్రకాష్, రాజశేఖర్, దేవేందర్, పప్పుల శ్రీనివాస్ సామల రాములు, కుమారస్వామి, పులి ప్రవీణ్ కుమార్, కోల వినయ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు బాలఎల్లయ్య, కొమురయ్య, సుల్తాన్ రాజు, బూట్ల శ్రీనివాస్, జె శ్రీనివాస్ రావు, మామిడాల రమేష్, పాల్గొన్నారు.

# ఆపరేషన్ కాగార్‌ను వెంటనే ఆపాలి

## పల్లె పొంగు విజయ్ కుమార్ బహుజన్ సమాజ్ పార్టీ కార్యదర్శి



భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 10జూన్ ( తెలంగాణ పత్రిక) కొత్తగూడెం పట్టణంలోని బీసీ భవనం నందు ఉదయం 11 గంటలకు బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమీక్ష సమావేశం సభాధ్యక్షులు పల్లెటూరు తడికమల్ల శివకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పల్లె పొంగు విజయ్ కుమార్ హాజరై మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ఎండగట్టారు కేంద్రంలో బిజెపి మతతత్వ రాజకీయాలు చేస్తూ వన్ ఇండియా వన్ నేషన్ పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు అడవుల నుండి ఆదివాసులను వెళ్ళగొట్టడానికి అక్కడున్నటువంటి కన్జ సంపదను కార్పొరేటర్లకు దోచిపెట్టడానికి రాజ్యాంగానికి విరుద్ధంగా ఆపరేషన్ కాగార్ పేరుతో ఆదివాసీల ప్రజల జీవితాలతో ఆటలాడుకుంటున్నారని నరమేధం సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి అనే చట్టం తీసుకవచ్చి ప్రజల భూములను లాక్కుంటున్నారని ఆరోపించారు రాష్ట్రంలో సరియైన విద్య వైద్యం ప్రజలకు అందించడంలో విఫలమయ్యారని మంచి విద్యను అందిస్తున్న గురుకులాలను గౌలిదొడ్డి లోని సోషల్ వెల్ఫేర్ గురుకులాలను సైతం చిన్నాభిన్నం చేస్తున్నారని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు విద్య అందని ద్రాక్ష లాగా నీరుగా అరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు కురిమిళ్ళ శంకర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్ భద్రాచల నియోజకవర్గ అధ్యక్షులు ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు పినపాక నియోజకవర్గం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# ఇంటింటికి మలేరియా సర్వే

వాజేడు తెలంగాణ పత్రిక జూన్ 10 వాజేడు మండల కేంద్రంలో పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ధర్మవరం ఉప కేంద్రం ద్వారా నిర్వహించడం జరిగింది వర్షాకాలము మరియు వాతావరణ ప్రభావం వలన గ్రామాలలో వచ్చే వ్యాధుల అంచనా వేయుటకు వ్యాధి తీవ్రత అంచనా వేయుటకు మరియు గుర్తించుట కొరకు పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ధర్మవరం ఉపకేంద్రం లోని ధర్మవరం గ్రామంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగినది ఈ శిబిరం నందు 40 మంది ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స చేయడం జరిగినది ఈ కాలంలో వచ్చే వ్యాధుల గురించి ప్రజలకు తెలియజేయుటలో భాగంగా ఇంటింటికి సందర్శన చేసి జ్వర పీడితులు ఎవరైనా ఉన్నారా అని వివరాలు సేకరించి ఇంటి పరిసర ప్రాంతాల్లో నిల్వ నీరు ఉంటే వాటి వలన దోమలు తన సంతతిని ఉత్పత్తి చేసుకుంటాయని తెలియజేస్తూ ఆ నీటిని పారవేస్తూ ఆ నీటిలో ఆయిల్ బాలు వేస్తూ దోమలు పుట్టకుండా నివారణ చర్యలు పాటిస్తూ దోమలు కుట్టకుండా కూడా తగు జాగ్రత్తలు తీసుకుంటూ మలేరియా డెంగ్యూ వంటి వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని



తెలియజేయడం జరిగినది కాచి చల్లార్చిన నీళ్లు త్రాగవలెనని వేడి వేడి ఆహార పదార్థాలు మాత్రమే ప్రతిరోజు తీసుకోవాలని దోమతెరలు వాడాలని ఇంటికి తలుపులకు కిటికీ లకు దోమలు ఇంటి లోపలికి రాకుండా దోమల మెష్లు వాడాలని తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ధర్మవరం ఉపకేంద్రం ఏఎన్ఎం శ్రీదేవి గారు, శారద గారు హెల్త్ అసిస్టెంట్ శ్రీను గారు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# రెవెన్యూ సదస్సులలో వచ్చిన ఆర్జీలను క్షుణ్ణంగా పరిశీలించాలి:కామారెడ్డి జిల్లా కలెక్టర్




కామారెడ్డి ,జూన్ 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన అన్ని అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం దోమకొండ మండలం సంగమేశ్వర్ గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సును జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నా రైతులతో మాట్లాడి చాలా కాలంగా పెండింగ్లో ఉన్న భూ సమస్యల పరిష్కరించడం కోసమే ప్రభుత్వం భూభారతి ఆర్ఓఆర్ చట్టం తీసుకు వచ్చిందని ఎలాంటి భూ సమస్యలు ఉన్న రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. దరఖాస్తుల పరిష్కారానికి రెవెన్యూ సిబ్బంది చేస్తున్న కసరత్తును పరిశీలించి రెవెన్యూ సదస్సులలో రైతులు పెట్టుకునే ప్రతి ఒక ప్రత్యేకతను కలిగి ఉంటుంది కాబట్టి ప్రతి అర్జీని మరియు ఆ అర్జీకి సంబంధించిన భూ వివరాలను రెవెన్యూ రికార్డులలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. దరఖాస్తులన్నింటిని కచ్చితంగా ఆన్లైన్ పొందుపరచాలని, ఆలస్యం చేయకుండా అవసరమైన వారికి నోటీసులు జారీ చేసి సాదా బైనామా, సీలింగ్, సర్వేనెంబర్, ఫౌతీస్తలలో మార్పులు, చేర్పులు, లావని పట్టా అన్ని రకాల భూ సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించేలా పనిచేయాలని తాసిల్దార్ సుధాకర్ మరియు రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. అలాగే ఇందిరమ్మ లబ్ధిదారులు త్వరగా ఇండ్లు నిర్మించుకునేలా చూడాలని, ఇంకా ప్రారంభించని ఇండ్ల నిర్మాణం పనులు వెంటనే ప్రారంభించేలా చూడాలని ఎంపీడీఓ ప్రవీణ్ ను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా లబ్ధిదారులు ఉచితంగా ఇసుకను తీసుకువెళ్లేలా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వీణ, మండల ప్రత్యేక అధికారి జ్యోతి పాల్గొన్నారు.

## విద్యావాహిని విద్యా చైతన్య

# రథం తో బడిబాట ప్రచారం

హుజురాబాద్ జూన్ 10 (తెలంగాణ పత్రిక)5 నుంచి 15 సంవత్సరాల పిల్లలందరిని మా ప్రభుత్వ బడిలో చేర్పించండని హుజురాబాద్ మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. హుజురాబాద్ మండలం లో రెండవ రోజు విద్యా వాహిని చైతన్య రథం ద్వారా ఊరూరా ప్రచారం నిర్వహించారు. మాకు ఒక్క అవకాశం ఇచ్చి మీ పిల్లలని మా పాఠశాల లో చేర్పిస్తే.. నిష్ణాతులైన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ప్రైవేట్ కి మించి నాణ్యమైన విద్యనందిస్తాం.. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఉచితంగా పౌష్టికాహారం, సమ దుస్తులు, షూ, సాక్స్, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ అందిస్తామన్నారు. విద్యార్థులను మా బిడ్డల వలె చూసుకుంటూ.. ఒత్తిడి లేని వాతావరణం లో సులభ రీతిలో డిజిటల్ ఉపకరణలతో విద్య నేర్పిస్తామన్నారు. పెద్ద, చిన్న పాపయ్యపల్లి, కందుగుల, ధర్మరాజుపల్లి, కనుకులగిద్ద, జూపాక, రాంపూర్, రంగాపూర్ గ్రామస్తుల సంపూర్ణ సహకారం తీసుకుంటూ.. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు ఇస్తూ ప్రచారం నిర్వహించారు. వీరి వెంట ప్రధానోపాధ్యాయులు కేతిరి వెంకట నర్సింహ



రెడ్డి, చిల్లప్ప అనురాధ, తక్కలపల్లి మాధవ రావు, ఎలగందుల మమత, తిరుపతి రెడ్డి, వీరన్న నాయక్, అంబి రజని, అరిగెల శ్రీనివాస్, జూనపాటి ప్రదీప్, సమ్మిరెడ్డి, చంద్రగిరి మల్లేశం, సుమతి, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ మట్టి దందా

# సూత్రధారులు ఎవరు...?

### నిద్ర మత్త ..డబ్బు మత్తు... అధికారులపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్న చోద్యం చూస్తున్న వైనం..?-అధికారుల అండదండలతో చెరువులు ప్రభుత్వ భూములు వదిలిపెట్టని మట్టి మాఫియా..?






కల్లూరు జూన్ 10 (తెలంగాణ పత్రిక) కల్లూరు మండల పరిధిలోని తెలగారం,పోచారం గ్రామాలలో అక్రమ మట్టి మాఫియా ఆగడాలు రోజు రోజుకు పెచ్చు మీరుతున్నాయి. పదుల సంఖ్యలో టాటా బెంజ్ లారీలు, వందల సంఖ్యలో ట్రాక్టర్లతో రోడ్లన్నీ విధ్వంసాన్ని తలపించేలా ధ్వంసం చేస్తున్నారు, మట్టి మాఫియా ఆగడాలను అరికట్టాలని తెలగారం,పోచారం గ్రామాల ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు. అధికారులు ఫోన్లు లేపరు, సమాచారం ఇస్తే ఫోన్లు కట్ చేస్తారు, సెలవు దినాల్లో అయితే అక్రమ మట్టి మాఫియా కు పూర్తి సహకారం అందిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఎవరి అండదండలతో అధికారులు స్పందించట్లేదు రైతులు గ్రామ ప్రజలు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా అధికారులు స్పందించకపోవడం పట్ల తీవ్ర చర్చకు దారి తీస్తున్న వ్యవహారం, నిద్రమత్తులో అధికారులు ఉంటున్నారా..? డబ్బు మత్తులో చూసి చూడనట్లు వెళ్తున్నారా..? పోచారం,తేలగారం గ్రామాల నుంచి చెరువులు ప్రభుత్వ భూములలో వేలాది హెక్టార్లలో అక్రమ మట్టి భూ బకాసురులు ద్వారా ఓట్ల రూపాయలకు మట్టిని సరిహద్దు ప్రాంతమైన ఆంధ్రాకి తరలిస్తున్నారు, అర్ధరాత్రి నుంచి యదేచ్చగా ప్రైవేట్ హెవీ లోడెడ్ వెహికల్స్ తో రాత్రింబగళ్లు గ్రామాలలో అక్రమ మట్టి మాఫియా అలజడి సృష్టిస్తున్నారు, ఎంత జరుగుతున్న అక్రమార్కులకు కొమ్ముకాస్తున్న అధికారులు ఎవరూ నీకు తేల్చాలని ప్రభుత్వము ఉన్నతాధికారులకు పోచారం,తేలగారం గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయనున్నట్లు విశ్వసనీయ సమాచారం, ప్రభుత్వ అధికారులకు అగ్ర తాంబూలం ఇస్తున్నారా ఎందుకు స్పందించట్లేదు. రోడ్లన్నీ ధ్వంసం అవుతున్న గతంలో మట్టి టిప్పర్లు ఢీకొని అమాయక ప్రజలు మరణించిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. అక్రమ మట్టి మాఫియా కోసం ప్రజల్ని విస్మరిస్తారా..? అని రైతులు స్థానిక ప్రజలు తీవ్ర ఆవేదన అసహనం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ మట్టి మాఫియా చేతులలో అధికారులు కీలుబొమ్మలయ్యారా..? పోచారం తేలగారం,రైతులు మట్టి మాఫియా అక్రమాలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ మట్టి మాఫియా ద్వారా తరలి వెళ్తున్న వేలాది హెక్టార్లలో మట్టి ఇసుక సరఫరా పై తక్షణ చర్యలు తీసుకొని లారీలు టిప్పర్ల బెడద నుంచి కాపాడాలని రైతులు, గ్రామస్తులు, అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

# బియ్యం పంపిణీలో జాప్యం వద్దు

**- సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి.**

దుబ్బాక ప్రతినిధి, జూన్10(తెలంగాణ పత్రిక):దుబ్బాక మండలంలోని హబ్షీపూర్ గ్రామంలోగల 3809039 నెం.చౌక ధర దుకాణంలో, ప్రజా పంపిణీ వ్యవస్థ కింద రేషన్ కార్డుదారులకు, ఒకేసారి మూడు మాసాలు జూన్, జూలై %ఒ% ఆగస్టు నెలలకు సంబంధించిన సన్న బియ్యం పంపిణీని మంగళవారం జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రేషన్ కార్డుదారులను పంపిణీ విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని, బియ్యం నాణ్యత గురించి ఆరా తీశారు. చౌక ధర దుకాణ డీలర్ ని ఈ పాస్ డివైసు లో కొత్తగా వచ్చిన సాఫ్ట్వేర్ ని పని విధానం గురించి, ఏమైనా సాంకేతిక ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మూడు నెలల బియ్యం అనగా జూన్, జూలై %ఒ% ఆగస్టు నెలలకు సంబంధించిన సన్న బియ్యం పంపిణీ ఒకేసారి ఈ నెలలో జరుగుతుందని, మరియు పంపిణీ ఈనెల చివరి తేదీ 30 వరకు జరుగుతుందని కార్డుదారులకు



తెలియజేశారు. పంపిణీ విషయంలో ఎటువంటి జాప్యం మరియు ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని సంబంధిత అధికారులను మరియు డీలర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయ పౌరసరఫరాల అధికారి, డిప్యూటీ తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో టిఆర్టిఎఫ్ ఆధ్వర్యంలో బడిబాట ర్యాలీ

## విద్యా హామీ ఇస్తున్నట్లు ప్రకటించిన రాష్ట్ర శాఖ అధ్యక్షులు కటకం రమేష్



సిరిసిల్ల టౌన్ జూన్ 10 (తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో మంగళవారం సాయంత్రం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ర్యాలీని ఘనంగా నిర్వహించారు. టి ఆర్ టి ఎఫ్ జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, బోయన్న గారి నారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీని రాష్ట్ర శాఖ అధ్యక్షులు కటకం రమేష్ ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ పాఠశాలలో కంప్యూటర్ విద్య, ఏఐ ఆధారిత విద్య, డిజిటల్ విద్యను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అందిస్తోందన్నారు. తరగతి గది సామర్థ్యాన్ని విద్యా హామీగా తాము ఇస్తున్నామని చెప్తూ ప్రభుత్వ పాఠశాలకు తమ పిల్లలను పంపాలని పిలుపు ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉన్నారని అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని దీనిని ఉపయోగించుకోవాలని కోరారు. ఒత్తిడి లేని విద్య, పౌష్టికాహారం ప్రభుత్వ పాఠశాలలతోనే సహకారమని పేర్కొన్నారు. ప్రజలను చైతన్య పరచడం ప్రభుత్వ విద్యను వారికి అందుబాటులోకి తెచ్చేందుకు, ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు సమాజానికి మరింత దగ్గర చేసేందుకు, పాఠశాలల్లోని పలు కార్యక్రమాల్లో సమాజాన్ని అనుసంధానం చేయడం అంశాలుగా బడిబాట విద్య ఉద్యమాన్ని కొనసాగిస్తామని ప్రకటించారు. బైక్ ర్యాలీ జెడ్పీ బాలుర హై స్కూల్ నుండి బయలుదేరి కొత్త బస్టాండ్, తెలంగాణ తల్లి విగ్రహం, నేతన్న విగ్రహం ద్వారా అంబేద్కర్ విగ్రహం నుండి గాంధీ చౌరస్తా వరకు సాగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రమేష్, రాష్ట్ర మెంబర్షిప్ కన్వీనర్ సుంకి శీల ప్రభాకర్ రావు, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్న నారాయణ, ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు మోతిలాల్, టి ఆర్ టి ఎఫ్ నాయకులు పోతుగంటి రమేష్, మహేషుని లక్ష్మీనారాయణ, గోలి రాధా కిషన్, ముత్తయ్య నాగరాజు, జిల్లెల్ల శ్రీనివాస్ గౌడ్, ఇప్పకాయల ప్రకాష్, రాజశేఖర్, దేవేందర్, పప్పుల శ్రీనివాస్, సామల రాములు, కుమారస్వామి, పులి ప్రవీణ్ కుమార్, కోల వినయ్ కుమార్, హెచ్ ఎం లు బాల ఎల్లయ్య, కొమురయ్య, సుల్తాన్ రాజు, బూట్ల శ్రీనివాస్, జె శ్రీనివాస్ రావు, మామిడాల రమేష్, పాల్గొన్నారు.

# నవీకరించిన సిలబస్ తో అంగన్వాడి కేంద్రాల్లో విద్య బోధన: ఐసిడిఎస్, సిడిపిఓ నిర్మల జ్యోతి

కల్లూరు. జూన్ 10(తెలంగాణ పత్రిక)నవీకరించిన పూర్వ ప్రాథమిక విద్యా సిలబస్ తో అంగన్వాడీ కేంద్రాల్లో విద్యాబోధన జరుగుతుందని ఐసిడిఎస్ సిడిపిఓ నిర్మల జ్యోతి అన్నారు. సూపర్వైజర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో కల్లూరు 6 అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమం నిర్వహించారు. మామిడి తోరణాలు,బెలూన్స్,పూల తో అంగన్వాడి కేంద్రాలను ఆకర్షణీయంగా అలంకరించి కేంద్రం పరిధిలోని చిన్నారులు, గ్రామ పెద్దలు,తల్లిదండ్రులు సమక్షంలో పండుగ వాతావరణంలో నిర్వహించారు. సిడిపిఓ నిర్మల జ్యోతి మాట్లాడుతూ 30 నెలలు నిండిన పిల్లలందరిని అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన పద్ధతిలో విద్యాబోధన నిర్వహించడానికి శ్రీకారం చుట్టామన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేశామన్నారు.ఏసిడిపి ఓ రత్నమ్మ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో విద్యాబోధన నిర్వహిస్తున్నామన్నారు. చిన్నారులకు క్రమశిక్షణతో విద్యాబోధన, , పోషక విలువలు కలిగిన ఆహారం అందించడం జరుగుతుందన్నారు. అనంతరం చిన్నారులతో తల్లిదండ్రులు సెల్ఫీ ఫోటోలు




దిగారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సఫియా బేగం, ఆయా లీల, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాలోని పలు రెస్టారెంట్లలో రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ అధికారుల ఆకస్మిక దాడులు



కామారెడ్డి ,జోన్ 10,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ ఉన్నతాధికారులు డైరెక్టర్ ఐపిఎం డాక్టర్ సి శివలీల ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ రోహిత్ రెడ్డి , శ్రీశిక ,పి.స్వాతి,. జగన్నాథ్ లతో కూడిన బృందం సదాశివ నగర్ మండలంలోని పోసానిపేట గ్రామంలో గల వైష్ణవి ఫ్లోర్ మిల్ ను ఆకస్మికంగా తనిఖీ చేయగా పూర్తిగా అపరిశుభ్ర వాతావరణంలో శనగ పిండిని, రాగి జొన్నపిండి ప్రాసెస్ చేయడం, కిటికీలకు మెష్ లేకపోవడం తయారు చేసినటువంటి పిండి బస్తాల పై ఈగలు ఉండటం,గోడలు మరియు పై కప్పు పై బూజుతో కూడిన దుమ్ము ధూళీలు ఉండడం,పెస్ట్ కంట్రోల్ పాటించకపోవడం, తగిన రికార్డ్స్ మెయింటైన్ చేయకపోవడంతో నోటీసులు జారీ చేయడం జరిగింది. అలాగే సుమారు 28 లక్షల ఐదువేల రూపాయల విలువ కలిగిన 42,500 కిలోల లేబుల్ ఇతర ప్యాకింగ్ వివరాలు లేకుండా అనుమానాస్పదంగా ఉన్న శనగపప్పును సీజ్ చేయడం జరిగింది, అనుమానిత శాంపిల్స్ సేకరించి పరీక్ష నిమిత్తం హైదరాబాద్లో గల ల్యాబ్ కి పంపడం జరిగింది ఎఫ్ ఎస్ ఎస్ ఎస్ ఏ చట్టం 2006 ఉల్లంఘించినందుకు గాను వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ టాస్క్ ఫోర్స్ అధికారుల బృందం నోటీసులు జారీ చేయడం జరిగింది.అదేవిధంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో గల ఎన్ హెచ్ 44 ,ఎన్ హెచ్ 7 రోడ్డుపై గల పర్ణిక ప్యాలెస్ మరియు వైష్ణవి ఇంటర్నేషనల్ హోటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేయగా వెజ్ అండ్ నాన్ వెజ్, ఉడికినవి మరియు పచ్చివి అన్నీ ఒకే రిఫ్రిజిరేటర్లలో కలిపి ఉంచడం, అపరిశుభ్రంగా ఉన్నటువంటి రిఫ్రిజిరేటర్లలో నిలువ చేసిన దుర్వాసనతో కూడిన మాంసపు ఉత్పత్తులను భారీ మొత్తంలో గుర్తించడం, అలాగే ఎగ్జాస్టర్ ఫాన్స్ పై నూనెతో కూడినటువంటి నూనె మరియు దుమ్ము ధూళితో పేరుకుపోవడం, ఫుడ్ హ్యాండ్లర్స్ హెయిర్ క్యాప్ మరియు హ్యాండ్ గ్లోవ్స్ ధరించకపోవడమ్,అపరిశుభ్ర ప్రాంతంలో మూతలు తీసిన దుమ్ము ధూళి ఈగలతో కూడిన వండిన ఆహార పదార్థాలను అధికంగా పలుమార్లు వేడి చేసిన వంట నూనెను ఆహార పదార్థాలలో వాడుతుండడం గుర్తించడం జరిగింది. పర్ణిక ప్యాలెస్ హోటల్ లో గల స్టోర్ రూమ్ నందు సుమారు 45 వేల రూపాయల నిల్వ ఉంచిన మాంసం, కాలం చెల్లిన ముడి సరుకులు తేనె, ఫ్రూట్ పుల్ప్ మరియు పురుగులతో కూడినటువంటి బియ్యం,మిల్ మేకర్, ధనియా పొడి, మరియు ఇతర పదార్థాలను ప్రజల ఆరోగ్య నిమిత్తం హోటల్ యాజమాన్యాన్ని ఫుడ్ సేఫ్టీ టాస్కోర్స్ హెడ్ వి.జ్యోతిర్మయి హెచ్చరించి అక్కడికక్కడే ధ్వంసం చేయడం జరిగింది, ఎఫ్ఎస్ఎస్ 2006 చట్టం ఉల్లంఘించినందుకుగాను వారికి నోటీసులు జారీ చేశారు. అదేవిధంగా, ఎన్ హెచ్ 7 రోడ్ లో గల వైష్ణవి ఇంటర్నేషనల్ బార్ అండ్ రెస్టారెంట్ హోటల్లో సుమారు 17వేల రూపాయల విలువగల 40 కిలోల నిల్వ ఉంచిన దుర్వాసనతో కూడినటువంటి మాంసము, 10 కిలోల గోధుమపిండి మరియు పది కిలోల ప్రాన్స్ ను, ప్రజల ఆరోగ్యం నిమిత్తం అక్కడికక్కడే ధ్వంసం చేయడం జరిగింది మరియు యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ అధికారులు వారికి నోటీసులు జారీ చేయడం జరిగింది.నిబంధనలు పాటించని, ప్రభుత్వ అనుమతులు లేకుండా కార్యకలాపాలు నిర్వహిస్తున్న వ్యాపారాలపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, అవసరమైతే సీజ్ చేస్తామని రాష్ట్ర టాస్క్ ఫోర్స్ టీం హెడ్ వి.జ్యోతిర్మయి తేల్చిచెప్పారు. వ్యాపారులు నిబంధనలు పాటిస్తూ బాధ్యతతో వ్యవహరించాలని రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ అయిన వి. జ్యోతిర్మయి మరియు టాస్క్ ఫోర్స్ అధికారులు సూచించడం జరిగింది,అలాగే ప్రజల ఆరోగ్య రక్షణ కోసం తెలంగాణ ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# పేద ప్రజల పక్షాన సిపిఐ నిరంతర పోరాటం

## పేదలకు అండ పోరాడేదే ఎర్రజెండా



వనపర్తి జిల్లా జూన్ 10 తెలంగాణ పత్రిక: పేద ప్రజల పక్షాన వారి సమస్యల పరిష్కారానికై నిరంతరం పోరాడేది ఎర్రజెండా అని సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు అన్నారు. మంగళవారం పెబ్బేరు మండల కేంద్రంలోని మహాజన హమాలీ సంఘం ఆఫీసులో మండల రెండవ మహాసభ గాంధీ అధ్యక్షతన జరిగింది. సిపిఐ వనపర్తి జిల్లా కార్యదర్శి విజయరాములు, నియోజకవర్గ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ సిపిఐ పార్టీ పేదల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. పోరాటాలు లేకుండా పేదల కష్టాలు తీరవన్నారు. కమ్యూనిస్టు పార్టీగా భారతదేశ స్వతంత్రం కోసం, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం, కార్మికుల కర్షకుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్నది భారత కమ్యూనిస్టు పార్టీ ఈ పార్టీకి దేశంలో వందేళ్ళ పోరాట చరిత్ర ఉందన్నారు నాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చేసి పేద ప్రజలకు 10 లక్షల ఎకరాల భూమిని పంచిందని, ఇండ్ల స్థలాలు, ఇండ్లు, రైతు రుణమాఫీ, ఉచిత కరెంటు, రైతు గిట్టుబాటు ధర, కూలి రేట్ల పెంపు కోసం, ఆసరా పింఛన్లు, రేషన్ కార్డులు, ఉపాధి హామీ పని తదితర సమస్యలపై ప్రజలను ఏకం చేసి కమ్యూనిస్టులు పోరాడితేనే పాలక ప్రభుత్వాలు అమలు చేశాయన్నారు. పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను, రైతు చట్టాలను ఈ పాలక ప్రభుత్వాలు నిర్వీర్యం చేసి కార్మికులను కర్షకులను బానిసలుగా చేసే పద్ధతులను అవలంబిస్తున్నాయని కార్మిక, రైతు చట్టాల పరిరక్షణకై పోరాటాలు చేయవలసిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్ ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు గాంధీ, పెద్ద మన్యం నాయకులు శాంతమూర్తి, వంశీ, రిక్షా రాముడు, పెద్దమగులయ్య, కురుమయ్య, సహదేవుడు, చంద్రయ్య, చిన్న మొగులయ్య, డి.కురుమన్న తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల్లారా ఖబర్దార్

## కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు..



చిగురుమామిడి,జూన్ 10(తెలంగాణ పత్రిక):బిఆర్ఎస్ నాయకులు వాళ్ళ స్థాయికి మించి,సోయి తప్పి విమర్శలు చేస్తే బాగుండదని కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు హెచ్చరించారు. చిగురుమామిడి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు వాళ్ల చౌకబారు రాజకీయాలతో భ్రష్టు పట్టించుకుంటున్నారన్నారు. పోలీసు ఉద్యోగానికి రాజీనామా చేసి తెలంగాణ ఉద్యమం కోసం అహర్నిశలు కృషిచేసి మండలంలో ఒంటి చేతితో పార్టీకి పునాదులు వేసి,రెండుసార్లు సర్పంచ్ గా, జడ్పిటిసిగా సింగిల్ విండో డైరెక్టర్ గా ఓటమెరుగని బడుగు బలహీన వర్గాల నాయకుడు గీకురు రవీందర్ ను విమర్శిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.ప్రజా క్షేత్రంలో నిలబడితే అణా పైసకు కూడా గొరకాని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులను విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. చీమలు పెట్టిన పుట్టలో పాములు చేరినట్లు బిఆర్ఎస్ పార్టీలో చేరి నికార్సైన తెలంగాణ వాదులను పక్కకు నెట్టి నకిలీలందరూ జత కట్టారన్నారు.డబ్బు సంపాదన లక్ష్యంగా 30 లక్షలు తీసుకొని బిఆర్ఎస్ పార్టీలో చేరి, రియల్ ఎస్టేట్ దందా నడుపుకునే నాయకుడు ఒకరైతే,అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలో చేరిన వారు ఇంకొకరు.పార్టీ నుంచి అనేక రకాలుగా లబ్ది పొంది జనరల్ సీట్లో కూడా ఎంపీటీసీ టికెట్ పొంది పార్టీ పైసలు తీసుకొని,ఎదుటి పార్టీకి అమ్ముడు పోయి డిపాజిట్ కోల్పోయిన నీచ సంస్కృతి మామిడి అంజయ్యాదన్నారు. పార్టీ అధ్యక్ష పదవిని తాకట్టు పెట్టి పబ్బం గడుపుకునే నాయకుడివి నీకు గీకురు రవీందర్ ను విమర్శించే స్థాయి లేదన్నారు..ఇంకో నాయకుడు 2014 ఎన్నికలలో ఎంపీటీసీగా గెలిచి సిపిఐ పార్టీ క్యాంపులో ఉండి వ్యతిరేక పార్టీ నుంచి 75వేలు తీసుకుని డ్రామాలాడిన నాయకుడు కూడా నీతి వాక్యాలు మాట్లాడడం విడ్డూరంగా ఉంది.ఉద్యమకారులను పక్కకు పెట్టి నియంత పోకడలతో,నియంతృత్వ దొరణులతో అధికారం చలాయిస్తూ మండలాన్ని అధో గతి పట్టించార అన్నారు.గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో మండలంలో టిఆర్ఎస్ బలం నిరూపితమైందన్నారు. చౌకబార్ విమర్శలతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ నాయకులను విమర్శిస్తే రాబోయే ఎన్నికల్లో ఒక సీటు కూడా గెలవ రన్నారు.పార్టీ ఉనికి కోసం నాయకుల మెప్పుకోసం చేసే దిగజారుడు రాజకీయాలను మండల ప్రజలు గమనిస్తున్నారని సరైన సమయంలో తమ గుణపాఠం చెపుతారని హెచ్చరించారు. ఈ పత్రిక సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు బెజ్జంకి అంజయ్య,దొబ్బల బాబు, జిల్లల భగవాన్ ప్రసాద్, కవ్వంపల్లి సంజీవ్,జిల్లల రమేష్,పెసరి శ్రీనివాస, శిరవేణి సంపత్,చిట్టెల కృష్ణ మేకల పరశురాములు, బెజ్జంకి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చారి నగర్ భూమిని రక్షించండి

శంషాబాద్ ప్రతినిధి, జూన్ 10, తెలంగాణ పత్రిక.. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని చారి నగర్ కాలనీలో ఉన్న సర్వే నంబర్ 103/7 లో ఉన్న భూమిని కాలనీవాసులు అప్పటి ప్రభుత్వంతో పోరాడి సాధించుకున్నామని ఇప్పుడు కాలనీకు అనుకొని ఉన్న 103 /6 సర్వే నెంబరు పట్టాదారులు ప్రహరీ గోడ నిర్మించుకోవడంతో చారి నగర్ లోని భూమి కూడా అందులో చొర్చుకొని ఉందని కాలనీవాసులు శంషాబాద్ రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందజేశారు. చారి నగర్ కు సంబంధించిన నాలుగు ఎకరాల 20 గుంటల భూమిని సర్వే చేసి చారి నగర్ కు వదిలేసి ప్రహరి గోడ నిర్మించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా చారి నగర్ భూమిని రక్షించాలని ఎమ్మార్వో కు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్రగిరి కాలనీవాసులు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కార్పొరేటర్,

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక జూన్ 10,నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు పనులను పరిశీలించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,శేరిలింగంపల్లి డివిజన్ లోగల తారానగర్ లో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు పనులను జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్, స్థానిక నాయకులతో కలిసి పర్యటించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ. నిత్యం ప్రజలకు అందు బాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తు న్నామని, శేరిలింగంపల్లి డివిజన్ ను ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, కే రాంచందర్, పురం విష్ణువర్ధన్ రెడ్డి, నారాయణ, లక్ష్మణ్ గౌడ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, పవన్, వెంకటేష్, మల్లేష్, రాకేష్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# చదువు వల్ల ఆదివాసీలకు అభివృద్ధి సాధ్యం

## నిరుద్యోగ యువత అగ్నివీర్ లో ఉద్యోగం సాధించి దేశ సేవ చేయాలి:జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్





ఆదివాసీలు గంజాయి కి దూరంగా ఉండాలని, వాహనం నడిపే క్రమంలో ట్రాఫిక్ నియమాలు పాటించాలి అని సూచనలు ఇచ్చారు.. మారుమూల అటవీ ప్రాంతం భగవాన్పూర్ కి ద్విచక్ర వాహనంపై చేరుకొని పోలీసు మీకోసం కార్యక్రమం ఏర్పాటు. చేసిచేసి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ స్వయంగా అడవిలో 7 కిలోమీటర్లు ద్విచక్ర వాహనం నడిపి ఆదివాసులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భీంపూర్ మండలం గుబిడి, టెకిడి రాంపూర్, కరంజీ, భగవాన్పూర్ లలో పోలీసు మీకోసం కార్యక్రమాలు ప్రారంభించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ త్వరలోనే ఆదిలాబాద్ లో జాబ్ మేళా నిర్వహణ చేస్తానని ఆదివాసి పిల్లలు ఉన్నత విద్యాసభ్యసించి ఉన్నత స్థానాలకు ఎదగాలి అన్నారు. ఆదిలాబాద్ జిల్లా పోలీసులు ప్రజలలో మమేకమై ప్రజలకు అత్యంత చేరువై పోలీసు సేవలను అందించడానికి నిరంతరం కృషి చేస్తుందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. మంగళవారం రోజు బీంపూర్ మండలం లోని మారుమూల గ్రామాలైన గుబిడి, టెకిడి రాంపూర్, కరంజీ, భగవాన్పూర్ లను సందర్శించి ప్రజలతో పోలీసు మీకోసం కార్యక్రమాల నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అడవిలో అత్యంత మారుమూల గ్రామం భగవాన్ పూర్ కు ద్విచక్ర వాహనం తో చేరుకొని యువతకు కల్పించిన ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని గ్రామస్ పేరును కీర్తి ప్రతిష్టలను పెంపొందించాలని తెలిపారు. అదేవిధంగా గ్రామాలలో ఎలాంటి గంజాయిని పండించకూడదని సేవించకూడదని తెలిపారు. చట్ట వ్యతిరేకంగా గంజాయిని పండించిన వారిపై కేసులో నమోదు చేస్తూ ప్రభుత్వ పథకాలు రాకుండా జిల్లా యంత్రాంగానికి సిఫార్సు చేయబడుతుందని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులకు త్వరలోనే ఆదిలాబాద్ జిల్లా కేంద్రం నందు జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని, ఎక్కువ సంఖ్యలో యువత పాల్గొని ఉద్యోగాలు సాధించి వచ్చిన ప్రదేశంలో ఉద్యోగాల నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా యువత క్రీడారంగంలోనూ అభివృద్ధి చెందాలని నాలుగు గ్రామాలలో వాలీబాల్ కిట్లు క్రికెట్ కిట్లను అందజేసి క్రీడారంగం లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. చిన్నపిల్లలకు చదువు ఒక ప్రాధాన్యతను తెలియజేసి ప్రతి ఒక్కరూ చదువుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని తెలిపారు. చదువు వల్ల భవిష్యత్తు మారుతుందని, ఉజ్వల భవిష్యత్తు సాధించవచ్చని తెలిపారు. ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలు సాధించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. మహారాష్ట్రతో అనుసంధానంతో ఉన్నందున ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఎలాంటి సమాచారం అయినా తన వద్ద ఉండే ప్రత్యేకంగా నిర్వహించబడుతున్న 8712659973 అనే నెంబర్కు వాట్సప్ ద్వారా తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. అదిలాబాద్ జిల్లాలో షీ టీం బృందం మహిళలకు అండగా ఉందని, మహిళల వేధింపుల పట్ల కళాశాలలో పాఠశాలలో విద్యార్థినిలకు ఎలాంటి సమస్యలున్న షీ టీం బృందాలకు తెలియజేయాలన్నారు. షీ టీం నెంబర్ 8712659953 కు సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, జైనథ్ సిఐ డి సాయినాథ్, బీంపూర్ ఎస్సై పీర్ సింగ్ నాయక్, గ్రామ పెద్దలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంజన్న భక్తులకి తప్పని పార్కింగ్ తిప్పలు



తెలంగాణ పత్రిక మల్యాల జూన్ 10: తెలంగాణ లో ప్రముఖ పుణ్యక్షేత్రం జగిత్యాల జిల్లా మల్యాల మండలం లోని ముత్యంపేట పరిధిలో గల శ్రీ కొండగట్టు ఆంజనేయ స్వామిని ప్రతి రోజు భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుంటారు.మంగళవారం భక్తుల తాకిడి ఎక్కువ ఉండటం వాళ్ళ పార్కింగ్ స్థలం లేక వాహనలు పార్కింగ్ చేయడానికి స్థలం లేక భక్తులు ఇబ్బందులకి గురి అయ్యారు. అంజన్న దర్శనానికి వృద్దులు, చిన్న పిల్లలు, వై జక్షన్ వద్దకి వాహనంలో రావడానికి కూడా ట్రాఫిక్ వల్ల ఇబ్బంది అవుతుంది అని ట్రాఫిక్ ని చూసి దూరం లో వాహనం నిలిపి రావడానికి నానా ఇబ్బందులు అవ్వుతుంది అని తెలిపారు.ఇట్టి సమస్యను దృష్టిలో పెట్టుకొని అధికారులు తగు ఏర్పాట్లు చెయ్యాలి అని భక్తులు కోరుతున్నారు.

# పాఠశాలల పరిశుభ్రత శిక్షణ కార్యక్రమం



తెలంగాణ పత్రిక/కొల్చారం/మండలంలోని వివిధ పాఠశాలలో పనిచేసే పారిశుద్ధ కార్మికులకు ఒకరోజు శిక్షణ మండల వనరుల కేంద్రం కొల్చారంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీ సత్యనారాయణ రావు గారు మాట్లాడుతూ పారిశుధ్యం పై వారికి పలు సూచనలు చేయడం జరిగింది ఇందులో రిసోర్స్ పర్సన్ వెంకటేశం, మండల వనరుల కేంద్రం సిబ్బంది మరియు సిఆర్పిలు పాల్గొనడం జరిగింది. వేసవి సెలవుల అనంతరం ఎల్లుండి నుండి బడులు పున:ప్రారంభం అవుతున్న నేపథ్యంలో పాఠశాలల పరిశుభ్రత మరియు పారిశుధ్యం పై శిక్షణకు హాజరైన పాఠశాల పారిశుద్ధ కార్మికులకు అవగాహన కల్పించడం జరిగింది.

# కరోనాలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లల కు ప్రభుత్వం పూర్తి అండకామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి , జూన్ 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం కరోనా వలన తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలను వారి బాగోగులు తెలుసుకొని వారిలో చైతన్యం నింపేందుకు సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పిల్లలు వారి యొక్క సంరక్షకులు పాల్గొనడం జరిగింది. గవర్నమెంట్ ఎప్పుడూ కూడా పిల్లల అండగా ఉంటుందని మంచిగా చదువుకొని భవిష్యత్తులో మంచి ఉన్నత స్థానాల్లో నిలవాలని జిల్లా కలెక్టర్ సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల, బాలల పరిరక్షణ అధికారి స్రవంతి మరియు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ స్వర్ణలత మరియు డిసిపియు సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని తేవాలి

## - సాక్షి జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావును తక్షణమే విడుదల చేయాలి

### -టిడబ్ల్యూజేఎఫ్ కామారెడ్డి జిల్లా నాయకులు

కామారెడ్డి , జూన్ 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాక్షి సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అరెస్టు చేయడాన్ని కామారెడ్డి టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు ఖండించారు. మంగళవారం టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా జయింట్ కలెక్టర్ ( రెవెన్యూ ) విక్టర్ , జిల్లా అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాక్షి ఛానల్ జర్నలిస్టుగా పనిచేస్తున్న శ్రీనివాసరావుని అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, శ్రీనివాసరావుని బేషరతుగా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రాలలో, దేశంలో ఎక్కడైనా జర్నలిస్టులపై దాడులు విపరీతంగా పెరిగాయని ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ఉండాలంటే జర్నలిస్టులకు రక్షణ చట్టం తేవాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను కోరారు. జర్నలిస్టుల రక్షణకు ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు కఠినమైన చట్టాలను తయారుచేసి వాటిని అమలు చేసే విధంగా పోలీస్, రెవెన్యూ శాఖలను ఆదేశించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ మెంబర్ కృష్ణమాచారి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు కృష్ణమూర్తి, డాకూరి మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కరుణాకర్, కోశాధికారి రాములు, ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్ కే దశరథ్, ఉపాధ్యక్షులు జమాల్పూర్ లక్ష్మణ్, జె. తిరుపతిరెడ్డి, బీసు రాకేష్, సంయుక్త కార్యదర్శి సుంకరి సంజీవ్ పాల్గొన్నారు.

